ANDHRA BHOOMI

SECUNDERABAD
ANDHRA PRADESH
Phone: Editorial — 74003
Office — 72244

THE POPULAR TELUGU DAILY PUBLISHED FROM THE CAPITAL

ఉదయం ★★

Regd A-369

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరా శాస్త్రి

ఆంధ్రభూమి చందారేట్లు

	పోస్టుద్వారా	స్థానికంగా
సంవత్సరానికి	రు. 28-00	రు. 23-00
అర్ధ సంవత్సరానికి	రు. 15-00	రు. 12-00
మూడు నెలలకు	రు. 8-00	రు. 6-25

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు

క్యాబినెట్ 1వ అం॥ వరకు కాలం అం॥ 1కి	4-00
కంటార్టు 100 అం॥ 12 నెలలకు	„ 3-00
కంపెనీలు మెంబర్లు, కొరకు నోటీసులు	„ 6-00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు	„ 4-00

సంపుటి 4 : సంచిక 22 * సికిందరాబాద్ 23-10-1963 బుధవారం * 6 పేజీలు: 7 నయాపైసలు

జాతి పురోగతికి ప్రత్యక్ష చిహ్నం భాక్రాడామ్

ప్రాజెక్టునుఆనందోత్సవాల మధ్య దేశానికి అంకితం చేస్తూ ప్రధాని నెహ్రూ అభిభాషణ

భాక్రా అక్టోబర్ 22 (పి. టి. ఐ)

హర్షోత్సాహపూరిత దృశ్యాలనడుమ ఆసియాలోకెల్ల ఎత్తయిన 740 అడుగుల భాక్రాడామ్‌ను ప్రధాని నెహ్రూ నేడు జాతికి అంకితం చేసారు.

కుతుబ్ మీనార్‌కు మూడు రెట్లు ఎత్తైన కాంక్రీట్ డామ్ అగ్రభాగాన నించి ప్రధాని నెహ్రూ మీటనొక్కగానే సర్రెక్కనదీ సలిలాలు అనకట్టలోన ఆనందాతిరేకగవాక్షాలుగుండా మరగలు గక్కుతూ ప్రవహించడంతో పంజాబ్ రాజస్థాన్‌లకు నుచి స్వత ప్రాంతాలలో సిరిసంపదలు సమృద్ధిగా వెల్లివిరిసే నవశకారంభమైనది.

"భారతదేశ పురోగతి చిహ్నం" అని ఈ డామును ప్రధాని నెహ్రూ అభివర్ణించారు.

ఇంతకంటే దృఢాత్తరమైన ప్రాణిక్షులను చేపట్టడానికి భాక్రావల్ల బలోతాపోలు లభించగలవని ప్రధాని అన్నారు.

ప్రధాని యింకా యిలా అన్నారు: "ఈడామ్ నిర్మాణం ప్రారంభమైనప్పటి నుండి దాదాపుగా ప్రతి సంవత్సరం అక్కడికి వస్తూనే ఉన్నాను. క్రమక్రమంగా నిర్మాణపురోగతిని సగర్వంగా ప్రశంసా భావంతో తిలకించాను. చివరిక్కడికి వచ్చిన ప్రతిసారీ యాయం అనిర్మిత సంతోషం కలుగుతుండేది".

దేశంలో మరెన్నో పెద్ద ప్రాజెక్టుల నిర్మాణంసాగుతున్నది. అయితే భాక్రా అందరి దృష్టిని ఆకర్షించి దేశమంతటా మంత్రాక్షరంగా రూపొందినదని ప్రధాని అన్నారు.

డామ్‌కు ఇరువైపుల పర్వత పాదపులపై నుంచి ఈ ఉత్సవాన్ని తిలకిస్తున్న లక్షలాది ప్రజలు ముక్త కంఠంతో హర్షధ్వానాలు చేస్తుండగా ప్రధాని యిలా అన్నారు: పంజాబ్ ప్రజలనమిష్టులను యావద్భారత ప్రజానీకాన్ని బృహత్తరమైన ఈ డామ్ నిర్మాణం ముగిసిన సందర్భంగా అభినందిస్తున్నాను. తరతరాలుగా ఈదేశ అనంతాన్యాక ప్రజానీకాని సౌభాగ్యాన్ని ఈ అనకట్ట ప్రాప్తించ చేయగలదని ఆశాంతిస్తున్నాను.

నిర్మాణంలో మరణించిన వారి స్మృతిస్మరణార్థం విగ్రహం

డామ్ నిర్మాణంలో అమరులైన 150 మంది విషయం ప్రస్తావిస్తూ ప్రధాని చింతాక్రాంతులై వారు ఈ డామ్ నిర్మాణంలో తోడ్పడిన వారందరి తరపున దానిని జాతికిఅంకితం చేస్తూ విగ్రహాన్ని నెలకొల్పాలని ప్రధాని సూచించారు

పెక్కు సంవత్సరాల శ్రమం డాము నిర్మాణంతో సన్నిహిత సంబంధం కలిగి ఉన్న అమెరికన్ ఇంజనీర్ స్వర్గీయ డాక్టర్ జాన్ ప్రధాని ప్రశంసించారు డాక్టర్ 1961 లో సింగల్ వర్డ్ వదిలి పోయారు.

దృఢసంకల్పం సహకారం అవశ్యకత

సహకారం సడలక, కష్టించని సేయడం ద్వారా బృహత్తర లక్ష్యాల వేలాసాధించవచ్చునో భాక్రాడామ్ వల్ల రుజువుకున్నదనీ, ఈరోజుయావద్భారత ప్రజానీకానికి సంతోష ప్రదమైనదని అగున అన్నారు

"అనైక్యత అనేది ఇండియాను పట్టి పీడిస్తున్న పెద్ద పీడ ఈ డామ్‌ను నిర్మించిన ఇంజనీర్లు కార్మికులు ఐక్యతా సహకార భావంతో పని చేసిఉండకపోతే ఇంత విజయం ఎలా సాధ్యపడుండేదని ప్రధాని అన్నారు.

పురోగతికి చిహ్నం

ప్రధాని యింకా యిలా అన్నారు కేవిక్కడ నేనునిలబడి ఉండగానే వింత అనుభూతులు భావలోకాలలో మదిలోకి వస్తున్నాయి భాక్రా డామ్ ఒక విధంగా మన పురోగతికి, కృషికి సహకారానికి చిహ్నాపాయం అనాతుకు నిర్మాణానికి ఆధారభూతమైన విశిష్టలక్షణాలన్నీ నిదిలా జాతియైక్యతకూడా విస్తృత మయ్యే పక్షంలో ఇండియా మరింత వేగంగా లక్ష్యాన్ని సాధించగలదని అని పిస్తున్నది."

మిగిలిన పెక్కు రాష్ట్రాలకన్నా సౌభాగ్యవంతమైన సితిలోఉన్నపంజాబు ఓదిధంగా అదృష్టవంతమైన దేనని ప్రధాని అన్నారు. దేశంలో ప్రతిమారు మూలనుండి వైతం దారిద్ర్యాన్ని మొదలంటా నిర్మూలించాలనీ జాతియావనూ దీనివే లత్యంగా స్వీకరించాలని ప్రధాని అన్నారు.

నూతనదేవాలయాలలో విశిష్టస్థానం

భారత దేశంలో నూతన దేవాలయాలలో భాక్రాకిశిష్ట స్థానాన్ని అలంకించనదని దానివల్ల శతాబ్దాల తరబడిగా ప్రజలకు దౌతికంగానే కాక

(మిగతా 6 వ పేజీలో)

ప్రాజెక్టు విశేషాలు

75 కోట్ల వ్యయంతో నిర్మించిన భాక్రా డామ్ ఆసియాలో కెల్లా ఎత్తయినది. ప్రపంచంలో కెల్లా ఎత్తయిన ప్రాజెక్టులలో రెండవది

ఎడమ ఒడున ఉన్న పవర్ హౌస్‌లో నవాగ ఈ ప్రాజెక్టు పై ఇంతవరకు ఖర్చు చేసిన మొత్తం 175 కోట్లు.

లక్ష గదులు కలిగి 60 అంతస్థులు కలిగిన మ్యినంటే భవనాన్ని పూర్తిగా తనలో ఇముడ్చుకోగలిగినంత ఘనపరిమాణం కల ఈ డామ్ నిర్మాణానికి పన్నెండు వేల మంది కార్మికులు, 300 మంది ఇంజనీర్లు 16 సంవత్సరాలు శ్రమపడ్డారు.

ఈ డామ్ నిర్మాణానికి వినియోగించిన కరకట్టభూమిచుట్టూ భూమధ్యరేఖపై ఎనిమిది అడుగుల వెడల్పు రోడ్డు నిర్మించడానికి సరిపోతుందని ఒక ఇంజనీర్ చెప్పారు

చివరి దశలో ఈ ప్రాజెక్టు కోటి ఎకరాల భూమి సాగుకుతోడ్పడుతుంది. ప్రపంచంలో పనుక్కు పాజక్టు ద్వారా ఇంత విస్తీర్ణం సాగవడం ఇదివరకు ఏ దేశంలోనూ జరగలేదు.

శ్రీశైలం అడవులలో ఓషధుల పెంపకం

100 ఎకరాలు మంజూరు చేసినట్టు మంత్రి శివరామ ప్రసాద్ ప్రకటన

హైదరాబాద్, అక్టోబర్ 22 (ఎ.యస్.యస్.)

ఆయుర్వేద అస్పత్రులను ఎక్కువగా స్థాపించడం అవసరమని ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ వై. శివరామప్రసాద్ నిన్న ఇక్కడ శ్రీకృష్ణదేవరాయ ఆంధ్రభాషా నిలయంలో జరిగిన బహిరంగసభ అధ్యక్షోపన్యాసంలో చెప్పారు.

ప్రస్తుతంఉన్న భవనంలో చోటుచాలనందున ఆయుర్వేద కళాశాలను, అస్పత్రిని ఒకేభవనంలో నెలకొల్పాలని ప్రభుత్వము యోచిస్తున్నదని శ్రీ శివరామ ప్రసాద్ అన్నారు.

శ్రీశైలం అడవులలో ఔషధమూలికలను పెంచడానికి ప్రభుత్వం వంద ఎకరాల భూమిని కేటాయించినదని మంత్రి తెలియచేసారు ఆయుర్వేద వైద్య విజ్ఞానంలో పరిశోధనలను ప్రోత్సహించడం పట్ల ప్రభుత్వం శ్రద్ధ వహిస్తున్నదని ఆయన అన్నారు.

ఆయుర్వేద మహామండలి అధ్యక్షుడు శ్రీ వి.టి. రామానుజ స్వామి "ప్రస్తుత కాలంలో ఆయుర్వేదం" అనే అంశంపై వివరంగా ప్రసంగించారు.

ఆంధ్ర భాషా నిలయం కార్యదర్శి డాక్టర్ బి. రామరాజు సభా ప్రారంభంలో అతిథులకు స్వాగతం చెప్పారు.

జనరల్ చౌదరి అగ్రశ్రేణి సాంత్వాల సం

శ్రీనగర్, అక్టోబర్ 22 (పి.టి.ఐ)

సైనిక సిబ్బంది జనరల్ జె.ఎస్ చౌదరి శ్రీనగర్‌లోని అగ్రశ్రేణి రక్షణ దళాలను పరామర్శించారు. వారి క్షేమాన్ని చూచి వచ్చారు. అయన నిన్న ఇక్కడికి వచ్చారు.

అయన రాష్ట్ర ప్రభావ మంత్రి శ్రీ సముద్రీనతోను, ఇతర మంత్రులతోను సంభాషణలు జరుపుతారు, ఢిల్లీకి తిరిగి వెళ్ళే ముందు రేపు ఆయన పదరెరియాత్రను కూడా కొనసాగిస్తారు.

విమాన ప్రమాదంలో 8 మంది మరణం

న్యూఢిల్లీ, అక్టోబర్ 22 (పి.టి.ఐ.)

భారత వైమానిక దళానికి చెందిన రవాణా విమానం నిన్న బెంగుళూరునద్ద ప్రమాదానికి గురికావడం వైమానికదళ సిబ్బందికి చెందిన ఏడుగురు హిందుస్థాన్ విమానాలప్యాక్టరీ ఉద్యోగి ఒకరు మరణించడం, 13 మంది గాయపడటం జరిగినది

మృతులనన్నిహితులకు మరణ వార్తలను తెలియపరచారు. ఈ ప్రమాదంపై విచారణ జరపడానికి ఉత్తర్వు చేశారు

మృతుల పేర్లు ఇవి; వింగ్‌కమాండర్ ఎస్. ఇ. పెట్ సెకండ్ లెఫ్టినెంట్ వేణుగోపాల్, సార్జెంట్ హెచ్. బి శ్రీనివాస్ పాయిలార్ ఎ కె, కాస్కర్ జస్ లాన్సీ బాయిక్ ఫిలిప్ మైకేల్ నిపాయ్ గోవింద్‌స్వామి.

23 కోట్ల రుణం ఇవ్వడానికి జపాన్ అంగీకారం

టోక్యో, అక్టోబర్ 22 (ఎ. ఎఫ్ పి.)

మొదటి 82.5 కోట్ల రూపాయల మేరకు యెన్‌రుణాలు ఇచ్చే విషయంపై ఇపాన్‌లో భారత ప్రభుత్వ సంప్రదింపులు నేడిక్కడ ముగిసినవి

ఒప్పందంపై సంతకాలు వచ్చేగురువారంనాడు జరుగుతాయి.

ప్లానింగ్ కమిషన్ వ్యవస్థలో మార్పులు

విధానాలను సరళం చేయడానికి ఉద్దేశించినట్టు టి. టి. కె వివరణ

మద్రాసు, అక్టోబర్ 22 (పి.టి ఐ)

ప్రణాళికా పద్ధతులను ఎప్పటికప్పుడు తగు విధంగా సవరించడానికి వీలుగా ప్లానింగ్ కమిషన్‌లో కొన్ని మార్పులు జరుగుతున్నట్టు కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నేడిక్కడ ప్రకటించారు.

తమ గృహంలో విలేకరులతో ముచ్చటిస్తూ, ఉపాధ్యక్షుడుగా శ్రీ అశోక్ మెహతాను నియమించడంతో ప్లానింగ్ కమిషన్‌లోకి పూర్తిగా నూతన దృక్పథాన్ని ప్రవేశపెట్టడం జరిగినదని శ్రీ కృష్ణమాచారి అన్నారు.

"పరిపాలనయంపై జాతీయ పునరాలోచన జరిపే దశలో ఉన్నాము గతానికితెచ్చిన లక్షణాలను విడనాడాలని మనం యత్నిస్తున్నాము అది అత్యంత బాధాకరమైనదే దానికితోడు కొత్తగా అలవరుచుకోవలసిన లక్షణంవల్ల కొంతఇబ్బంది పర్యవచ్చు అని ఆయన అన్నారు.

ప్రస్తుతదశను సందిగ్ధ కాలంగా వర్ణించవచ్చునని అందులో తప్పులు సరిదిద్దుకొంటూ పురోగమించవలసి ఉంటుందని ఆయన వివరించారు

ప్రణాళికా విధానం స్థిరపడ్డది ప్రజాస్వామిక యంత్రాంగంలో అది అవశ్యకమైన విభాగంఅని, ప్రణాళికా బద్ధమైన విధానాల అవశ్యకతను బిటిష్ ప్రొఫెసర్లు గుర్తించారాయని, అమెరికా కూడా త్వరలో వే గుర్తించగలదనీ ఆయన అన్నారు.

స్వతంత్ర పార్టీతోసహా భారత దేశంలో పరాజకీయపార్టీ అధికారంలోకివచ్చినా, ప్రణాళిక కొనసాగేదశఆర్థికవ్యవస్థను అది నిర్వహించవలసిఉంటుందనీ కృష్ణమాచారిఅన్నారు

ప్లానింగ్ కమిషన్‌కు శాసన బద్ధమైన ప్రాతిపదికను ఏర్పరచే అవకాశం లేదే లేదనీ నియంత్రణ వ్యవస్థలో మాత్రమే ఆచర్య గైకొంటుందనీ ఆయన వివరించారు

రాష్ట్రాలకు పిల్లలకు మధ్యపోలిక

సరిపడినంతగా తమకు నిధులు లేటాయింపు జరగలేదంటూ కొన్ని రాష్ట్రాల నుండి వినవస్తున్న ఫిర్యాదుల ప్రస్తావిస్తూ 15 మంది పిల్లల తల్లి మాదిరిగా తన పరిస్థితి ఉన్నదనీ, ఆ పిల్ల లందరూ యింకా పాలుతాగేవాలంటారు. "అయితే నా దగ్గర ఉన్న దాన్ని మాత్రమే కదా నేను పంపిణీ చేయగలిగింది" అని ఆయన అన్నారు.

అంగీకరించినంత మేరకు కేంద్రప్రభుత్వాలకు కేటాయించిందనీ, ప్రణాళికలో అనులు జరపడం వల్ల [illegible] ప్రతిపాదించిన నిధులను మరో దారి మళ్ళించడంవల్ల కొన్ని రాష్ట్రాలకు ఇబ్బంది తెలెత్తిందాయనీ ఈ పొరపాటును తగ్గించుకోవడానికి రాష్ట్రాలు తమ వనరులను పెంపొందించుకోగలవనే ఆశాభావాన్ని ఆయన ప్రకటించారు.

విదేశ పెట్టుబడిదారుల ఆందోళన

విదేశ పెట్టుబడిదారుల ఆందోళన అకస్మాత్తుగా తగిపోవడానికి ముడిపదార్థాలునమ్ దిగుమతులకోసం విద్యుచ్ఛక్తి జరాణా సౌకర్యాల కొరత కారణమని ఆయన వివరించారు. పారిశ్రామికాభివృద్ధికి విద్యుచ్ఛక్తి ప్రధానమనీ అందు చేతనే తృతీయ ప్రణాళికలోవిద్యుచ్ఛక్తి ఉత్పత్తాభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వడం జరిగినదనీ ఆయన అన్నారు.

విదేశ మారక ద్రవ్యం చిక్కులవల్ల పాంకేతిక పరిజ్ఞానం కొరవడటం, విదేశీయుల పహకారం అవసరమనీ భారినీ అభ్యర్థించడంతో చేశారు తమ ఇష్టాపారం పరతులు విధిస్తున్నారనీ శ్రీ కృష్ణమాచారి అన్నారు.

రహస్యంగా దాచుకొన్న నిధులకే ప్రభుత్వానికి క్లిష్ట సమస్య అయినదనీ ఆ యేటి కాయేడు అది పెంపొందుతున్నదనీ తత్ఫలితంగా పేదలకు పెరుగుతున్నాయనీ, ప్రజలు ఇక్కట్లకు గురి అవుతున్నారనీ ఆయన అన్నారు.

పన్నుల ఎగవేత రహస్యనిధులు ఏర్పడటానికి కారణమనీ మొత్తంపన్నుల్ శ్యానికి లభించవలసినఆదాయంపన్నులో 40 శాతం, అమ్మకం పన్నులో 20శాతం మాత్రమే వసూలుచేయడం బాధ్యవడుతున్నదనీ ఆయన అన్నారు.

ఇటీవలఅవ రేడియో ప్రసంగాన్ని ప్రస్తావిస్తూ "ఇప్పటికే బాగు బైబిల్" అదిస్టాక్ మార్కెట్ పై దానిప్రభావం తీవ్రంగా పోకవందుకు హామీ మ్మన్నారనీ, తెలిపారని ఆశలు కల్పించదలచలేదనీ ఆయన అన్నారు.

గ్రామీణ ప్రాంతాలలో ఋణ సదుపాయాలవ్రమ వినియోగానికి ప్రభుత్వం పూర్తిగా సహకార సంస్థలపైనే ఆధారపడి ఉన్నదని ఆయన అన్నారు.

చైనా ఆరోపణలు పూర్తిగా నిరాధారం

న్యూఢిల్లీ అక్టోబర్ 22 (పి టి ఐ)

ఈ సలాకరంభంలో భారత విమానాలు తమ గగనసీమను అతిక్రమించాయటూ చైనా చేసిన ఆరోపణ "పూర్తిగా నిరాధారమైనదని" విదేశాంగ శాఖ ప్రతినిధి ఒకరు అన్నారు

అక్టోబర్ 10వ తేదీ జాడు లాసా ప్రాంతంలో భారత విమానాలు చైనా భూభాగాన్ని అతిక్రమించాయని ఆరోపిస్తూ అక్టోబర్ 17నాడు చైనా, దానివి లేఖను 19వ తేదిన భారత ప్రభుత్వం సమాధానం పంపినదనీ ఆయన చెప్పారు ఈ ఆరోపణలు కేవలం ఊహాపోహలేనని అయన అన్నారు.

అల్జీరియా మొరాకో సరిహద్దుసంఘర్షణలు

పరిష్కారానికి సూచన పథకం

కైరో, అక్టోబర్ 22

అల్జీరియా, మొరాకో సరిహద్దుసంఘర్షణ పరిష్కారానికి ప్రెసిడెంట్ నాసర్ ఒక సవివరమైనపథకాన్ని సూచించినట్టు "అకఅహ్రామ్" వార్తాపత్రికి కొడు తెలియచేసింది. ప్రెసిడెంట్ బెన్ బెల్లా ఈ పథకానికి అంగీకారం తెలిపినట్టుకూడా ఈ పత్రిక పేర్కొన్నది.

హెయిలీ సలాసీ దౌత్యం వైఫల్యం

కాంగో, అక్టోబర్ 22 (ఎ యస్. పి)

అల్జీరియా మొరాకో వివాదంలో మొరాకో పైకి రిలో మార్పు తీసుకవచ్చేయత్నంపై మొరాకో సందర్శించిన ఇథియోపియా చక్రవర్తి హెయిలీ సలాసీ దౌత్యం విఫలమైంది

చక్రవర్తి నిన్న విడుదలు చేసిన అనే తరం, మొరాకో విదేశాంగ మంత్రి అహమ్మద్ బాగ్‌కెజ్ నుట్టుకుతు తమ వైఖరిలో ఎట్టి మార్పు లేదని ప్రకటించారు.

ప్రైవేటు రంగంలో అవినీతి నిర్మూలనకు తల పెట్టిన చర్య

కంపెనీ శాసన వ్యవస్థ రద్దు ఉత్తర్వు

న్యూఢిల్లీ, అక్టోబర్ 22 (పి.టి ఐ)

కంపెనీ శాసనవ్యవస్థ విధులను ఆర్థిక మంత్రిత్వశాఖలోని రెవెన్యూ విభాగానికి బదిలీచేయడంలో ఉద్దేశ్యం కంపెనీ శాసనం పెట్టుబడి సంబంధ సమస్యలు విదేశమారకద్రవ్య నిల్వ ధనము, ఎగుమతి దిగుమతులలో కుంభకోణాల నిరోధం వన్నుల ఎగవేత నిరోధం మొదలగు బాటిని కట్టుదిట్టం చేయడమేనని తెలుస్తున్నది.

ఈ బదిలీలో ప్రభుత్వం కంపెనీ వ్యవస్థా బోర్డు అనే పేరుతో ఒక బోర్డును ఏర్పాటు చేసే విషయం యోచిస్తున్నది, ఈ బోర్డుకు ఒక అధికారి చైర్మన్‌గా ఉంటారు. దీనిలో అధికార అనధికార సభ్యులు ఉంటారు.

కంపెనీ శాసన నిర్వహణ, విదేశ మారక ద్రవ్యనియంత్రణల అమలు, పన్నుల ఎగవేత నిరోధించే బాధ్యతలు ఈ బోర్డుకు అప్పగిస్తారు.

చాక్ నోట్ ప్రాంతంలో భారీ యెత్తున పాక్ సేనల కేంద్రీకరణ

న్యూఢిల్లీ, అక్టోబర్ 22 (పి. టి. ఐ.)

కాశ్మీర్‌లో యుద్ధ విరమణ రేఖకి సమీపాన భారత్ భూభాగంలో ఉన్న చాక్ నోట్ గ్రామ సమీపంలో పాకిస్తాన్ సేనలను కేంద్రీకరించినట్టు నేడు ఇక్కడ అధికారికంగా తెలియవచ్చింది.

కారకోరం ఈశాన్య దిశలోగల ఈ మణ ఒప్పందాన్ని పాకిస్తాన్ ఉల్లంఘిస్తున్నదని ఐక్యరాజ్యసమితి సైనిక పరిశీలకులకు భారత సైనికాధికారులు ఫిర్యాదుచేసినట్టు తెలుస్తున్నది.

గత పదిరోజులుగా ఈ కేంద్రీకరణ

(మిగతా 6 వ పేజీలో)

"ఛాదస్తుడు" టి.టి.కె

మద్రాసు అక్టోబర్ 22 (పి.టి.ఐ)

గ్రామీణ ప్రాంతాలలోమద్యనిషేధం విషయంలో తాను "ఛాదస్తుడినే" అని కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ టి టి కృష్ణమాచారి నేడిక్కడ అన్నారు.

తమ నివాస గృహంలో విలేకరులతో మాటాడుతున్న శ్రీ టి టి కె ను ఆదాయాన్ని పెంచడానికి మద్య నిషేధాన్ని రద్దు చేసారా అని ప్రశ్నించడం జరిగింది

"గ్రామీణ ప్రాంతాలలో మద్య నిషేధం అమలు విషయంలో తాను "ఛాదస్తుడనే" పీడ తరగతి ప్రజలకు దానివల్ల అపారమైన మేలు చేకూరినది.

"గ్రామీణ ప్రజలగురించి ఎవరికి మన్నా ఆకలి మరణాలకే ఎక్కువ లేవు దీనికి మద్య నిషేధం చాలా వరకు తోడ్పడినది. అని ఆయన అన్నారు.

సోవియెట్ నాయకులతో సిరిమావోచర్చలు

మాస్కో, అక్టోబర్ 22

సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావో బండారునాయకె నేడు క్రెమ్లిన్‌లో కృశ్చేవ్ తదితర సోవియెట్ నాయకులతో చర్చలు జరిపారు.

గడచిన్నెరకుపై గాపాగిన ఈ చర్చలు మర్యాదాపూర్వక స్నేహ వాతావరణంలో సాగాయి

సోవియెట్ నాయకులతో చర్చలలో శ్రీమతి సిరిమావో చైనా ఇండియా పరిహద్దు వివాదాన్ని ప్రస్తావించగలదని తెలుస్తున్నది. ఆ వివాద పరిష్కారానికి కొలంబో రాజ్యాలు చేసిన ప్రతిపాదనలకూడా ఆమె చర్చించారు కొలంబో ప్రతిపాదనలను చైనా యథాతథంగా ఆమోదించకపోవడాన్ని గురించికూడా ఆమె చర్చిస్తారు.

క్రెమ్లిన్ భవనంలో సింహళ ప్రధానికి విందు

మాస్కో, అక్టోబర్ 22 (రాయిటర్)

అధికార పర్యటన నిమిత్తం యిక్కడికి వచ్చిన సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావో బండారునాయకె, యిక్కడి క్రెమ్లిన్ భవనంలో జరిగిన విందునకు హాజరైనారు.

సోవియెట్ ప్రధాని కృశ్చేవ్ మరి శ్రీమతి సిరిమావో బండారునాయకె సంభాషణకు అవకాశం వచ్చినట్టు విశ్వసనీయంగా తెలుస్తున్నది.

ప్రసిద్ధ సంస్కృత పండితుడు డాక్టర్ కుప్పస్వామి రాజా మరణం

తెనాలి అక్టోబర్ 22

ప్రఖ్యాత సంస్కృత విద్వాంసుడు డాక్టర్ సి కుప్పస్వామి రాజా నిన్న సాయంత్రం తమ నివాసంలో మరణించారు. డాక్టర్ రాజా, మద్రాసు, ఆంధ్ర, యూనివర్సిటీలలో సంస్కృత శాఖలో ప్రొఫెసర్‌గా పనిచేసారు.

పార్టీయంత్రాంగ లోపమే పరాజయాలకు కారణం

ఉపఎన్నికల ఫలితాలపై నందా కమిటీ నివేదికలో నిర్ధారించిన సూచన

న్యూఢిల్లీ, అక్టోబర్ 22 (పి.టి.ఐ.)

పార్టీ వివిధ స్థాయిలలో సరిఅయిన నిర్వహణ యంత్రాంగం లేకపోవడం, కాంగ్రెస్ వాదులమధ్య అంతఃకలహాలు అమోహ, ఫరూఖాబాద్, రాజకోట పార్లమెంటరీ ఉపఎన్నికలలో కాంగ్రెస్ పరాజయాలకు కారణమని నందా కమిటి నిర్ధారణ చేసినట్టు తెలుస్తున్నది.

తిరిగి మార్పురాని పద్ధతిలో కాంగ్రెస్ వ్యతిరేకులకు కాంగ్రెస్ పెంపొందించినట్టు ఈ ఉపఎన్నికల ఫలితాలవల్ల కనిపించకపోవడం ఈ కమిటి అభిప్రాయం వెలుబుచ్చుతున్నది. ఈ పరాజయాలు ఒక హెచ్చరికవంటివని కాంగ్రెస్ వర్కింగ్ కమిటి చేత నియమించబడి ఈ కమిటి నివేదికను పరిశీలించింది. నివేదికను కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమీక్షించడం జరుగుతున్నదని ఈ కమిటి అధ్యక్షుడు శ్రీ సుబ్బారావు నందా నేడు విలేకరులతో మాటాడుతూ అన్నారు. ప్రత్యేక అధ్యక్షుడు శాస్త్రీయ పద్ధతులలో జరిగిన దిద్దుబాటు ఆయా ప్రదేశాలలో కమిటి సభ్యులు స్వయంగా జరిపిన పరిశీలన ప్రాతిపదికన నివేదికను రూపొందించినట్టు శ్రీ నందా అన్నారు.

శ్రీయుతులు హెచ్. సి దాసప్ప సుబ్రహ్మణ్య పాడక్ అలి సుహ్రవర్దీ మహేంద్ర మోహన్ ఘోష్ ఎ యస్ విద్యాలంకార్, యస్.యస్ మిశ్రా, శ్రీమతి రేణుకా ఈ కమిటిలో సభ్యులు.

నూతనశక్తుల ఆవిర్భావం

భారత రాజకీయ రంగంలో ఒక నవ్యమైన నూతనశక్తులు ఆవిర్భవించడం సరోపమైన బయటి పరిణామాలకు పెంపొందడం జరిగినదనీ, ఈ మార్పుల అనుగుణంగా కాంగ్రెస్ రూపొందించుకుంటుందనీ అన్నివిధాలా యత్నం జరుగుతుందనీ కమిటి తన 61 పేజీల నివేదికలో వివరించినట్టు తెలుస్తున్నది

గతంలో ప్రాంతీయ ఉద్యమ కాయకర్తలతో సహా కాంగ్రెస్‌కు పెక్కు బలమైన సంబంధాలు ఏర్పడినందున తప్పదేదని దానికితోడు పార్టీలో అగ్ర కాయకర్తల మొదలు దిగువస్థాయిలో కార్యకర్తల వరకు లక్ష్యాలలో ఏకాగ్రత సమైక్యత ఉండేవనీ ఈ పరిస్థితులు ఉపయోగకరమైనతటస్థులు ఇప్పుడు జీజీస్తున్నాయనీ ప్రాతంత్ర్యోద్యమానుభవంలేని కొత్త తరం ఆవిర్భవిస్తుందని కూడా నివేదిక వివరిస్తున్నది.

గత 15 సంవత్సరాలుగా కాంగ్రెస్

(మిగతా 6వ పేజీలో)

వర్గతత్వ నిర్మూలనకు కమిటీల ఏర్పాటు ప్రతిపాదన

ఎ. ఐ. సి. సి పరిశీలించే సూచన

న్యూఢిల్లీ, అక్టోబర్ 22 (పిటిఐ)

కాంగ్రెసు వాదులలో క్రమశిక్షణ భావం పెంపొందించడానికి ప్రదేశ్ కాంగ్రెసులలో వర్గాలను రూపుమాపడానికి ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయాలనే సూచనపై జైపూర్‌లో జరగనున్న ఎ ఐ సి సి. మహాసభ పరిశీలన జరవవచ్చు.

కామరాజ్ పథకాన్ని అమలు పరచడంపైన, ఈ విషయంలో సాధించిన అభివృద్ధిపై సవివేదికరూపొందించే నిమిత్తం నియామక మైనఉపసంఘం సూచనలను పరిశీలించేది ఎ ఐ సి సి. సమావేశానికి ఈ ఉపసంఘం తన నివేదికను సమర్పిస్తుంది ఈ ఉపసంఘానికి, తుదిరూపమిచ్చే నిమిత్తం శ్రీయుతులు మొరారి దేశాయి లాల్ బహదూర్ శాస్త్రి, వసంత్ రావ్ నాయక్, జగజీవన్ రామ్, బక్షీ గులామ్ మహమ్మద్ లు సభ్యులుగానూ ఉన్నారు

వారిని సంప్రదించడానికి బక్షీ గులామ్ మహమ్మద్ శేషన్ పెక్కు సూచనలను ఈ సంఘం పరిశీలించింది

పార్టీ కార్యక్రమ సర్వాంగాలను సమీక్షించిన ప్రముఖ కాంగ్రెస్ ప్రత్యేక కార్యక్రమాన్ని అప్పగించాలనే సూచనను ఈ సంఘం ఆమోదించింది

ఈ సంఘం ఆమోదించిన సూచనలలో ఇది ఒకటి

పర్వత దళాలకు ఆయుధాలసరఫరాపై అమెరికాతో చర్చలు

వాషింగ్టన్, అక్టోబర్ 22 (రాయిటర్)

పర్వత సీమల యుద్ధ పద్ధతులలో శిక్షణ పొందడానికి భారత ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న మరిరెండు దీవిజనకు అవసరమైన సామగ్రిని సరఫరాచేసే విషయమై అమెరికా ప్రభుత్వం భారత అధికారులతో చర్చలు జరిపినట్టు ఇక్కడ విదేశాంగశాఖ ప్రతినిధి నిన్న తెలిపారు.

అయితే, ఇంతవరకు నిర్ణయం జరగలేదని ఆ ప్రతినిధి అన్నారు.

దసరా, దీపావళి అమ్మకం — 15 శాతం తగ్గింపు
సరికొత్త డిజైన్లలో అందమైన చీరలు వచ్చాయి.
ఆంధ్రా హ్యాండ్‌లూమ్ సెంటర్
బాంబే స్టోర్స్ రోడ్, సికిందరాబాద్ ఫోన్: 84180

పంచాంగం

బుధవారం
23-10-1963

శ్రీ శోభకృతు సంవత్సర నిజ ఆశ్వయుజ శుద్ధ పంచమి ఉదయం 6.39 వరకు. మూల రాత్రి 11-18 వరకు వర్జ్యం రాత్రి 8-26 నుంచి 10-12 వరకు, షష్ఠి తిథి.

వ్యాపారస్థులకు:— వేడిబింగారాలు తేజి, ప్రత్తి మూలు మంది. నూనెలు పెరుగుదల మిర్చి, మసాలా వరకులు తేజి.

రైతులకు:— మూతన ప్రయత్నాలకు పశు వృద్ధికి అనుకూలము.

మంచి చెడలు:— ప్రయాణాలకు. శుభ కార్య నిర్ణయాలకు డబ్బు లావాదేవీలకు ఇతరులకు హామీ ఉండకుట. కీటుంబ విషయాలకు, గృహ మార్పులకు, స్పెక్యులేషన్‌కు మంచిదికాదు పాయంత్రం పంచ కార్యాలకు మంచిది

అదృష్ట సంఖ్యలు:— 9-5-0

ఆంధ్రభూమి
బుధవారం. అక్టోబర్ 23-'63

గాడిలో పడిన భావాలు

కొరటం వలె లేచిన కామరాజ పథక నిర్వహణ ముగిసింది కనుక పాలకవర్గ రాజకీయ వాతావరణం సద్దు మణిగింది. కొత్తగా పదవులు దొరకిన వారికి సంతోషం. ఉన్న పదవులు ఊడిపోయిన వారికి ఉక్రోశం. యథాతథంగా ఉండిపోయిన వారి సంతృప్తి - అన్నీ చల్లారాయి. పథకం వల్ల ఒక్క సమస్య కూడా పరిష్కారం కాకపోవడం అది వేరే విషయం. అందరూ ఎవరి అవసరాలో వారు కాలక్షేపం చేస్తూ, మంచి దినాలు రాకపోతాయా అని నిరీక్షిస్తున్నారు. డిసెంబరులో ఏ. ఐ. సి. సి. సమావేశం తదుపరి జనవరిలో కాంగ్రెస్ మహాసభలూ - ముగిశాకగాని కాంగ్రెస్ రాజకీయాలలో కొత్త ప్రకరణం—కనీసం ఉప అధ్యాయం-ఆరంభం కాదు. అంతవరకూ ఒక రకమైన జడత్వంలో పార్టీ ఉంటుంది.

పార్టీ అధినేతల కెవరికీ కొత్త ఆలోచనలు తట్టడం లేదు కాబట్టి, పాత నినాదాలనే పదేపదే వల్లిస్తూ కాలక్షేపం చేస్తున్నారు. దేశానికి కావలసిన వేమిటో అందరితో పాటు వారికి తెలుసు; వాటిని సాధించడ మెలాగో మాత్రం ఎవరికీ తెలియడం లేదు. జాతీయ సమైక్యత కావాలి. ఎలా వస్తుందో తెలియదు. ప్రణాళిక పెట్టుబడులకు ధనం కావాలి. ఎక్కడ నుండి వస్తుంది? మూడవ ప్రణాళిక లక్ష్యాలు నెరవేరడం అసాధ్యమని తేలిపోయింది. రాష్ట్రాల ఆర్థిక స్థితి అంత సంతృప్తికరంగా లేదు. మూడవ ప్రణాళిక కాలంలో రాష్ట్రాలు 2847 కోటు ఖర్చు పెట్టవలసి ఉంది. కాని కుదరదని తెలుసుకున్నాక, వీలయినంత వరకూ సరుబాట్లు చేసుకోవలసి వస్తున్నది. ధరల పెరుగుదల అలాగే దినదిన ప్రవర్ధమానంగా ఉంది ఆర్థికసమస్యల నన్నింటిని చర్చించడానికి శ్రీ టి. టి. కృష్ణమాచారి నవంబరు మొదటి వారంలో రాష్ట్రాల ఆర్థిక మంత్రుల సమావేశం ఏర్పాటు చేశారు. అటు తరవాత జాతీయ అభివృద్ధి మండలి సమావేశం: మ్మట రాష్ట్రాల ముఖ్యమంత్రులతో టి. టి. కె. నర్చలూ-ఇవన్నీ ఉన్నాయి. తమ రాజకీయ సంరంభాల మధ్య వ్యవధి దొరికినప్పుడు, పాలకవర్గంవారు ఆ సమస్యలూ, పరిపాలనా సమస్యలూ కొంచెం పరిశీలిస్తారు. తతంలో మళ్ళీ రాజకీయాలు పిలిస్తే అటు పరుగెడతారు.

వెరసి ఫలిత మేమంటే వేటినీ సావధానంగా పరిశీలించలేరు.

శ్రీ టి.టి.కె.గారు కొత్త ఉత్సాహంతో ద్రవ్య, ఆర్థిక, పరిస్థితులను పరిశీలించి ఏదో సాధిద్దామనే పట్టుదలతో ఉన్నారు. కాని ఎలాగ? తాము ఆర్థిక శాస్త్ర నిపుణుడిగా ఖ్యాతి ఉన్న వ్యక్తిగనుక, ద్రవ్య, ఆర్థిక వ్యవస్థలమీద కొలిపి, కొంత చైతన్యం తీసుకురావాలని ప్రయత్నం. అందుకే బ్యాంకింగుపద్ధతులను మార్చించాలనీ, పెట్టుబడి మార్కెటులో ప్రోత్సాహం తీసుకురావాలనీ, ధరలను అరికట్టాలనీ ఎన్నో పథకాలు వేస్తున్నారు. ఇటు సోషలిస్టు సిద్ధాంతాలనూ, అటు పెట్టుబడిదారీ వర్గాలనూ-సంతృప్తి పరచాలని ఆయన శాపత్రయం. అందుకే బ్యాంకులను జాతీయం చేయకుండా గుత్తవ్యాపారాన్నీ, ప్రైక్యులేషన్‌నూ అరికట్టి సామాన్య మధ్య తరగతుల వారి ఆర్థిక స్థితిని మెరుగు పరచాలని ఆయన మార్గాలు అన్వేషిస్తున్నారు.

ఐతే, ప్లానింగు కమిషనూ, రాష్ట్ర ప్రభుత్వాలూ కలిసి రానిదే ఆయన చెయ్యగలిగింది ఏమీ ఉండదు. ప్లానింగ్ కమిషన్ అనుసరిస్తున్న వ్యవసాయిక, పారిశ్రామిక విధానాలు గాడిలో పడిపోయాయి. రాష్ట్ర ప్రభుత్వాల దుబారా ఖర్చులు తగడం లేదు. ఆదాయం పెరగడం లేదు. అందుకే కేంద్రం మీద అమితంగా ఆధారపడి ఉన్నాయి. రాష్ట్రాలను ఆ స్థితికి కేంద్రమే తీసుకు వచ్చింది. రాజకీయ కారణాల వల్ల అలా జరుగుతున్నది. ఆ పద్మవ్యూహంలోకి టి.టి.కె ప్రవేశిస్తే, దారి తప్పిపోయే ప్రమాదం ఉంది.

వీటన్నిటికీ అట్టడుగున ఉన్న కారణం ఒకటే: కేంద్ర నాయకత్వం మానసికంగా అలసి పోయింది. వారి ఆలోచనలు గాడులలోపడి గిరగిరా తిరుగుతున్నాయిగాని బైటకు రాలేకండా ఉన్నాయి. సోషలిజమ్ అంటారు. కాని ఎన్ని చర్యలు తీసుకున్నా, సోషలిజమ్ అనే ఆకాశం అందక పోగా, దేశ సంపద అంతా కొద్ది మంది గుప్పెటలోకి పోయి, అశేష ప్రజలు నిరుపేదలవుతున్నారు. ఈ "మ్యాజిక్కు"ఎలా జరుగుతున్నదో పాలక వర్గానికి అర్థం కాక, ఆలోచించి ఆలోచించి అలసిపోతున్నారు. విధానాలలోనే లోపం ఉందని సవ్యాదయులు చెపితే, అంగీకరించరుసరికదా, ఆగ్రహిస్తారు! అలాంటి వారితో వాదించడం ఎలాగ?

కామరాజ పథకం వల్ల చతురంగపు పావులు అటు యిటూ మారాయిగాని, అంతకన్న వచ్చిన మార్పు ఏమీ లేదు. నాయకత్వంలో నవచైతన్యం తీసుకు రావలసిన బాధ్యత నిజానికి ఎ.ఐ.సి.సి. సభ్యులది. ఇంత వరకూ ఆ కమిటీ కేవలం ఆమోద ముద్ర వేసే సాంపుగానే ఉండిపోయింది. వారికి వాక్స్వాతంత్ర్యం లేదు. ఎ.ఐ.సి.సి. సభ్యులు జయపూర్ సమావేశంలో కొంత ధైర్యం తెచ్చుకుని, ఆర్థిక రాజకీయ రంగాలలోని "దేవతా వస్త్రాల" గురించి స్పష్టంగా దాపరికం లేకండా చర్చిస్తే గాని, గాడిలో పడిన భావాల పరిశీలన జరగదు.

రాజకీయ పర్యావలోకనం

పెకింగ్ పాలకులపై సింకియాంగ్ ముస్లిముల తిరుగుబాటు

సింకియాంగ్‌లో తిరుగుబాటు సంభవించిందనీ, అక్కడి ముస్లింలలో అసంతృప్తి ప్రబలి హెచ్చుసంఖ్యలో సోవియెట్ యూనియన్‌కు వలసి వెళ్ళారనీ, చైనా అధ్యక్షుడు తమ సైనికులను విశేషంగా కేంద్రీకరించినదనీ చైనా-రిపబ్లిక్ పరిపాలన మధ్య ఆసియాలో వున్న సోవియెట్ రిపబ్లికులకు దెందిన ప్రాంతాలు తమవని చైనా ప్రకటించినదనీ వార్తలు పొక్కడంతో యిటీవల సింకియాంగ్‌కు కొత్త ప్రాముఖ్యం వచ్చింది.

చైనా వైశాల్యపరంగా ప్రాంతంలోని సింకియాంగ్ యుఘర్ స్వయం పాలిత ప్రాంతం విస్తీర్ణం 700 000 చదరపు మైళ్లు. అక్కడ హాన్సు జాతివారికంటె అల్పసంఖ్యాక వర్గాలవారే ఎక్కువమంది వున్నారు. సింకియాంగ్‌లో 13 జాతీయ అల్పసంఖ్యాక వర్గాలకు చెందిన 50 లక్షల మంది ప్రజలున్నారని నవచైనా వార్తా సంస్థ 1962 జూన్ 2వ తేదీన వెలడించింది. 1962 అక్టోబర్ 25వ తేదీన అదే వార్తా సంస్థ ఆస్వయం పాలిత ప్రాంతం జనాభా 70 లక్షలని పేర్కొన్నది.

అక్కడి జనాభాలో యుఘర్ ముస్లింలు టర్కీ భాష మాట్లాడే కిర్ఘీజు ఉజ్బెకులు టార్టార్లు కజఖ్‌లు వున్నారు. వారికి రష్యాకు చెందిన కేంద్ర ఆసియా రిపబ్లిక్‌లైన కజఖ్‌స్తాన్, కిర్ఘిజియాలలోని ముస్లింలతో సాంస్కృతికంగానూ, మతపరంగానూ సన్నిహిత సంబంధాలు వున్నాయి.

కల్లోలిత ప్రాంతం

కమ్యూనిస్టు ప్రభుత్వం 1949లో చైనాలో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి సింకియాంగ్ వారికి పక్కలో బల్లెం మాదిరిగా వేవుంది. ఆ ప్రాంతంలోని ముస్లింలకు సోవియెట్ యూనియన్‌కు చెందిన కేంద్ర ఆసియా రిపబ్లిక్‌లలోని ముస్లింలతో మత, సాంస్కృతిక సంబంధాలు హెచ్చుగా వున్నందువా, చైనా పాలకులు అనుక్షణం జరిపిన వలస చర్యలవల్లనూ అక్కడి ముస్లింలు అడపాదడపా ఆ రిపబ్లిక్‌లకు వలస వెళ్ళడం జరుగుతూనే వుంది. ముస్లింలు హెచ్చు సంఖ్యలో సింకియాంగ్ నుంచి తరలిపోవడానికి గల అసలు కారణాన్ని చైనా సమర్థించుకుంటూ సింకియాంగ్ ప్రాంతాన్ని సందర్శించడం ప్రారంభించింది. చైనా పాలకులు అక్కడి ముస్లింల పట్ల వివక్షను చూపిస్తున్న దమనీతి జీవనపరిస్థితులు స్వేచ్ఛా జీవితంకోసం తహతహ అసలు కారణాలు. సింకియాంగ్ స్వాయత్త ప్రాంతంలోని "ఇలి"జిల్లా ప్రభుత్వాన్ని పడగొట్టడానికి రష్యా ప్రయత్నించినదనీ వేలాది చైనా పౌరులను పరిహరించాటి సోవియెట్ యూనియన్‌లోకి బలవంతంగా తీసుకువెళ్లబడినదనీ, సింకియాంగ్‌లోని రష్యన్లు రూపొందించిన కుట్రలో ఆ ముస్లింల పాల్గొనేటట్లు చేసిందనీ, పెకింగులోని "పీపుల్స్ డెయిలీ" పత్రికలో ఒక వ్యాసం ప్రచురించినట్లు నవచైనా వార్తా సంస్థ పెబ్రవరి 5న వెల్లడించింది.

సింకియాంగ్ కమ్యూనిస్టు చైనా పాలన క్రిందకు వచ్చినప్పటి నుంచి మత విషయంగా అక్కడి ముస్లింలను హింసించి, ముస్లిలు, హాన్ జాతి చైనీయుల మధ్యగల సాంస్కృతిక విభేదాలను తొలగించడానికి, హాన్ జాతివారిని అక్కడికి రప్పించి వారితో ముస్లింలు అంతర్వివాహాలు చేసుకోవాలని బలవంత పెట్టసాగింది. మతం పట్ల విశేష గౌరవం గల ముస్లింలు ఈ విధానాన్ని ఏవగించుకున్నారు. అక్కడికి వలస వచ్చిన హాన్సు జాతి వారిలో 2 00,000 మంది మాజీ సైనికులున్నారు. వారందరినీ ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రాలలో సూపరిభుత్వ కార్యాలయాలలోను యిత రత్రానూ ఉద్యోగాలలో పెటారు. సింకియాంగ్‌లో ఈ వలస దాన్లిదే పెత్తనం చెనీయులు తమ తిండి అంతా తిని, మంచి ఉద్యోగాలన్నీ కొట్టుకుపోయి, కాలక్షేపంతో కూడిన పనులే స్థానికులకు మిగిల్చారని సింకియాంగ్ ప్రజలు చైనీయులను నిందిస్తున్నారని పత్రిక ఆర్థనకి చెందిన ఒక దౌత్యోద్యోగి యిటీవల అన్నారు, సింకియాంగ్‌లోని పంట సంపదలను చైనాలోని జనాభా ప్రాంతాలకు తరలిస్తున్నారు కమ్యూనస్ట్ పద్ధతిని కూడా సింకియాంగ్ ప్రజలు వ్యతిరేకించారు. కమ్యూనిస్ట్ పద్ధతిని తుడుముట్టించడానికి స్థానిక రైతులు కొన్ని ఉద్యమాలను లేవదీశారని కూడా సింకియాంగ్ పత్రిక "సింకియాంగ్-టిపో" వ్రాసింది.

తిరుగుబాటులు

తమ అసంతృప్తిని వ్యక్తపరచడానికి సింకియాంగ్ ముస్లిములు 1954 డిసెంబరులోనూ, 1956 మార్చిలోనూ 1958లోనూ, 1961లోనూ తిరుగుబాటులు చేశారు. స్వతంత్ర తూర్పు తుర్కిస్తాన్ రిపబ్లిక్ (ఇదే ప్రాంతపు యిదివరకటి పేరును స్థాపించుకు 1961లో జరిగిన తిరుగుబాటు ఉద్దేశ్యం అయితే, 1962 జూలైలో ఇలీకజుండ రాజధాని ఖనింగ్‌లోనూ, దానికి 220 మైళ్ళ దూరంలోవున్న జాచెంగ్ పట్టణంలోనూ భారీయెత్తున తిరుగుబాటు జరిగింది. ఈ తిరుగుబాటుకు ఒక కారణం యీ ప్రాంతంనుంచి దేశంలోని యితర ప్రాంతాలకు ఆహారధాన్యాలను గుమతి చేయడం

(మిగతా రేవ పేజీలో)

వినాయకుడి వీణ

బ్రిటిష్ పార్లమెంటును "ముగురమ్మల మూలపుటమ్మ" అంటారు. పరిపాలనలోని పార్లమెంటరీవ్యవస్థలకు బ్రిటిష్ పార్లమెంటే తల్లివంటిదని భావం. ప్రజాస్వామ్యం అక్కడ మూడు పువ్వులూ, ఆరుకాయలూ కాస్తున్నదనడంలో సందేహంలేదు. ప్రజాస్వామిక వ్యవస్థమనుగడ అక్కడనుండే ఎరువు తెచ్చుకుని అనుకరిస్తున్నాము. ఐతే సాన్నిధ్య, పరిచయ, సహకార దోహదాలేని వారి వీరుగా, వీరిని వారుగా మార్చేస్తాయి కనుక మన దేశంలోని అధికారపార్టీ పద్ధతులు ప్రభావం కొంత బ్రిటిష్ కన్సర్వేటివ్ పార్టీపై పడిందనే చెప్పాలి.

బ్రిటన్‌లో కొత్త ప్రధాని అధికారంలోకి వచ్చిన తిరుచూస్తూ, యిక్కడ మన ప్రజాస్వామిక విధానాన్ని చూసి దిగులు చెందవలసిన అవసరం లేదనిపిస్తుంది. మన విధానంలో చాలా లోపాలుండవచ్చు; కాని, అక్కడ పదవి పదులుకున్న మాక్మిలన్ మహాశయుడు, తన తరువాత లార్డ్ హ్యూమ్‌మను ప్రధానినిచేసినపద్ధతి ఆమోదమైనది. రాజకీయ చాణక్యనీతికి అది పరాకాష్ఠ; ఆ రకమైన హర్షణీయమైన మన దేశంలో జరగడానికి అవకాశాలు తక్కువ, లోగడ 1952లో మద్రాసు రాష్ట్రంలో రాజాజీని అలాగే ముఖ్యమంత్రి చేశారు. గవర్నరు శ్రీ ప్రకాశ రాజాజీని దొడ్డిదారిన తీసుకువచ్చి పట్టాభిషేకం చేశారు. అలాంటి ఉదంతం మళ్ళీ జరగలేదు.

కుమారి క్రిస్టీన్ కీలర్ తెచ్చిపెట్టిన గొడవతో బ్రిటిష్ మంత్రివర్గం ప్రతిష్ఠ బజారునపడింది. మాక్మిలన్ మొండిగా నిలబడి గాలిపానను ఎదుర్కొన్నా, కన్సర్వేటివ్ పార్టీ అధికారం అవసానదశకు వచ్చేసిందని అందరూ అంగీకరించారు. చివరి నిముషంవరకూ చూడవట్టుకు వేళ్ళాడిన మాక్మిలన్, చివరకు అవారోగ్యంవల్ల రాజీనామా చేయక తప్పలేదు. ఆయన తరవాత ప్రధాని ఎవరు? పార్టీ నాయకత్వం ఎవరు చేపడతారు?- అనే ప్రశ్న వచ్చేసరికి కన్సర్వేటివ్ పార్టీలో కలకలం బయలుదేరింది పొసుగుడు బేరాలు ప్రారంభమయాయి. ఆ పార్టీ పెద్దల కంటె మన పాలక వర్గపు పెద్దలు లక్షరెట్లు నయమనిపిస్తుంది. బైతికి ప్రతిష్ఠ పూర్తిగా కోల్పోయిన కన్సర్వేటివ్ పార్టీ ఏకగ్రీవంగా ఒక నాయకుడిని ఎన్నుకోలేక పోయింది. బరి మీద నలుగురు నిలబడ్డారు. నిజ్జలలో ఏకీభావం కుదరలేదు. కాని ఎక్కువ మొగ్గు లార్డ్ హెయిల్ హామీదా ఆర్. ఏ. బట్లర్ మీదా ఉంది.

పోయిగా ఎన్నిక జరిపిస్తే ఫలితం తేలిపోయేది. కాని కన్సర్వేటివ్ పెద్దలంటే సామాన్యులూ సంఘంలో ఎగువమెట్టులకు చెందిన శ్రీమంతులు, స్థితిమంతులు పెత్తనం చెలాయించడం తప్పమరొకటి తెలియదని ప్రజలకు రుణ్యులు ధనికస్వాములు— నాన్న గుప్పెటలో ఆ పార్టీ ఉంది. వాళ్ళ "కుటుంబ పెద్ద" మాక్మిలన్ ఆయన తరవాత సమ్ముఖస్థుడైన లార్డ్ హ్యూమ్‌ను ప్రధానిని చేయడానికి ఎవరికీ తెలియకుండా ఎత్తు వేశారు.

వదని విరమిస్తున్న ప్రధాని తన తరువాత ఎవరిని ప్రధానిని చేయాలో బ్రిటిష్ రాణికి సలహా చెప్పడం ఒక సంప్రదాయం ఆ సలహాను పురస్కరించుకుని రాణి (లేక రాజు) పార్టీ నాయకుడిని ఆహ్వానించడం జరుగుతుంది. ఇవన్నీ ఆనవాయితీలేగాని మరొకటి కావు. ఆ అవకాశాన్ని పురస్కరించుకుని మాక్మిలన్ పాత్రికేయుల ప్రవర్తించాడు. అధిక సంఖ్యాకులు ఎవర్ని బలపరుస్తున్నారో ఆ పేరునే మాటించడం ప్రధానికి అవసాయితి చాన్సిమట్టుకు మాక్మిలన్ పాటించలేదు. లార్డ్ హ్యూమ్‌మను-పార్టీ సభ్యులకు అంతగా యష్టంలేని వ్యక్తిని మాంచిదాడు. రాణి ఆ సలహాను పాటించి, హ్యూమ్‌మను ప్రధానిగా ఆహ్వానించారు. అనగా, సభ్యుల అభిమతంతోగాని పార్టీ కార్యకర్తల అభిమతంతోగాని యిద్దరికీ ప్రమేయం లేకపోయింది. కన్సర్వేటివ్ పార్టీ వారికి లోలోపల చాలా అసంతృప్తి కలిగింది. ఐతా ప్రస్తుతానికి మింగేసి ఊరుకున్నారు.

ఒక సంప్రదాయాన్ని దుర్వినియోగపరచడంలో మాక్మిలన్‌కు రాణి సహాయం లభించడం బ్రిటిష్ రాజకీయవర్గాలలో మంచి అసంతృప్తి కలిగించింది. రాజకీయాలలో రాణి జోక్యం చేసుకోరాదు. ఆమె లాంఛనప్రాయమైన రాజ్యాధినేత; సమస్తమైన పర్యావాలూ రాణి పేరిటే జారీ అవుతాయి గాని, అది కూడా ఒక సంప్రదాయమే. నిజమైన అధికారం మేజారిటీ పార్టీ నాయకుడిది. అతడిని ఎన్నుకునే హక్కు పార్టీది. ఇప్పుడు ఆ హక్కు వినియోగం కాకండా మాక్మిలన్ పేరిన కరణికపు పెత్తు దేశంలో వంచలనం కలిగించింది. ముమ్మందు యిలాంటి జోక్యం లేకండా సంప్రదాయాలను మార్చే చట్టాన్ని ప్రవేశపెట్టాలని అప్పుడే కొందరు రాజకీయ నాయకులు తీవ్రంగా ఆలోచిస్తున్నారు.

మాక్మిలన్ చర్యవల్ల కన్సర్వేటివ్ పార్టీ మరింత బలహీనపడింది. వచ్చేసారి జరగబోయే ఎన్నికలు జరపకతప్పదు. అప్పుడు పార్టీకి నాయకత్వం వహించి, పార్టీని గెలిపించే సామర్థ్యం లార్డ్ హ్యూమ్‌కు లేదని పార్టీ కార్యకర్తలే నిస్సంకోచంగా చెబుతున్నారు. దినివల్ల లేబర్ పార్టీ పరిస్థితి పెరిగింది. వరమూ దేనో అనిచిన్నంగా కన్సర్వేటివ్‌లు అధికారంలో ఉండి ప్రజాభిమానాన్ని దాదాపు కోల్పోయారు. కన్సర్వేటివ్ పార్టీ పదవికి కుమారి కీలర్ యవాశక్తి కోల్పోయింది. దేశంలో నిరుద్యోగం ఎక్కువైంది. అన్ని విధాలా విసుగెత్తిపోయిన బ్రిటిష్ ప్రజలు—యీసారి లేబర్ పార్టీని గెలిపిస్తారనేది దాదాపు ఖాయమైంది, అంచేత మాక్మిలన్ యీ విధంగా ప్రవర్తించినందువల్ల కన్సర్వేటివ్ పార్టీలో అసంతృప్తి వచ్చినా, లేబర్ పార్టీవారు మాత్రం సంతోషిస్తున్నారు. కన్సర్వేటివ్‌లు ఎన్నికలలో తప్పులు చేస్తే లేబర్ పార్టీకి అంగీకారం లాభం కదా!

—(గోరా)

దక్షిణ వియత్నామ్ జెమ్ సృష్టించిన భూలోక నరకం

11 ఆసియాదేశాల సభలో సైగాన్ బౌద్ధభిక్షువు థిచ్ థియన్ విమర్శ

పెకింగ్, అక్టోబర్ 22 (రాయిటర్)

తమ దేశం "అమెరికన్ సామ్రాజ్యవాదులు దివ్యమ్ ముసా ఈ భువిపై సృష్టించిన వరకూపం"అని దక్షిణ వియత్నామ్‌కు చెందిన బౌద్ధభిక్షువు నిన్న ఇక్కడ అభివర్ణించారు.

దక్షిణ వియత్నామ్‌లో బౌద్ధులపై జరుగుతున్న హింసాకాండను గురించి చర్చించేనిమిత్తం ఇక్కడ సమావేశమైన ఆసియా దేశాల బౌద్ధమతస్థుల సమావేశంలో ప్రసంగిస్తూ దక్షిణ వియత్నామ్‌కు చెందిన థిచ్ హువో బౌద్ధ సంఘాధ్యక్షుడైన థిచ్ థియన్ హువో పై విధంగా అన్నారు.

పెయ్యిమందికిపైగా పాల్గొనదగిన ఈ సమావేశంలో నివారిలో మూడవవంతు న్నవి కుటుంబపైగా వాపాయాంబరధారులైన బౌద్ధ భిక్షువులే ఉన్నారు.

థియన్ హువో తమ ప్రతినిధివర్గం పెకింగ్‌కు ఎలా చేరుకోగలిగిందో పేర్కొనలేదు. అయితే "వర్ణనాతీతమైన చిక్కులను తాము ఎదుర్కొనవలసి వచ్చిందని ఆయన అన్నారు.

సంగారెడ్డి, అక్టోబర్ 23

ఈ నెల 18వ తేదీ నుండి మాంస్యోత్సవ మహోత్సవములు జరుగుతున్నవి (ప్రతి రోజు ఉదయం 4.30 గంటలకు ప్రభాత భేరి, 7 గంటలనుండి అభిషేకం, కుంకుమార్చన. పూజలోపచార పూజలు, ఇత్యాది కార్యక్రమాలు నిర్వహింపబడు (స్వ. వి)

కామరాజ్ పథకం అమలుకు 11 సూత్రాల ప్రణాళిక

శ్రీ బక్షీ గులాం మహమ్మద్ వివరణ

న్యూఢిల్లీ, అక్టోబర్ 22 (పి.టి.ఐ.)

కామరాజ్ పథకం అమలు పరచేటందుకు నియమించబడిన ఉపసంఘానికి, కాంగ్రెసు విధానం అమలు పరచటాన్ని గురించి, కామరాజ్ పథకాన్ని గురించి కాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ బక్షీ గులాం మహమ్మద్ 11 సూత్రాల పథకం పరిశీలను సమర్పించదలచినట్టు యిప్పుడు యిక్కడ చెప్పారు.

ఇప్పుడు ఈ ఉపసంఘం యిక్కడ సమావేశమౌతుంది.

ఆయన పత్రికా ప్రతినిధులతో యిలా చెప్పారు:

ప్రతి రాష్ట్రంలోని ముఖ్యమంత్రిగాని లేక పీసీయర్ మంత్రిగాని పార్టీ కోశాధికారి పదవిని తీసుకొని పార్టీ కష్టాలు, పిర్యాదులు తెలుసుకోవాలి.

కాంగ్రెసు సంస్థలోని తిరుగుబాటు దారులు కాంగ్రెసు విధానాన్ని ఆమోదించినదీ లేనిదీ తెలుసుకోవాలని శ్రీ బక్షీ గులాంమహమ్మద్ చెప్పారు. కాంగ్రెసు సంస్థలోని అధిక సంఖ్యాకుల నిర్ణయాన్ని పార్టీ అనుసరించాలి అలా చేయలేనివాడు పార్టీ సంస్థనుండి వైదొలగటం శ్రేయస్కరం అని ఆయన అన్నారు.

పార్టీ సభ్యుల విషయంలో క్రమశిక్షణ అత్యధిక ప్రాధాన్యతను వహిస్తుంది కాంగ్రెసు విధానాలను అమలు పరచటం విషయంలో, కాంగ్రెసు అగ్రనాయకులు, కార్యవర్గము తుదినిర్ణయం చేస్తారు.

నీగ్రో ప్రదర్శకుల శిక్షలు రద్దు

అమెరికా సుప్రీంకోర్టు తీర్పు

వాషింగ్‌టన్, అక్టోబరు 22 (రాయిటర్)

వర్ణ వివక్షతకు వ్యతిరేకంగా ప్రదర్శనలు జరిపారనే కారణంగా 87వ మంది నీగ్రో విద్యార్థులకు సౌత్ కరోలినా ఉన్నత న్యాయస్థానం విధించిన శిక్షలను అమెరికా సుప్రీంకోర్టు నిన్న రద్దుచేసింది

అనుమతిలేకుండా ప్రదర్శనలు జరిపారనే ఆరోపణలపై నీగ్రో విద్యార్థులకు 50 డాలర్ల జరిమానా లేక 30 రోజుల జైలుశిక్షను కిరోలినా న్యాయస్థానం విధించినది

బొంబాయిలో శాకాహారుల సమావేశం

బొంబాయి, అక్టోబర్ 22 (పి. టి. ఐ.)

భారతీయుల శాకాహారులకాంగ్రెసు యాజమాన్యం క్రింద, వచ్చే సంవత్సరారంభంలో బొంబాయిలో జరుగనున్న ప్రథమ జాతీయ శాకాహారుల సమావేశానికి పలువురు యువకులు యూరపియన్ శాకాహారులు, ప్రతినిధులుగా వస్తారు

భారతీయ శాకాహారుల కాంగ్రెసు బొంబాయి హ్యూమనిటేరియన్ లీగు అఖిలభారత పశుసంక్షేమ అసోసియేషన్ బొంబాయి శాకాహారుల సంఘం సంయుక్త యాజమాన్యం కింద ఇవ్వాళ సాయంత్రం యిక్కడ జరిగిన బహిరంగ సమావేశంలో పైన పేర్కొనిన విషయాన్ని పురస్కరించుకొని ఒక తీర్మానం ఆమోదించారు.

విదేశ ప్రతినిధులు దేశంలోని వివిధ రాష్ట్రాల ముఖ్య పట్నాలు, ప్రధాన నగరాలు చారిత్రక ప్రదేశాలు చూపటానికి ఒక పర్యటక కార్యక్రమం ఏర్పాటు చేయాలని పై సమావేశంలో నిర్ణయించారు. ఇంగ్లాండు, నార్వే, జర్మనీ, హాలెండు, బెల్జియం దేశాలనుండి విదేశీ ప్రతినిధులు సమావేశానికి హాజరయ్యారు. కాంగ్రెసు నాయకులు (శ్రీ) కె. ఎన్. మన్కార్ తదితరులు పై సంస్థయొక్క కార్యక్రమాలు సుసంఘటిత మార్గంలో విస్తృత పరచటమేనన్నారు శాస్త్రీయ ఆర్థిక సైతిక దృక్పథంతో ప్రచారపద్ధతిని అవలంబించడం యోగ్యంగా రూపొందించటమే తమ సంకల్పమని ఆయన చెప్పారు.

గాంధీజీ ప్రచారం చేసిన అహింస, దౌర్జన్యరాహిత్యవిధానాలు మన దేశంలో శాంతులతరుణి ఆచరణలో ఉన్నవి. ఈ విధానం కేవలం మానవులకు మాత్రమేగాక సర్వప్రాణికోటికి వర్తిస్తుందనికాకాహారుల కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి రుక్మిణి అరండేల్ చెప్పారు.

శ్రీమతి అరండేల్ ఉపన్యాసం కొనసాగిస్తూ యింకా యిలా అన్నారు:

ఈ దేశంలో శాకాహారం ఆధ్యాత్మిక తత్వంతో సన్నిహితంగా ముడిపడి వుంది భారతీయులు శారీరక ఆరోగ్యానికంటె ఆధ్యాత్మిక ఆరోగ్యతకు విశేష ప్రాధాన్యతను యిచ్చారు

అన్నిటికంటె ప్రధానంగా వారికి మానవుణ్ని కోరేది సోదర మానవులపట్ల సోదరభావం ఇటువంటి దయార్ద్ర భావం కలుగుటేపట కూడా మానవుడు చూపలేకపోతే అతడు అనాగరికుడు పనాద శాకాహారి జీవితాదర్శమైనది.

వచ్చేసంవత్సరం జనవరి 7వ తేదీనుండి పారంభం కానున్న ఆరురోజుల సమావేశంలో యువజన సమావేశం గోమాంససంస్కృతి కార్యక్రమం ఉంటవి. అటు పిమ్మట విదేశ యువక శాకాహారులు పర్యటనను ప్రారంభించి మార్చినెల 18వ తేదీనాడు మద్రాసులో ముగిస్తారు.

యంత్ర పరికరాల పరిశ్రమ ప్రగతి

ఖర్చుశక్తి పొదుపుగో దశాబ్దంలో భారతదేశానికి పాలీనా అవసరమైన యంత్ర పరికరాల విలువ రూ. 1 కోటి కంటె తక్కువ: కాని, యిప్పుడు పొదుపు దాదాపు రూ. 30 కోట్ల విలువైన యంత్రపరికరాలు అవసర మవుతున్నాయంటే మన ఆర్థికాభివృద్ధి ఎంత వేగంగా సాగిందో తెలియగలదు. ఆందోళకరమైన విషయం మేమిటంటే, ఈ యంత్ర పరికరాలను హెచ్చుగా విదేశాలనుంచే దిగుమతి చేసుకోవలసి వస్తోంది. అంతేకాదు, 1965-66 నాటికి, పాలీనా రూ 60 కోట్ల విలువైన యంత్ర పరికరాలు అవసరమవుతాయని అంచనా అయితే, అప్పటికి దేశంలో ఉత్పత్తయ్యే యంత్ర పరికరాలవిలువ రు. 25 కోట్లను మించేటట్లు లేదు.

పారిశ్రామికాభివృద్ధికి అవసరమైన యంత్రాలూ, సాధన సామగ్రులలో దాదాపు నూటికి 75 వంతులు యంత్ర పరికరాలూ, పరిముట్లూ మొదలైనవి. తృతీయ ప్రణాళికాంతానికి యంత్ర పరికరాలకు గిరాకీ హెచ్చింది. వాటి గిరాకీకి ఉత్పత్తికీ మధ్య తేడా దాదాపు రూ. 30 కోట్లు వుంటుంది. చతుర్థ ప్రణాళికలో పారిశ్రామికాభివృద్ధి కృషి మరింత ఉధృతంగా సాగనున్నందున క్రమేణా యీ తేడా మరి హెచ్చుతుంది. 1970-71 నాటికి పాలీనా దాదాపు రూ. 100 కోట్ల విలువైన యంత్రపరికరాలు అవసరమవుతాయని లెక్కలు అంచనాలవల్ల తెలుస్తోంది. అంటే 1970-71 నాటి అవసరాలను తీర్చేందుకు యంత్ర పరికరాల ఉత్పత్తిని (ప్రస్తుతం రూ. 16 కోట్ల విలువైన యంత్ర పరికరాల ఉత్పత్తి అవుతున్నాయి) పదు రెట్లు పెంపొందించాలన్న మాట, అంతేకాదు, మన దేశంలో యిప్పుడు లోచింగ్ యంత్రాలూ, గేర్ కట్టింగ్ యంత్రాలూ మొదలైనవాటి ఉత్పత్తికి సదుపాయం లేదు.

ఈ పరిస్థితిని బట్టి చూస్తే, హిందుస్తాన్ యంత్ర పరికరాల ఫ్యాక్టరీ పాదించిన విశాలమైన ప్రోత్సాహకరంగా వున్నాయనే చెప్పాలి. ఆ ఫ్యాక్టరీ స్థాపితమయినది లగాయతు, యింతవరకూ దివ్య దివాభివృద్ధిచెందుతూ హెచ్చులాభాలను సంపాదిస్తోంది. అవిధంగా సంపాదించిన లాభాలతో రెండు కొత్త ఫ్యాక్టరీలను బెంగుళూరు, ఏంజీర్ లలో స్థాపించింది. కేరళలో ఒక ఫ్యాక్టరీని, హైదరాబాదులో ఒక ఫ్యాక్టరీని నెలకొల్పే కార్యక్రమానికి కూడా యీ మధ్య ప్రభుత్వ ఆమోదం లభించింది.

అవసరాలకూ, ఉత్పత్తికీ మధ్య తేడాను తొలగించేందుకు తీసుకోదగు చర్యలనుగురించి ప్రభుత్వం పరిశీలన జరుపుతోంది. ప్రపంచ పోటీరంగం కొన్ని సందర్భాలలో కారణాలవల్ల యీ విషయమై హెచ్చ

ఇతోధికంగా చక్కెర ఎగుమతి ఆవశ్యకం

కేంద్ర ఆహార, వ్యవసాయ ఉప మంత్రి శ్రీ థామస్ ఉద్బోధ

కోయంబత్తూరు. అక్టోబర్ 22 (పి. టి. ఐ)

దేశంలో కనవసమైన ధరల చక్కెర అమ్మకం విదేశ మారక ద్రవ్యం ఆర్జనకై పోటీకి అనువైన ధరలపై ఎగుమతి చేయడం నేడు అత్యావశ్యకమని కేంద్ర ఆహార, వ్యవసాయ శాఖల ఉప మంత్రి శ్రీ ఎ. యమ్. థామస్ పేడిక్కడ ప్రకటించారు.

1965 61 సంవత్సర కాలంలో కనీసం 40 అక్షర టన్నుల చక్కెరపై ఉత్పత్తి పన్ను తీరాలని 1970-71 నాటికి దేశావసరాలకు విదేశ ఎగుమతులకు 60 అక్షర టన్నుల మేరకు ఉత్పత్తి అవశ్యకమని శ్రీ థామస్ అన్నారు.

సహకార చక్కెర ఫ్యాక్టరీల అఖిల భారత సదస్సు ముగింపున మాదేశంలో అధ్యయనోపన్యాసం చేస్తూ, చక్కెర అంతర్జాతీయ ధరలు తిరిగి అతి హెచ్చు తున్నాయనీ, ఎగుమతులను పెంపొందించుకోవడానికి ఇది అనువైన సమయమని శ్రీ థామస్ అన్నారు.

"మనం ఇప్పటికే మార్కెట్లను చేజిక్కించుకొన్న అమెరికా, కెనడా, జపాన్ మరియూ దేశాలలో ఇతోధికం చక్కెర అమ్మకానికి యత్నించాలి" అని ఆయన అన్నారు.

ఈ లక్ష్యాన్ని సాధించ జానికే వ్యవసాయదారులు మేలిరకపు చెరకును ఇతోధికంగా పండించడం అవసరమని ఆయన అన్నారు. వ్యవసాయదారులకు తోడ్పడుతూ, ఉత్పత్తి ఖర్చులను తగ్గించ జానికి పరిశ్రమ నిర్వాహకులు అయత్నించాలని ఆయన అన్నారు.

సహకార చక్కెర ఫ్యాక్టరీలను ప్రోత్సహించడమే ప్రభుత్వ విధానమని ఆయన పునరుద్ఘాటించారు.

ప్రభుత్వం ప్రకటించిన పదుపాయాలన్నిటినీ పూర్తిగా ఉపయోగించుకొన్న అత్యధిక ఉత్పత్తి సాధనకై కృషి చేయగలుపని - అనిచెప్పి సహకార రంగానికి ఆయన విజ్ఞప్తి చేసారు.

రాజ్యాంగం 17 వ సవరణపట్ల నిరసన మహా సభలు

వచ్చేనెల 3న విజయవాడలో ఏర్పాటు

విజయవాడ. అక్టోబర్ 22

రాజ్యాంగం 17 వ సవరణకు నిరసన తెల్పుటకుగాను రాష్ట్రీయ మహా సభ విజయవాడలో నవంబరు 3 వ తారీఖున జరుపుటకు నిర్ణయించినది మహా సభ అధ్యక్షులుగా అఖిల భారత వ్యవసాయ కార్మిక సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ జీ. పి. పాట్రో వస్తున్నారు సభా ప్రారంభకులుగా శ్రీ మాన్ రాజాజీ అంగీకరించారు ప్రధాన ఉపన్యాసకులుగా ఆచార్యరంగా పరార్ గౌరు లచన్న శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డి తదితరులు వస్తున్నారు.

ఈ రోజు విజయవాడలో కృష్ణా జిల్లా స్వతంత్రపార్టీ కార్యాలయంలో జరిగిన పెదల సమావేశములో ఈ విషయం అహ్వాన సంఘము ఏర్పరుచబడినది

అధ్యక్షులు శ్రీ జాగర్లమూడి చంద్రమౌళి; ఉపాధ్యక్షులు శ్రీయుతులు గొ రెపాటి వెంకటసుబ్బయ్య, పోన రాజు శోభనాచలపతిరావు తుమ్మలపల్లి జగన్నాథం పంతులు కోగంటి దుర్గాప్రసాదరావు కొమ్మారెడ్డి జానయ్య చౌదరి కార్యదర్శులు శ్రీయుతులు సుంకర సత్యనారాయణ బి వి శివయ్య దండిమూడి దశరథ రామయ్య ఇతరులు 50 మంది సభ్యులతో ఆహ్వానసంఘము ఏర్పరుచబడినది

కార్యక్రమము: ఉదయము 10 గంటలకు మండి 1-00 గం వరకు ప్రతినిధుల సభ- రైస్ మిల్లర్సు అసోసియేషన్ భవనములో జరుగుతుంది.

సాయంత్రము గం. 5-00లకు బహిరంగ సభ జరుగుతుంది.

1965 లోగా బసుటులాండ్‌కు స్వాతంత్ర్యం

రాజ్యాంగ కమిషన్ సిఫార్సు

మసేరు (బసుటోలాండ్).

అక్టోబర్ 22 (రాయిటర్)

దక్షిణాఫ్రికా మధ్యలోని బిటిష్ ప్రాంతమైన బసుటోలాండ్‌కు 1965వ సంవత్సరంలోగా స్వాతంత్ర్యం ప్రకటించాలని రాజ్యాంగవ్యవహారాల కమిషన్ నిన్న సిఫార్సు చేసింది

బసుటోలాండ్ శాసన శాసనసభ కొత్తగా నియమించిన ఈ కమిషన్‌లో ప్రధాన రాజకీయ పక్షాలన్నిటికీ చెందిన ప్రతినిధులకు ప్రాతినిధ్యం ఉంది బసుటోలాండ్ అనే పేరును "లెసోథో" గా మార్చాలనికూడా ఈ కమిషన్ సిఫార్సుచేసింది.

ఇప్పుడు ప్రధాన రాజ్యాధికారిగా ఉన్న రెండవ మొషేషో నూతన వ్యవస్థకు రాజుగా కొనసాగుతారని లెసోథోకు స్వతంత్ర పార్లమెంటు సభానాయకుడు మంత్రివర్గం, స్వతంత్ర జాతీయ పతాకం జాతీయ గీతం ఉండాలని కమిషన్ సిఫార్సు చేసింది

రెవిన్యూ మంత్రిచే పాలిటెక్నిక్ విద్యార్థుల యూనియన్ ప్రారంభం

హైదరాబాద్, అక్టోబర్ 22 (ఎ ఎన్ ఎస్)

రాష్ట్ర రెవిన్యూశాఖ మంత్రి శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి నిన్నటిదిన యిక్కడ సహబూబ్ కాలువ వద్ద ఉన్న గవర్నమెంటు పాలిటెక్నిక్ విద్యార్థుల యూనియన్‌కు ప్రారంభోత్సవం జరిపారు.

శ్రీ రామచంద్రారెడ్డి ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఉపన్యసిస్తూ పాలిటెక్నిక్ విద్యార్థులకు ఉద్బోధించారు ప్రస్తుత పరిస్థితులలో పాలిటెక్నిక్ విద్యార్థుల ప్రాధాన్యతను సహస్రాధికమైనదని రాష్ట్రమంత్రి చెప్పారు

మన రాష్ట్రంలో 19 పాలిటెక్నిక్ విద్యాసంస్థలు ఉన్నవి. వీటిలో రెండు స్త్రీలకు ప్రత్యేకించబడింది. ఈ సంస్థలను పటిష్టంగా రూపొందించడానికి ప్రభుత్వం సముచితమైన చర్యలు తీసుకొంటున్నది.

ప్రిన్సిపాల్ (శ్రీ) ఎ. ఎల్. నారాయణ అతిథులకు స్వాగతం చెప్పారు.

నాగిరెడ్డిని ఆహ్వానించినందుకు సాంబమూర్తిపై సికిందరాబాద్ కమ్యూనిస్టుపార్టీ అభిశంసన

సికిందరాబాద్. అక్టోబర్ 22 (ఎ.ఎన్.ఎస్)

కమ్యూనిస్టు పార్టీ సికిందరాబాద్ శాఖ ఈ నెల మొదటి వారంలో జరిపిన సమావేశంలో, హైదరాబాద్ పట్టణ కమ్యూనిస్టు పార్టీ స్థాపకులలో ఒకరు గ్రేడ్ యూనియన్ ఉద్యమనాయకులు అయిన శ్రీ ఎన్ సాంబమూర్తిని అభినందించినట్టు తెలుస్తున్నది.

గత నెల 28వ తేదీన శ్రీ ఎస్. సాంబమూర్తి రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీలో పెకింగ్ వర్గ నాయకులలో ఒకరైన శ్రీ తరిమెల నాగిరెడ్డి గారిని సికిందరాబాద్ పార్టీ సర్వసభ్య సమావేశంలో ప్రసంగించడానికై ఆహ్వానించారనీ ఈ సమావేశంలో శ్రీ నాగిరెడ్డి గానికి సన్మానించడం కూడా జరిగిందనీ తెలుస్తున్నది ఈ రెండు కారణాలవల్ల సికిందరాబాద్ కమ్యూనిస్టు పార్టీ శ్రీ సాంబమూర్తిని అభినందించింది.

మాస్కో, పెకింగ్ సైద్ధాంతిక విభేదాల ప్రభావం, భారత కమ్యూనిస్ట్ పార్టీలో కలతలు బయలుదేరిన తరువాత, రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ తన నాయకులలో ఒకరని అభినందించిన తొలిసంఘటన ఇదే.

ఆంధ్ర కమ్యూనిస్టుపార్టీలో డాంగే అనుకూల, వ్యతిరేక వర్గాల బలాబలాలు రెండూ దాదాపు సరిసమానంగా ఉన్నవి 51 మంది కౌన్సిల్ సభ్యులు డాంగే ధోరణిని సమర్థిస్తే 49 మంది సభ్యులు సైద్ధాంతిక అనుకూల వ్యతిరేకులు సుందరయ్యగారికి జానపగా ఉన్నారు.

ఇది ఇలా ఉండగా, పెకింగ్ లాయిలో సంబంధంఉన్న సభ్యుల సమాచారం సేకరించడానికి రాష్ట్ర కౌన్సిల్ ప్రస్తుతం యత్నిస్తున్నది. పెకింగ్ అనుకూల వైఖరి కలిగిన సభ్యుల విషయంలో ఒక నివేదికను శ్రీ ఘూడేకు సమర్పించే నిమిత్తం రాష్ట్ర కౌన్సిల్ ఈ యత్నానికి పూనుకున్నది కేంద్ర కమిటీసభ్యుడు శ్రీ ఘాటే త్వరలోనే ఇక్కడికి రానున్నారు కూడా.

కామారెడ్డితాలూకా సహకార సంఘాల ఎన్నికలు

(ఆంధ్రభూమి విలేకరి)

కామారెడ్డి అక్టోబర్ 22

ఈదిగువ పేర్కొన్న పకలార్థ సహకార సంఘాల ప్రస్తుత సంవత్సరమునకు శ్రీ వి సుబ్బారావు(కోఆపరేటివ్ సూపరింటెండెంటు కామారెడ్డి తాలూకా) అధ్యక్షులు యిటీవలే కార్యవర్గ లు అయినారు.

దేవునిపల్లి సహకార సంఘము

శ్రీ బి రాంచంద్రరావు (అధ్యక్షులు) శ్రీ బాలి రావు (ఉపాధ్యక్షులు, నిట్టు రాజారాం (కార్యదర్శి.) (డైరెక్టరులుగా అవుసలి నికల్ శ్రీ నీలం లక్ష్మయ్య శ్రీ ఉరు దొండ పర్వయ్య శ్రీ కావర్ల లింగయ్య ఎన్నికైనారు,

చిన్నమల్లారెడ్డి సహకార పరపతి సంఘం

శ్రీ కేశవరెడ్డి (అధ్యక్షులు), శ్రీ అరి హనుమంతరావు (ఉపాధ్యక్షులు), శ్రీ కాస్కర్ రావు (కార్యదర్శి), (డైరెక్టర్లుగా శ్రీ వీరయ్య శ్రీ బత్తులి స్టయ్య శ్రీ అల్లాల రాజయ్య శ్రీ ముదాం బోయిదయ్య.

కన్‌కల్ సహకార సంఘం

శ్రీ రామచంద్రరావు (అధ్యక్షులు) శ్రీ కిషన్ రావు (ఉపాధ్యక్షులు). శ్రీ వెంకటేశ్వరరావు (కార్యదర్శి), డైరెక్టర్లుగా) శ్రీ కిష్టాగౌ శ్రీ వెల్మమల్లయ్య శ్రీ అరిలు గంగయ్య శ్రీ యేసుగు పెద్ద రాజన్న.

దేవాయపల్లి సహకార సంఘం

శ్రీ దాకలి రాజయ్య (అధ్యక్షులు) చెట్కూరి చిన్నమల్లయ్య (ఉపాధ్యక్షులు) శ్రీ పయిడి పెద్దలచ్చయ్య (కార్యదర్శి) శ్రీ దాకలి నుల్లయ్య (డైరెక్టర్లుగా) పయిడి చిన్నరాజయ్య శ్రీ పయిడి చిన్నలచ్చయ్య శ్రీ కేకులజక్కయ్య ఎన్నికైనారు.

సరిహద్దు పరిస్థితిపట్ల ఉదాసీనత తగదు

ప్రజలు అప్రమత్తంగా ఉండాలని శ్రీ డి. సంజీవయ్య హెచ్చరిక

హుబ్లీ, అక్టోబర్ 22

దేశం అత్యంత విషమ పరిస్థితిని ఎదుర్కొంటున్న ప్రస్తుత సమయంలో ఔదాసీన్యానికి అణుమాత్రమైనా చోటు పెటరాదని, కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ దామోదరం సంజీవయ్య నిన్న ఇక్కడ ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ హెచ్చరించారు.

ప్రజలు కష్టపడి పనిచేసి దేశ పునర్నిర్మాణానికి పాటుపడాలనీ అవసరమనీ శ్రీ సంజీవయ్య ఉద్బోధించారు సంస్థను ఫలవంతంగా జీవితం చేయడానికి కాంగ్రెస్ వారు ఇతోధికంగా కృషి చేయాలని కూడా ఆయన ఉద్ఘాటించారు.

సరిహద్దుల సంరక్షణ, దేశ పునర్నిర్మాణము ఈ రెండు రంగాలలోనూ తీవ్ర కృషి చేయడం అవసరమని ఆయన అన్నారు.

ఎం. ఎస్. కె. మిల్స్ వద్ద వైద్యశాలకు మంత్రిచే శంకుస్థాపన

(ఆంధ్రభూమి విలేకరి)

గుల్బర్గా అక్టోబర్ 22

ఎం ఎస్. కె మిల్స్ యజమానులు పారంభించనున్న సూపర్ స్పెషాలిటీ వైద్యశాలకు యిక్కడ రహదారి శాఖ మంత్రి శ్రీ దేవరాజ్ అర్స్ క్రిందటి శనివారం శంకుస్థాపన చేశారు మిల్లు యజమానులు యీ సంస్థ యొక్క నిర్వహణా బాధ్యత పబ్లిక్ ట్రస్టులో స్వీకరించిన తరువాత గైనాలజీ విభాగ ప్రథమ వర్షం ఈ వైద్యశాలా నిర్మాణం

మంత్రి సంభోధనోపన్యాసం చేస్తూ, ప్రైవేటు సెక్టరు కంటే దేశంలో పబ్లిక్ సెక్టరులో అభ్యుదయ కృషి కొనసాగుతుందని పేర్కొన్నారు

అయిన ఉపన్యసిస్తూ యి కా యిలా చెప్పారు. కార్మికులు యజమానులు కుటుంబ సభ్యులు, కార్మికులకు సమైక్యతా యిస్తాడులు కలిగిన వాటిని తొలగించాలనే బాధ్యత పంపూర్తిగా యజమానులపైనే వుంది కార్మికులు కష్టపడి పని చేస్తే, భారత భూభాగం మండి దారిద్ర్యాన్ని తొలగించాలనిఉద్బోధించారు కార్మికులు ఈ వైద్యశాలను సమగ్రంగా వినియోగించుకోవాలని సలహా యిచ్చారు

అటు తరువాత ఈ మిల్లుల మేనేజింగు డైరెక్టరు శ్రీ శేషాద్రి ఐ ఎ ఎస్. "ఆంధ్రభూమి" విలేకరితో వైద్యశాల నిర్మాణాన్ని గురించి యిలా చెప్పారు:

ఈ వైద్యశాల నిర్మాణానికి రు 41 లక్షలు వ్యయమౌతుందిఅధునిక శస్త్రచికిత్సా పరికరాలు కొనటానికి యింకా రు 40 లక్షలు మండి రు 50 లక్షలవరకు వెచ్చించవలసి వుంది. ఈ వైద్యశాలలో 1 మంచములు ఒక ప్రసూతిశాస్త్ర ఉంటవి. ఇక్కడ యిద్దరు అనుభవజ్ఞులైన డాక్టరులను నియమిస్తారు. ఈ మిల్లు వల్ల కార్మికులకు పెరిగిన తరువాత కార్మికుల సౌకర్యార్థము తీసుకొనిన మొదటిచర్య యిదే. ప్రస్తుతం నిర్మిస్తున్న వైద్యశాల వల్ల రెండువేల కుటుంబాలకు వైద్య సహాయం లభిస్తుంది ఇది మిల్లు కార్మికులకు మాత్రమే పరిమితమైంది.

కంపెనీయజమానులు, ప్రతిపక్షం ఈ వైద్యశాల నిమిత్తం రు 60 000 వెచ్చిస్తారు. ఇదిగాక ఎంప్లాయీస్ స్టేట్ ఇన్సురెన్స్ కొంత ద్రవ్యం యిస్తుంది మిల్లులోని ప్రతికార్మికుని వద్ద నుండి ఇన్సురెన్సు కంపెనీ 2 1/2 శాతము వసూలుచేస్తూంది మిల్లు యజమానులు 12 శాతము చెల్లిస్తున్నారు. ఇ. ఐ. సంస్థ డిస్పెన్సరీని నిర్వహించి కార్మికుల కాంపెన్సేషన్ [illegible] కలిగించి యితరసౌకర్యములు [illegible]

స్టేట్ ఎంప్లాయీస్ ఇన్సురెన్స్ సంస్థ యింత పెద్ద వైద్యశాలను నిర్వహించటం బాధ్యతపడదు గనుక, మిల్లు యజమానులు యీ పథకాన్ని [illegible] చారు.

మేనేజింగు డైరెక్టర్ శ్రీ శేషాద్రితో కలిసి మంత్రి డిప్యూటీ కమిషనర్ వాగ్నెట్టి, పోలీసు సూపరింటెండెంటు శ్రీ రత్నాకర్ రాయి, ఆర్థిక డైరెక్టరు, మిల్లులోని వివిధశాఖలు చూశారు.

అటు తరువాత మంత్రి ఎం. ఎస్ ఆర్. టి. సి. వర్కు షాపును దర్శించారు.

వలసప్రాంతాల సమస్యపై ఆఫ్రికాదేశాలపోర్చుగల్ మధ్య చర్చలు

ఐక్యరాజ్యసమితి. అక్టోబర్ 22 (రాయిటర్)

ఆఫ్రికాలో పోర్చుగీసు ప్రాంతాల స్వయం నిర్ణయాధికారం సమస్యపై ఆఫ్రికా దేశాలకు, పోర్చుగల్‌కు మధ్య చర్చలు నిన్న తిరిగి ప్రారంభమైనాయి

ఇంతవరకు స్పష్టమైన ఫలితాలు లేనప్పటికీ, చర్చలు సౌహార్ద్ర పూరిత వాతావరణంలో సాగుతున్నాయని అఫ్రో ఆసియా వర్గాలవారు పేర్కొన్నారు.

ఖలప్రయోగానికి దిగింది ఇండియాయేనట

సమితిలో అల్బేనియా ప్రతినిధి

విలేకరి

ఐక్యరాజ్యసమితి, న్యూయార్కు. అక్టోబర్ 22 (పి. టి. ఐ)

ఇండియాపట్ల పాకిస్తాన్ దురాక్రమణ జరిపిందనే ఫిర్యాదులను, యిబ్బందులను జనరల్ అసెంబ్లీలో అల్బేనియా తిరస్కరిస్తూ, ఇండియా బలప్రయోగానికి పాల్పడి గట్టిందని చెప్పింది.

అల్బేనియా విదేశాంగ మంత్రి శ్రీ పెహార్ స్టిల్లా. ఓటింగు జరపటానికి పూర్వం, చర్చకు సమాధానం చెపుతూ ఇండియాపైన పాకిస్తాన్ దురాక్రమణ జరిపింగనే విందనీ, నిరాధారమైనవనీ అన్నారు. పరిహారం సమస్యలు శాంతియుతంగా పరిష్కరించుకోవాలని పాకిస్తాన్ ఎల్లప్పుడు శాంతిస్తూందని ఆయన చెప్పారు, కాని ఇండియా తన అభిప్రాయాలను పాకిస్తాన్ పనికట్టుగా ప్రసరించేటట్లు చేయడానికి బలప్రయోగానికి కూడా దిగిందనీ అల్బేనియా విదేశాంగ మంత్రి అన్నారు

పాకిస్తాన్ ఆహారమైన ఓర్పును ఎల్లప్పుడు చూపింది కాని కాయకారానికి సంబంధించిన అవి ప్రతిపాదనలను ఇండియా తిరస్కరించిందని శ్రీ స్టిల్లా చెప్పారు ఉభయ దేశాలు శాంతియుత రాయబారాల ద్వారా సరిహద్దు సమస్యను శీఘ్రంగా పరిష్కరించుకోగలవనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తీకరించారు

సద్గురు సంగీత సభ వార్షిక సర్వసభ్య సమావేశం

(ఆంధ్రభూమి విలేకరి)

విజయవాడ, అక్టోబర్ 25

పదురు సంగీత సభ వార్షిక సర్వసభ్య సమావేశం నిన్నటి దినం శ్రీ కారు మంచి వెంకట సుబ్బయ్య అధ్యక్షతన జరిగింది.

కార్యదర్శి నివేదికను చదివారు జాయింట్ కార్యదర్శి శ్రీ కాకాని రావు మాతన సభ్యులకుకార్యక్రమ నిర్వహణలో శిక్షణ యివ్వాలని సర్వసభ్య సమావేశంలో తీర్మానించారు కమిటీలో స్త్రీ సభ్యులను చేర్చుకోవాలని, కమిటీ సభ్యత్వమును విస్తృత పరచటానికి అనుగుణంగా నిబంధనావళిని మార్పు చేయాలని శ్రీ వి రాజశేఖరం చెప్పారు

మాతన కార్యవర్గం అధ్యక్షులు శ్రీ కారుమంచి వెంకట సుబ్బయ్య చౌదరి ఉపాధ్యక్షులు శ్రీ రాం భీమ శంకర రావు శ్రీ వి విశ్వనాథరావు కార్యదర్శి శ్రీ టి. ఆర్. సుబ్రహ్మణ్యం.

"కాశ్మీర్ విమోచన లీగ్" పెదరింపులు

రావల్పిండి, అక్టోబర్ 22 (పి టి ఐ)

"ఆజాద్" కాశ్మీర్ ప్రభుత్వం తమ సర్వ శక్తులను సమీకరించి, తమ దేశంపైన "ఇండియా దురాక్రమణ జరిపితే "మ ఎదుర్కొనాలని ఇస్లామాబాద్ పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లో అధికార పార్టీ, జమ్మూ-కాశ్మీర్ "విమోచన లీగు" కార్యవర్గం అభ్యర్థించింది

పాకిస్తాన్ ఆక్రమిత ప్రాంతంలోని ప్రతిపక్ష పార్టీ కాశ్మీర్ ముస్లిం సమావేశం, అక్టోబర్ 24వ తేదీ రోజు "అసమ్మతి దినం"గా పరిగణించాలని ఆదేశించింది.

విమోచనలీగు ముస్లిం సమావేశం ప్రాంతంలో చిందిన ఈ చర్యలు కొలదివారాల క్రితం పెషావర్‌లో అయూబ్ ఖాన్ స్వయంగా అంకురార్పణ చేసిన ఆగ స్థాయి ప్రధాన ప్రతిఘటనలో అంతర్భాగాలు. ఇండియాకు లభిస్తున్న సైనిక సహాయం వల్ల ఈ దేశం "సాహసించి"పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌పైన దురాక్రమణ"కు పూనుకోవటానికి సిద్ధపడిందని సీరీకరి చటమే పెషావర్ అయూబ్ ఖాన్ అత్యంత భారగా సైన్యములు ఇటీవల "ఆజాద్" కాశ్మీర్ ప్రభుత్వ పరిపాలనాధికారం క్రింద ఉన్న దక్షిణ కోట్ గ్రామమును స్వాధీన పరచుకొనటానికి ప్రయత్నిస్తున్నాయని వారు ఆరోపిస్తున్నారు కాని అదియద్ధ విరక్షణ రేఖను దాటిన భారత భూభాగంలో ఉన్నది.

పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ ప్రభుత్వం మాజీ సైనికులను సమీకరించి, వారిద్వారా యువకులకు సైనిక శిక్షణ యివ్వాలని, తన సైనిక దళాల సంఖ్యా బలమును పెంపు చేసుకోవటానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని "విమోచనలీగు" కార్యవర్గ కోరింది.

కాశ్మీర్ ప్రభుత్వంలోను రాష్ట్ర కాశ్మీరులోను పదవులు కాస్త్రీయ పారిశ్రామికములలోను మార్పులు చేయాలనీ ఎలిపెట్టిన సంకల్పము, "రాష్ట్ర సమైక్యతను కాపాడుదాం" చేస్తూందని ఆరోపిస్తూ ఐక్యరాజ్యసమితి భద్రతా సంఘం ఈ విషయాన్ని గుర్తించాలని ఒక తీర్మానం చేశారు

అక్టోబర్ 24వ తేదీ రోజు జరుపనిశ్చయించిన "అసమ్మతి" దినం సన్నాహాలు రూపొందించే నిమిత్తం, కాశ్మీర్ ముస్లిం సమావేశం. "విమోచనలీగు" కూడా సభను జరుపాలని కోరింది.

సహకార చక్కెర ఫ్యాక్టరీలపై గోష్ఠి

శ్రీ ఎస్. డి. మిశ్రా పర్యటనం

కోయంబత్తూరు, అక్టోబర్ 22

చక్కెర ఫ్యాక్టరీలను స్థాపించడంలో సహకార సంఘాలు ప్రాధాన్యంచూపే ప్రభుత్వ విధానం సమర్థనీయమైనదని కేంద్ర సహకార శాఖ ఉపమంత్రి, శ్రీ ఎస్. డి మిశ్రా యీ పుదయం కోయంబతూరులో సహకార చక్కెర ఫ్యాక్టరీల వార్షిక గోష్ఠిలో ప్రసంగిస్తూ పేర్కొన్నారు.

చెరకువంటి వ్యవసాయోత్పత్తులకు ప్రాసెసింగు సౌకర్యాలు కల్పించడం లోనూ, ఉత్పత్తిని పెంపొందించి, తన పంటకు రైతుకు హెచ్చు ధర గిట్టుబాటు అయ్యేటట్లు చూడడంలోనూ సహకార సంఘాలనుమించిన సమర్థమైన సాధనం లేదని ఆయన అన్నారు

సహకార చక్కెర ఫ్యాక్టరీలను స్థాపించేటప్పుడు వాటి నిర్వహణను గురించి కొందరు భయపడేవారు వెలిబుచ్చారనీ శాస్త్రీయ అయిదారు సంవత్సరాలలోనూ వాటి నిర్వహణను పరిశీలిస్తే అట్టి భయ పడేవారికు తావులేదని తెలుస్తుందనీ శ్రీ మిశ్రా అన్నారు.

1962 63వ సంవత్సరంలో సహకార రంగంలో 4 7 లక్షల మెట్రిక్ టన్నుల చక్కెర ఉత్పత్తి అయింది. దేశంలో ఉత్పత్తి అయిన చక్కెరలో యిదిమొత్తం 41 వంతులు సహకార సంఘాలు కాకినాడ సహకార సంఘాలలో తీర్చి వేస్తున్నాయి. పారిశ్రామిక ఆర్థిక పరిస్థితి సంస్థ పనకు మంజూరుచేసిన అప్పులని కొన్ని సహకార చక్కెరఫ్యాక్టరీలు నిర్ణీత కాలానికి ముందుగానే తీర్చివేస్తున్నాయి. ఇది ముదావహమైన విషయం అన్నారు శ్రీ మిశ్రా

చెరుకువంటి పరిశోధనపట్ల, అభివృద్ధి కార్యక్రమాలపట్ల సహకార చక్కెర ఫ్యాక్టరీలు హెచ్చు శ్రద్ధవహించాలని ఆయన ఉద్బోధించారు.

రైల్వే స్లీపర్లకు కలప సప్లై

నేపాలుతో ఒప్పందం

న్యూఢిల్లీ, అక్టోబర్ 22

భారత రైల్వేలలో స్లీపరుగా వాడేందుకు సైజు చేసిన 50వేల మనవు టడుగుల కలపను జరీదు చేసేందుకు భారత ప్రభుత్వం నేపాలు ప్రభుత్వంతో ఒక ఒప్పందం కుదుర్చుకుంది,

రైల్వేల ఉపమంత్రి శ్రీఎస్.వి. రామస్వామి భారతీయ ఆర్థిక యీ సంవత్సరానికి నేపాలు సందర్శన ప్రతినిధి వర్గం నేపాలు ప్రభుత్వ ప్రతినిధులతో జరిపిన సంప్రదింపుల ఫలితంగా యీ ఒప్పందం కుదిరింది,

వచ్చే ఏడాది జనవరి నుంచి కలప సప్లై ప్రారంభమవుతుంది. భారత పరిధిలోని ఒక రైల్వే కేంద్రం వద్ద యీ కలప అందజేయబడుతుంది.

భారత రైల్వేలకు దాదాపు ఒక కోటి ఘనపుటడుగుల స్లీపర్లు పాలీకా అవసరమవుతాయని అంచనా ప్రస్తుతం దాదాపు 86 లక్షల ఘనపుటడుగుల స్లీపర్లను దేశంలో వివిధ రాష్ట్రాల నుంచి సేకరిస్తున్నారు. అండమాన్ దీవుల నుంచి కలపను తెప్పించుకోవాలికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. అయినా, వీలైనంతగా నేపాలు నుంచి కలపను దిగుమతి చేసుకోవడం అవసరమని కూడా ప్రభుత్వం భావించింది.

విజయవాడ, విశాఖపట్నంలలో భారీ వర్షాలు

బెంగుళూరుకు వాయువ్యంగా వాయుగుండం కేంద్రీకృతం

మద్రాసు, అక్టోబర్ 22 (పి టి ఐ)

మద్రాసు తీరానికి తగిలిన తుఫాను గత రాత్రి వాయుగుండంగా మారుతుంది. నేటి ఉదయం వాయువ్యదిశలో కదలి, బంగుళూరుకు వాయువ్యంగా మరుసటి వరకటికోమీటర్ల దూరంలో కేంద్రీకృతమైనట్లు ఇక్కడ వాతావరణ పరిశోధన కార్యాలయంద్వారా తెలుస్తున్నది.

దీని ఫలితంగా మైసూరు రాష్ట్రం మధ్యప్రాంతం, ఆంధ్రప్రదేశ్ కోస్తా ప్రాంతం, దక్షిణ ప్రాంతంలో భారీ వర్షాలు పడ్డాయి మద్రాసురాష్ట్రంలో కూడా భారీ వర్షాలు కురిపాయి.

ప్రధానంగా భారీ వర్షాలు కురిసిన ప్రదేశాలలో వర్షపాతం వివరాలు ఈ క్రిందివిధంగా ఉన్నాయి.

విశాఖపట్నం: 13 సెంటిమీటర్లు.
బెంగుళూరు: 12 సెంటిమీటర్లు,
మైసూరు: 11 సెంటిమీటర్లు,
ఒంగోలు, ఉదకమండలం, తిరువణ్ణామలై: 9 సెంటిమీటర్లు కళింగపట్నం, విజయవాడ, నిడదవోలు: 8 సెంటిమీటర్లు,

వాయుగుండం వర్షదిన ఫలితంగా వచ్చే 25 గంటలలో ఆంధ్ర పదేశ్ కోస్తా ప్రాంతం, తెలంగాణా, మైసూరు ఉత్తర కోస్తా, మధ్యప్రాంతాలలో భారీవర్షాలు పడవచ్చు.

రాయలసీమ, మద్రాసు రాష్ట్రం ఉత్తర ప్రాంతంలో కూడా స్థానికంగా వర్షాలు పడవచ్చు.

సర్కారు జిల్లాల కోస్తాప్రాంతం కొరమండల్ కోస్తాప్రాంతాలలో గాలులతో కూడిన వర్షాలు కురుస్తున్నాయి.

ఈ తీరంలోఉన్న రేవులలో తుఫాను హెచ్చరికలు సూచించే ప్రమాదాన్ని సూచించే హెచ్చరికలు చేసారు.

విజయవాడలో పెనుగాలి

(ఆంధ్రభూమి విలేకరి)

విజయవాడ, అక్టోబర్ 21

విజయవాడలో నిన్నటి పెనుగాలితో పాటు, యిరవై ఉదయం నుండి చినుకులు ప్రారంభమైనాయి. ఆకాశం మేఘావృతమైంది, రుతు పవన వాతావరణం గోచరిస్తూంది. ఉదయం ప్రారంభంమైన చినుకులు క్రమేపీ వృద్ధియైనవి పట్టణంలోని అన్ని పంక్షన్లు, విద్యాలయాలు ప్రభుత్వ కార్యాలయాలు విద్యుద్దీపాల సహాయంతో పని చేస్తున్నవి మురికివాడల లోని రోడ్లుపైన రవాణా సాగటం లేదు డ్రెయినేజీ కాని రోడ్లపైన నీరు నిలిచి వుంది.

కాని ప్రస్తుత వర్షం రైతులకు మిక్కిలి ప్రయోజనకరమని తెలుస్తూంది ధాన్యపు పైరులకు ఈ వర్షంవల్ల లాభం కలుగుతుంది. కాని ఎక్కడికి లేకుండా గాలి వీవకూడదు.

విజయవాడలో పర్తకుల సంఘం 4వ వార్షిక సమావేశం

("ఆంధ్రభూమి" విలేకరి)

విజయవాడ, అక్టోబర్ 22

స్థానిక చిల్లర కాపీ వర్తకుల కిరాణా, జనరల్ మర్చంట్సు ఎసోసియేషన్, జరిగిన వార్షిక సమావేశం నిన్నటి దినం శ్రీ పి వి సుబ్బారావు అధ్యక్షతన క్రింద జరిగింది. శ్రీ స్వామిశెట్టి నరసింహారావు జాతీయ పతాకం ఆవిష్కరించారు వివిధ వాణిజ్య సంఘప్రతినిధులకు, అతిథులకు శ్రీ కొప్పరపు వెంకటేశ్వర్లు స్వాగతం చెప్పారు

గుంటూరు వాస్తవ్యులు శ్రీ తెలాకుల జాలయ్య సమావేశం ప్రారంభించారు ఈ సమావేశంలో శ్రీ పేర్ల చెంచు జాలాయణ శ్రీ కె రామనాథం శ్రీ ఎం వి మల్లయ్యలింగెటి శ్రీ కె. వెంకటేశ్వరరావు ప్రభృతులు ఉపన్యసించారు వైనిక వ్యాపార నిర్వహణలో ఎదుర్కొంటున్న కష్టాలు వివరించి చెప్పారు. కాకినాడ వివాహాలలో వర్తకులు పాలొనవలసిందని వారు సూచించారు. కాకినాడలకు సంబంధించిన కలిగించుటట్టు వ్యాయపద్ధతులపైన వ్యాపారం జరపాలనికోరారు.

సమావేశ ప్రారంభంలో కార్యదర్శి శ్రీ వై రామలింగస్వామి నివేదిక చదివారు. శ్రీ వి. వెంకటేశ్వరరావు వందన సమర్పణచేశారు.

నవంబర్ 1వ వారంలో 'రణభేరి' ఆవిష్కరణ

హైదరాబాద్, అక్టోబర్ 22 (ఎ.ఎన్ ఎస్)

సైనికుల దురాక్రమణమగురించి ఆంధ్రప్రదేశ్‌లోని పలువురు ప్రముఖ కవులు కూర్చిన పద్యాలు సంకలనంచేసి ప్రచురించిన "రణభేరి" నవంబరు నెల మొదటి వారంలో నగరంలో జరిగే సమావేశంలో ఆవిష్కరిస్తారు.

సికిందరాబాద్ కాస్తవ్యులు శ్రీ రంగనాథ నారాయణ శ్రేష్ఠి ఈ గ్రంథ ప్రచురణకర్తలు.

ఈ బహిరంగ సమావేశానికి రాష్ట్ర పరిశ్రమలశాఖమంత్రి డాక్టర్ ఎం ఎన్. లక్ష్మీనరసయ్య అధ్యక్షత వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి డాక్టర్ జి ఎన్. సంజీవరెడ్డి గ్రంథావిష్కరణం జరపటం సంతోషం కావచ్చును.

లాభదాయకమైన పొదుపు పథకం

రికరింగ్ డిపాజిట్ పథకం

ప్రత్యేక లాభాలు

* ప్రతి నెల మీరు

కేరళ అసెంబ్లీ ఎదుట నల్లజండాల ప్రదర్శన

వ్యవసాయ సంస్కరణల కొత్తబిల్లుకు నిరసన

తిరువనంతపురం, అక్టోబరు 21 (పి.టి.ఐ.)

కేరళ వ్యవసాయ సంస్కరణలకొత్త బిల్లునుబట్టి నిరసన తెలుపుతూ రాష్ట్ర అసెంబ్లీ ఎదుట సోమవారం 200 మందికుపైగా నల్లజండాల ప్రదర్శనం జరిపారు.

"కర్షక నిర్మూలన సంరక్షణ సమితి" (కమ్యూనిస్టు పక్షపాత హాయాంలో) ప్రవేశపెట్టిన వ్యవసాయ సంబంధాల చట్టం రక్షణపై పర్యాలోచన కమిటీ అధ్యర్యాన ఈ ప్రదర్శనం జరిగింది. "సంరక్షణ సమితి" కమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన ఉన్న కేరళ కర్షక సంఘం ఫాదర్ వడక్కన్ అనుయాయుల నాయకత్వానడుస్తున్న కరకతోలియిలారిపార్టీ కేరళ కిసాన్ పక్ష (సోషలిస్టు పార్టీ నాయకత్వంలోని పక్షీయులు సభ్యులు

అఖిల భారత కిసాన్ పక్ష అధ్యక్షుడు శ్రీ ఎ. కె. గోపాలన్ ఈ ప్రదర్శనకు నాయకత్వం వహించారు.

అసెంబ్లీ సమావేశం జరుగుతున్న సచివాలయ ప్రాంగణంలోకి ప్రదర్శకులు ప్రవేశించకుండా పోలీసులు నిరోధించారు. సచివాలయం గేటుదగ్గర నినాదాలుచేస్తూ ప్రదర్శకులు కొద్దిసేపు నిలబడ్డారు. సాయంత్రం వరకు ఇక్కడ మందికదలలేదు. శ్రీ గోపాలన్, శ్రీ సంబూద్రిపాద్ ప్రభృతులు ప్రసంగించారు.

రష్యా పత్రికలలో నిర్విరామంగా చైనా విధానాల ఖండన

హాంగ్ కాంగ్, అక్టోబర్ 22 (ఎ. యస్. పి.)

చైనా వ్యతిరేక ప్రచారాన్ని ఇది వరలో ఎన్నడూ లేనంత తీవ్ర స్థాయిలో సోవియట్ పత్రికలు నిర్విహస్తున్నాయని పెకింగ్ పత్రికలు విన్నవి. ఆరోపించాయని నవంబరు 2 వార్తా సంస్థ ఒక సమీక్షలో పేర్కొన్నది.

సోవియట్ పత్రికలు ఉదేశ పూర్వకంగా చైనా దేశీయాంగ విధానాలను తీవ్రంగా దూషిస్తూ చైనీ నాయకులను, ప్రజలను అవమానం చేస్తున్నట్టు కూడా పెకింగ్ పత్రికలు పేర్కొన్నాయి.

నవంబర్ 21, అక్టోబర్ 15 తేదీల మధ్య కాలంలో చైనాను దూషిస్తూ 100 వ్యాసాలను, విమర్శనాయుత వ్యాఖ్యలను సోవియట్ పత్రికలు ప్రచురించాయని ఈ సమీక్ష పేర్కొంటున్నది.

మావ్ సెటుంగ్ మరణ మానిస్తూ వ్యంగ్య రచనల చిత్రాలను పత్రికలు ఇప్పటికీ ప్రతి వరకు ఇచ్చినట్లు కొన్నవరని కూడా ఆ వార్తకథ మందికదలలేదు. శ్రీ గోపాలన్, శ్రీ సంబూద్రిపాద్ ప్రభృతులు ప్రసంగించారు.

అధ్యయన శిబిరాల ప్రాధాన్యంపై నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, అక్టోబర్ 22

పోలిటిక్ విధానాలతో, కార్యక్రమాలతో కాంగ్రెసువాదులకు పరిచయం కలగచేయడానికి అధ్యయన శిబిరాలను ఏర్పాటుచేసే పద్ధతిని ప్రధాని నెహ్రూ సమర్థించారు. నిన్న పాయంత్రం ఢిల్లీ ప్రదేశ్ కాంగ్రెస్ కార్యకర్తల అధ్యయన శిబిరానికి ప్రారంభోత్సవం చేస్తూ శ్రీ నెహ్రూ పై విధంగా అన్నారు.

వచ్చేనెల 1 న కాంగ్రెస్ సేవాదళ్ జ్యోతి రాష్ట్రానికి రాక

హైదరాబాదు అక్టోబర్ 21 (ఎ ఎస్ ఎస్)

అఖిలభారత కాంగ్రెస్ సేవా దళ్ 4వ జయంత్యుత్సవసందర్భంలో జ్యోతిని సైకిళ్ళపై దేశపర్యటన జరుపుతున్న కాంగ్రెస్ సేవాదళ్ చాలంటీర్ల బృందం వచ్చేనెల 1 వ తేదీన్నాడు ఆంధ్రప్రదేశ్ సరిహద్దులోకి ప్రవేశిస్తుంది

ఈబృందం సభ్యులు వచ్చేనెల 1 వ తేదీ ఉదయం 10-30 లకు మైమూరుపట్టణానికి చేరుతుంది వారు సూర్ నుండి బయలుదేరి సాయంత్రానికి సదాశివ పేటకు చేరతారు తర్వాత వారు పటంచేరు మీదుగా హైదరాబాదుకు చేరుతారు వాలంటీర్ల దళం సభ్యులు ఒక రోజు రాష్ట్ర రాజధాని నగరంలో గడిపి నవంబరు 4 వ తేదీ ఉదయం గచ్చిబౌలీకు బయలుదేరుతారు 7 వ తేదీన మహారాష్ట్ర సరిహద్దులలోని రాజూర తహసీల్ కు చేరుతారు.

ఉథాంట్‌తో యాజిద్ సమావేశం

ఐక్యరాజ్యసమితి, అక్టోబర్ 20 (ఎ. పి)

అల్జీరియా అధ్యక్షుడు బెన్ బెల్లా పంపిన ప్రత్యేక దూత మహమ్మద్ యాజిద్ నేడుఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్‌తో సమావేశమయారు.

అల్జీరియా మొరాకో సరిహద్దు పరిస్థితిలో జాజాపరామాలను ఉథాంట్‌కు తెలపాలని అభిలషించారని శ్రీ యాజిద్ అన్నారు.

సమితిలోని మొరాకో ప్రతినిధి వరదాయకుడు రాయబారి అహ్మద్ బెహియా కూడా నేడు ఉథాంట్‌తో సమావేశమయారు.

రాయదుర్గం, అక్టోబర్ 21

జాతీయ సమైక్యతవారము రాయదుర్గం పంచాయితీ ఆఫీసున పంచాయతీ అధ్యక్షులైన శ్రీ సుబ్రహ్మణ్యం అధ్యక్షతన మరియు కర్నూల్ గ్రామమున శ్రీ లక్ష్మీ చిన్నపరెడ్డి అధ్యక్షతన జరుపబడెను రక్షణ కమిటీ పరిధిలో రాయదుర్గం కాసీల్ దారుపై ప్రతిజ్ఞ చదవగా గుమికూడిన అందరు తమ ఆమోదమును తెలియజేయుచు వ్రతము పై సంతకము చేసిరి. (స్వ. వి.)

మాస్కోఉపాధ్యాయుల ఆధ్వర్యాన సోవియెట్ భారత స్నేహసభ

మాస్కో, అక్టోబర్ 21

కొబ్బాళ్ల కితం భారతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మాస్కోలో భారత రాయబారి టి ఎన్ కౌల్ కొంతమంది మాస్కో ఉపాధ్యాయులకు విందునీయగా ఇవాళ మాస్కో ఉపాధ్యాయులు తమ భారతీయ మిత్రులను ఒక సోవియెట్ భారత స్నేహసమావేశానికి ఆహ్వానించారు. కాగా కౌల్ భారత రాయబారి ఆర్ పై పాల్ మాస్కోలోని భారతీయ విద్యార్థులూ యీ సభకు వచ్చారు

మాస్కో విద్యా సంఘ అధిపతి కిరియో అయేవ్ శ్రీ పైపాల్ తదితరులు ప్రసంగించారు అనంతరం సంగీత కచేరీ జరిగింది.

రాష్ట్ర టెంపరరీ మేస్త్రీలసంఘసమావేశం

హైదరాబాద్, అక్టోబర్ 21 (ఎ ఎస్.ఎస్)

నిన్న ఇక్కడ జరిగిన ఆంధ్రప్రదేశ్ టెంపరరీ మేస్త్రీలసంఘ కార్యవర్గ సమావేశానికి శ్రీ మీరతసూఫీ అధ్యక్షత వహించారు ఎ పి టి యు సి కార్యదర్శి శ్రీ సత్యనారాయణరెడ్డి ప్రత్యేక ఆహ్వానంపై సమావేశానికి హాజరై వారు శ్రీ సత్యనారాయణరెడ్డి సమావేశ చర్చలలో పాల్గొంటూ టెంపరరీ మేస్త్రీలకు వారి ఉద్యోగ పరిస్థితులను పరిశీలించకుండానే జీతాల పెంపుళ్ళకు సంబంధించిన జీ ఓ లను పబ్లిక్ వర్క్సుశాఖ విడుదల చేసిందన్నారు కొత్తగా కలుపుకొనుకోవడానికి ఆందోళన ప్రారంభించవలసి దని మేస్త్రీ సభ్యులకి సూచన చేసారాయన

కమ్యూనిస్టు పార్టీ బెంగాల్ రాష్ట్ర సమితి పునరుద్ధరణ వాయిదా

జాతీయ సమితి తీర్మానం

న్యూఢిల్లీ, అక్టోబర్ 21 (పి టి ఐ)

రాష్ట్ర అర్గనైజింగ్ కమిటీని చిరకాలం కొనసాగించాలనాని, రాష్ట్ర సభ్యులకు సమ్మతమైన రాష్ట్ర సమితి లేకుండా చేయాలని కాని సంకల్పం ఏ మాత్రం లేదని పశ్చిమ బెంగాల్ సభ్యులకు కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి హామీ ఇచ్చింది ఈ సమస్యపై గత వారం సమావేశంలో ఆమోదించిన తీర్మానాన్ని నేడు ప్రకటించారు.

పశ్చిమ బెంగాల్ రాష్ట్ర సమితిని పునరుద్ధరించాలని కోరుతూ డాక్టర్ జాదేన్ పేన్ ప్రతిపాదించిన తీర్మానం వీగిపోయిన మీదట అధికార పత్రాన్ని సమావేశం ఆమోదించినది

అరెస్టయిన రాష్ట్రసమితి సభ్యులు పలువురు ఇంకా జైళ్ళలోనే ఉన్నారనే విషయం దృష్ట్యా "తన విధానాలు పశ్చిమ బెంగాల్‌లో స్వతంత్రంగా అమలు జరిగేలా జాతీయసమితి చూడవలసిన అవసరత ఉన్నదని తీర్మానం పేర్కొంటున్నది. అరెస్టయిన వారందరు విడుదలయ్యే వరకు పశ్చిమ బెంగాల్ పార్టీ సమితిని పునరుద్ధరించే సమస్యపై నిర్ణయాన్ని జాతీయ సమితి వాయిదా వేసినది.

లడఖ్ మృతవీరుల సంస్కరణ

అమృతసర్, అక్టోబర్ 21 (పి టి ఐ)

లడఖ్ లో చైనీయులతోపోరాడుతూ అమరులైన పోలీసు సిబ్బందికి నేడు ఉదయం ఇక్కడ జోహార్లు అర్పించారు.

వీరస్వర్గస్థులంకరించిన మోదులసంస్కరణార్థం పోలీసదళాలు రెండు నిమిషాలు మౌనపాటనలను అధోముఖం చేసి నందన సమర్పణ చేశారు.

1959 సంవత్సరం అక్టోబరు21 నాడు చైనీస్ సాయుధ బలాలతో సంఘర్షణలో 10మంది పోలీసుబలగాలుమరణించారు

ఆకాశవాణి

గురువారం
24-10-1963

హైదరాబాద్ ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ 6-30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 భక్తిరంజని: (విజయవాడ నుండి రిలే) 6-55 సూక్తిముక్తావళి 7-00 తెలుగులో వార్తలు 7-15 ఈ మాసపుపాట 7-20 వందేమాతరం, హిందీ) 7-30 లలిత సంగీతం 7-45 ఎమ్ బాలమురళీకృష్ణ 8-00 ఆంగ్లంలో వార్తలు 8-15 విజయవాడ వలె 9-00 వాతావరణ మూచన, ప్రసార సమాప్తి.

మ: 12-30 కార్మికుల కార్యక్రమం 1-00 శ్రీలకు (ఉర్దూ) 1-30 సినీతారల వాద్యచిత్రం 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 హైదరాబాద్ బి వలె 2-10 ఉర్దూలో వార్తలు 2-20 హైదరాబాద్ బి వలె 2-30 ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానిక పత్రికటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 ప్రస్తుతాంశం 6-20 చహాల్ పహల్ ఉర్దూలో కార్యక్రమం 7-00 తెలుగులో వార్తలు 7-15 మరాఠీ లోకగీతం 7-30 హైదరాబాద్ బి వలె 7-45 రాగం, తానం పల్లవి (మద్రాస్ నుండి రిలే) 8-40 విరామ సంగీతం 8-45 హాస్యపు మహమ్మదీ 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-30 కవితా గోష్ఠి విజయవాడ నుండి రిలే 10-00 బాపూరావ్ ; ఖయాల్ 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 వాతావరణ మూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

హైదరాబాద్ బి

కడప

252.1 మీ 1190 కిలోసై)

విశాఖపట్నం

322.6 మీ 930 కిలోసై

హైదరాబాదు మాత్రమే

రత్నగిరి 49.42 మీ (6070 కిలోసై)

ఉ 6-30 హైదరాబాద్ ఎ వలె 7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై)

9-10 హైదరాబాద్ ఎ వలె 9-00 ప్రసార సమాప్తి.

42 02 మీ (7140 కిలోసై)

12-30 హైదరాబాద్ ఎ వలె 1-00 వేణువు : విలయివిద్వాంసుడు 1-30 హైదరాబాద్ ఎ వలె 2-00 వాతావరణ మూచన 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా: 6-00 హైదరాబాద్ ఎ వలె 6-20 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 బడుగుదేశాల పెన్నిధి 7-45 హైదరాబాద్ ఎ వలె 8-45 లలిత సంగీతం 8-55 హైదరాబాద్ ఎ వలె 9-25 విరామ సంగీతం 9-30 హైదరాబాద్ ఎ వలె 10-35 వాతావరణ మూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ 6-30 సుప్రభాతం 6-35 ప్రసార విశేషాలు 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 భక్తిరంజని 6-55 మాస్ముక్తావళి 7-00 తెలుగులో వార్తలు 7-15 చతురంగము 7-30 దేవి కీర్తనలు 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 దేశభక్తి గేయాలు 8-30 మధురమణి అయ్యర్ 9-00 ప్రసార సమాప్తి.

సా: 12-30 కార్మికుల కార్యక్రమం (హైదరాబాద్ నుండి రిలే) 1-00 ఎ. కె. సి. సటరాజన్ : శాస్త్రీయత 1-30 భారత దేశం-చైనా వాతావరణం 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ మూచన, ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానిక పత్రికటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 నేటి విశేషం 6-20 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 ప్రసంగం (హైదరాబాద్ నుండి రిలే) 7-45 రాగ, తానం పల్లవి (మద్రాస్ నుండి రిలే) 8-00 లలిత సంగీతము 9-00 ఆంగ్లంలో వార్తలు 9-25 లలిత సంగీతం 9-30 కవితాగోష్ఠి 10-00 సంగీత రూపకములు నుండి పాటలు 10-30 ఆంగ్లంలో వార్తలు 10-35 వాతావరణ మూచన, ప్రసారసమాప్తి జనగణమన.

మాస్కో ఒప్పందాన్ని విమర్శించేవారు ప్రపంచశాంతికే విరోధులు

సోవియెట్ రాయబారి బెనెదికోవ్ అభిభాషణ

పిలాని, (రాజస్థాన్) అక్టోబర్ 22

నిజమైన శాంతికాముకులు అణ్వస్త్ర పరీక్షల నిషేధ ఒప్పందాన్ని వ్యతిరేకించరని, ఈ ఒప్పందాన్ని వ్యతిరేకించేవారు మానవజాతి శత్రువులని ఇండియాలో సోవియెట్ రాయబారి శ్రీ బెనెడిక్టోవ్ నిన్న ఇక్కడ భారత సోవియెట్ సంఘం పిలాని శాఖకు ప్రారంభోత్సవం చేస్తూ విమర్శించారు నిజమైన శాంతి వారసులేవరూ ఈ ఒప్పందాన్ని తూలనాడరని ఆయన అన్నారు.

మానవజాతి పురోభివృద్ధికి శాంతి యుక్త సహజీవనం అత్యంత అవసరమని ఆయన అన్నారు

అంతరిక్షాన్ని విపణాల పరిష్కారానికి యుద్ధం మార్గం కాకూడదని యుద్ధ ద్వారా వివాదాలను పరిష్కరించుకోవలసిన అవసరం లేదనుకోవడం కేవలం మూర్ఖత్వమని ఆయన అన్నారు

మెదక్ జిల్లా హైవేస్ సిబ్బంది యూనియన్ సర్వసభ్య సమావేశం

మెదక్, అక్టోబర్ 22 (ఎ ఎస్ ఎస్)

మెదక్ జిల్లా హైవేస్ సిబ్బంది యూనియన్ సర్వసభ్య సమావేశం నిన్నటిదినం సంగారెడ్డిలో జరిగింది రామచంద్రపురం హైవే ఎల్ కె. కళ్ళ సిబ్బంది యూనియన్ అధ్యక్షులు కార్యదర్శి శ్రీ కె. నారాయణరెడ్డి ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

ఇటీవల సభ్యత్వం హైవేస్ సిబ్బంది వేతనముల స్కేళ్ళు ప్రకటించిందని హైదరాబాద్ శాఖ హైవేస్ సిబ్బంది యూనియన్ కార్యదర్శి శ్రీ యం శ్రీస్వామి చెప్పారు. పరిష్కరించిన ఈ వేతనముల స్థాయి చాలా గడ్డుగా వుంది. కాగా ఈ శాఖ సిబ్బందికి గొప్ప అన్యాయం జరిగింది హనుమంతరావు కమిటీ సిఫారసులు వెంటనే అమలు జరపాలని కార్మికులు ఆందోళన చేయాలని ఆయన చెప్పారు

సిబ్బంది తొలగింపులనుగురించి ప్రస్తావిస్తూ శ్రీ స్వామి యిలా అన్నారు: "ప్రభుత్వం వేలాది సంఖ్యలో కార్మికులను సరవిమండి తొలగించి ఆ పనులను కంట్రాక్టులకు స్వాధీనపరచింది.

అంతేగాక కార్మికులు విరహిందవలసిన పనులభారం కూడా ఎక్కువైంది. ఈ విధంగా కంట్రాక్టరులను నియమించే పద్ధతి, సోషలిస్టు సమాజసిద్ధాంతములకు పూర్తిగా విరుద్ధమైనది

శ్రీ యుతులు వి. ఎస్. వెంకటస్వామి ఈశ్వరయ్య ప్రభృతులు కూడా ఈసందర్భంలో ఉపన్యసించారు.

హనుమంతరావు కమిటీ సిఫారసులు వెంటనే అమలు జరుపాలని హైవేస్ సిబ్బంది తొలగింపును నిలిపివేయాలని కోరుతూ, అధ్యక్షులు శ్రీ కె నారాయణరెడ్డి, సర్వసభ్య సమావేశంలో ప్రతిపాదించిన తీర్మానములను ఆమోదించారు.

హైవేస్ సిబ్బంది సమావేశం అక్టోబర్ 31 వ తేదీనాడు జరుపాలని సర్వసభ్య సమావేశంలో నిర్ణయించారు.

సబ్జెక్టులవారీగా ఉపాధ్యాయుల జాబితాలు

రూపొందించాలని టీచర్ల యూనియన్ సూచన

హైదరాబాదు అక్టోబర్ 22 (ఎ ఎస్. ఎస్.)

విద్యా ప్రమాణాలను ఇంకా ఎక్కువ సమర్థవంతంగా చేయడానికి, పాఠశాల నిర్వహణ వ్యవస్థాపాలను తృప్తికరంగా నిర్వహించడానికి విలువైన ఆంధ్ర ప్రాంతంలో అమలులో ఉన్న మాదిరిగా ప్రధానోపాధ్యాయుల జాబితాను స్కూళ్ళలో పనిచేయు ఉపాధ్యాయుల జాబితాను సబ్జెక్టుల వారీగా తయారుచేయాలని హైదరాబాదు జిల్లా టీచర్స్ యూనియన్ కార్యవర్గం హైదరాబాదు జిల్లాపరిషత్తుకు విజ్ఞప్తి చేస్తూ గతవారంలో ఒక తీర్మానంచేసింది.

హైదరాబాదు జిల్లా టీచర్ల యూనియన్ కార్యవర్గ సమావేశంగతవారంలో చేవెళ్ళ సమితికి చెందిన శంకరంపల్లిలో శ్రీ పి రామయ్య అధ్యక్షతన జరిగింది.

ఉపాధ్యాయులకు ఇస్తున్న రూ 10లకు ఎ ను పెంచాలన్న ఒక సంకల్పాన్ని ఉద్యమం కూడా ప్రారంభమైనది చేవెళ్ళలో విద్యా నిలయిక గోష్ఠిని డిసెంబర్ లో రెండు రోజులపాటు నిర్వహించడానికి జిల్లా టీచర్ల యూనియన్ కార్యవర్గం నిశ్చయించింది దీని విద్యాపాలకు అయ్యే ఖర్చులను శంకరంపల్లి పర్తకులు భరిస్తారు. ఈ గోష్ఠిలో సమితి చెందిన ఉపాధ్యాయులందరు పాల్గొంటారు.

మారుమూల ప్రాంతాలలోని ఉపాధ్యాయులకు రూరల్ అలవెన్సును మంజూరుచేయాలన్న కోరికను టీచర్ల యూనియన్ కార్యవర్గం పునరుద్ఘాటించింది సిక్ లీవులో ఉన్న ఉపాధ్యాయునికి సెలవు కాలంలో అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులను అభ్యర్థించింది. జిల్లా పరిషత్తు అధికారులు ఉపాధ్యాయులనట్ల అవలంబిస్తున్న పొడుగు భూతి పై జరిగే సమావేశాన్ని తప్పక తలు తెలిపింది శ్రీయుతులు ఎన్ సుబ్రహ్మణ్యం కె. సంజీవరావు దొండేరావు సమావేశంలో ప్రసంగించారు.

ఆయుర్వేద కాలేజి నిమిత్తం సర్దార్ మహల్ భరీదుకు యోచన

హైదరాబాదు అక్టోబరు 21 ఎ.ఎస్ ఎ

ఆయుర్వేద కళాశాల కొరకు సర్దార్ మహల్ ను భరీదుచేయ సంకల్పించినట్లు రాష్ట్ర ప్రభుత్వం నగరమున్సిపల్ కార్పొరేషన్ అధికారులకు తెలియజేసినట్లు తెలుస్తున్నది. నిజాం నవాబుకు చెందిన సర్దార్ మహల్ ను మున్సిపల్ కార్పొరేషన్ స్వంత ఉపయోగానికి విరుదు నిజాం వద్ద కొన్నది కార్పొరేషన్ కన్ సంబంధించి వివిధ కార్యాలయాలను ఏర్పాటుచేయడానికి ప్రస్తుతం కార్పొరేషన్ అధీనంలో ఉన్నభవన చాలనందున అన్ని కార్యాలయాలకు గృహవసతి కల్పించడానికై సర్దార్ మహల్ ను భరీదు చేయడం జరిగింది

ఆయుర్వేద కళాశాలను ఇప్పుడున్న భవన (సర్దార్ మహల్) నుండి తరలించడానికై కళాశాలకు మూసీనదీ భవనాలు నిర్మించడానికి గత రెండేండ్లుగా జరిగిన కృషి ఫలితంగా బహుకష్టమీద స్థలాన్ని సేకరించడానికి వీలయింది

ప్రస్తుతం స్థలాన్ని కేటాయించి దానిలో భవన నిర్మాణం చేపట్టి ఎక్కువ సొమ్మును వెచ్చించలేదులు ఆయుర్వేద కళాశాలను సర్దార్ మహల్ లోకి తరలించుటకు ఉంచిన కాగుంటు దన్న నిర్ణయానికి ప్రభుత్వం వచ్చినట్లు తెలుస్తున్నది. సర్దార్ మహల్ ఆయుర్వేద విద్యార్థుల హాస్టల్‌కు సమీపంలో ఉన్నది.

పట్టపగలు స్కూటర్ చోరీ

హైదరాబాద్ అక్టోబర్ 21 ఎ ఎస్ ఎస్

సచివాలయం ఎదురుగా ఉన్న ఒక ఆఫీసుముందు ఉంచిన స్కూటర్‌ను నేడు పట్టపగలు ఎవరోదొంగిలించారు.

మాజీ పార్లమెంట్ సభ్యుడు శ్రీ వి ప్రసాదరావుకు చెందిన ఆ స్కూటర్ సచివాలయం ఎ పి టి 6208 సంఖ్యాపూర్వం 1 30 గంటలకు అది దొంగిలించబడినది ఆయన ఆఫీసు సచివాలయానికి దురుగా ఉన్న భవనంలో ఉన్నది. రోజు మాదిరిగానే నేడు స్కూటర్‌ను బయట ఉంచి ఆయన ఆఫీసు పనిచూచుకొని 1 30 గంటలకు వచ్చేసరికి అదిపోయింది. పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

తెదోని నూలుమిలు కార్మికుల నిరాహార దీక్ష

హైదరాబాద్ అక్టోబర్ 22 (ఎ ఎస్ ఎస్)

ఆదోని మాలుమిలు కార్మికులు శ్రీ కె. బ్రాహ్మ. శ్రీ దుర్గప్ప ఇద్దరు పాగిస్తున్న నిరాహార దీక్ష నిన్న 8వ రోజులో ప్రవేశించినట్లు ఇక్కడకు అందినసమాచారం ద్వారా తెలుస్తున్నది

కార్మిక సంఘ కోర్కెల పట్ల మిలు యజమానులు అనుసరిస్తున్న వైఖరికి నిరసనగా ఈ ఇద్దరు కార్మికులు నిరాహార దీక్ష పాగిస్తున్నారు.

పరోక్షంగా చైనాకు తోడ్పడడమే పాక్ ప్రభుత్వ ఆంతర్యం

భారతవిదేశాంగశాఖ కరపత్రంలో విశదీకరణ

న్యూఢిల్లీ, అక్టోబర్ 22 (పి టి ఐ)

పరిణామాలు ఎలా ఉన్నా చైనా సైనిక శక్తిని పటిష్ట చేయడమే, భారత దేశానికి ఆయుధ సరఫరా చేయడానికి పాకిస్తాన్ వ్యతిరేకించడంలోని ప్రధాన ఆశయమని సమాచారశాఖ ప్రచురించిన "కాశ్మీర్‌లో దురాక్రమణ" అనే కరపత్రంలో పేర్కొన్నారు విశాంగశాఖ తరపున ప్రచురించిన ఈ కరపత్రాన్ని నేడు విడుదల చేసారు

దూరదృష్టి లేని సమాదభరిత మైన విధానాన్ని పాకిస్తాన్ అనుసరించడానికి గల కారణమేమిటో చెప్పడం సులభ సాధ్యం కాదని ఈ కరపత్రంలో పేర్కొన్నారు. "అయితే పాకిస్తాన్ కూడా చైనా కంటె తక్కువదేమీ కాకపోవడమే దురాక్రమణదారు కాదని తెలుసుకుంటే, ఆ ఇరు దేశాల ఐక్యతకు కారణం కొంత వరకు ఊహించవచ్చు. భారత భూభాగంపై దురాక్రమణ జరిపి తిష్ట వేసుకు కూర్చోవడం వల్ల, ఆ ఇరు దేశాలు ఒకరిపట్ల ఎత్తుగడలు వేయడం ఒకే విధంగా భావించడం, సంపటితంగా నడిచేయడం అవసరం కాదు."

పాకిస్తాన్‌తో సమస్యల పరిష్కారానికి సమస్య పరిష్కారంలో ప్రతిపాదనకు కృషిచేయడంవల్ల చైనాకు నష్టం ఏమీ లేకపోగా నష్టపోవడాలు లాభాలు మేనని ఈ కరపత్రం పేర్కొన్నది

పాకిస్తాన్ తన దేశభద్రత మిస్తిరతలకు ప్రమాదం లేదని ఆశాపూరితమైన వైఖరి నవలంబించుకోవడానికి ఉత్తర సరిహద్దులపై చైనాతో ఇటీవల ఒప్పందం కుదుర్చుకోవడమే ఎక్కువ దోహదకారి అయినదని కాని సైనిక కూటములు కాని ఇండియా పాలిటు కాని అంతగా దోహదకారి కాలేదని ఈ కరపత్రంలో పేర్కొన్నారు

భారత దేశంకంటే నిశ్చితరాజ్యాలు మండి అధికంగా సైనికరంగం పొందుతూ కూడా పాకిస్తాన్ ఆర్థికరంగంలో అభివృద్ధి సాధించలేకపోయినది

పాకిస్తాన్ ఏర్పడిన నేడు వారాలోపల్లో పాక్ సైనికుల మదతుతో తొలవారు కాశ్మీర్ పై ఎలా దాడి జరిపినది భారత సేనల రక్షణ కార్యక్రమం మొదలైన పాటిని ఈ కరపత్రంలో వివరించారు

ఇండియా ఫిర్యాదు పురస్కరించుకొని ఇరుదేశాలకూ ఐక్యరాజ్య సమితి కమిషన్ మన పిన విషయాన్ని జమ్మూ కాశ్మీర్ నుండి పాకిస్తాన్ తన సేనలను ఉపసంహరించుకోకుండా జనవాక్య సేకరణ విషయాన్ని పరిశీలించడానికి కమిషన్ సూచించిన విషయాన్ని ఈ కరపత్రంలో పేర్కొన్నారు. కాని పాకిస్తాన్ తన సేనలను ఉపసంహరించుకోకుండా ఉండడానికి విలువైన సాకులు చూపించినదని.

గత సంవత్సరాంతంలో అరంభమై ఈ సంవత్సరాంతంలో ముగిసిన భారత పాకిస్తాన్ ప్రతినిధుల చర్చలలో పాక్ చూపించిన అబద్ధాలకి వైఖరిని ఈ కరపత్రంలో వివరించారు.

కాశ్మీర్ ప్రజలగురించే విజంగా వారు బాధపడి ఉన్నపక్షంలో నీటి సరఫరా, కమ్యూనికేషన్ లోకంటే భూభాగాన్ని ఇస్తే చాలని వారు కాదు.

స్వేచ్ఛా స్వాతంత్ర్యానికి నిరాకరించిన దేశాన్ని కాశ్మీర్ ప్రజలు భూభాగం ఉన్నదని ప్రసంచం నమ్మాలడం పరిశీలనీయమని ఈ కరపత్రంలో పేర్కొన్నారు

కాశ్మీర్ తరితర అపరిష్కృత సమస్యలను సరైనమైన రీతిలో పరిష్కరించుకోవడానికి పాకిస్తాన్ నిరాకరించడమే సమస్య పరిష్కారంలో ప్రతిపాదనకు కారణమని ఈ కరపత్రంలో పేర్కొన్నారు

భారత వ్యతిరేక ప్రచారం పాక్ పాలకులు తమ అశయాలు నెరవేర్చుకోవడానికి విశ్వసిస్తున్నట్టుకనిపిస్తున్నది

ఏలూరు ప్రెస్‌వర్కర్స్ యూనియన్ సమావేశం

ఏలూరు అక్టోబర్ 22

ఏలూరు జాతీయ ప్రెస్‌వర్కర్స్ యూనియన్ మాజీ కార్యదర్శి పమువు లోకేశ్వరరావు జ్ఞాపకార్థం ఏలూరులో నిర్మించిన సదర్శన్ విద్యార్థి నివాసగృహ భవనం యూనియన్ అధ్యక్షులు శ్రీ జి. విశ్వాస్వామి అధ్యక్షత వహించారు.

యూనియన్ కార్యదర్శి శ్రీ బయ్యాల రంగారావు ఐ ఎన్ టి యు సి ఏలూరు జిల్లా కార్యదర్శి శ్రీ దుగ్గిరాల సూర్యప్రకాశరావు శ్రీ కోలేశ్వరరావును గురించి మాట్లాడారు. (స్వ. వి)

ప్రతిపక్షాలు, కాంగ్రెసు తిరుగుబాటుదారులపై కైరాన్ ఆరోపణలు

పండిగోడ్, అక్టోబర్ 21 పి టి ఐ

తమను అధికారంలోనుండి తొలగించడానికి ప్రతిపక్ష నాయకులు కాంగ్రెసు తిరుగుబాటుదారులు ఏకమై కుట్రపన్నినట్లు జాతీ ముఖ్యమంత్రి శ్రీ ప్రతాప్ సింగ్ కైరాన్ నేడు ఆరోపించారు.

విలేకరుల ప్రశ్నకు సమాధానమిస్తున్న కైరాన్ తనకు వ్యతిరేకంగా వచ్చిన ఆరోపణలపై వ్యాఖ్యానించడం జరుగుతుండగా తాను రాజీనామా ఇవ్వాలని కోరడం అర్థరహితమన్నారు

వారు వ్యక్తిగతంగా ఆరోపణలు తెచ్చినా ప్రతిపక్ష నాయకులు కాంగ్రెసు తిరుగుబాటు దారులు ఇద్దరోళ్ళకేసని కైరాన్ అన్నారు "వారు ఒకే విధంగా ఆలోచిస్తారు కలిసి తింటారు కలిసి ఉంటారు. కలిసి వారు వ్యక్తిగతంగా పుకార్లు ప్రచారం చేస్తారు" అని అన్నారు.

వారు ఉద్యమాన చెప్పినదంతా కేవలం వ్యక్తిగతమైనవి ఉన్నాయి. అయితే రాజీనామా గురించి నిర్ణయించవలసిన వ్యక్తి మూర్తులు ప్రజలే అనిఅయన అన్నారు.

రైతులకు తక్కావీ ఋణాల మంజూరు

రాయదుర్గం అక్టోబర్ 21

ధరలనిలిపివేసిన పెట్టి ఆయకట్టు క్రింద నున్న కలుగోరు గ్రామంలో అభివృద్ధికాని భూములను పేద్యములేయుటకై రైతులకు పదివేలరూపాయలు తక్కావీ అప్పులు ఈ వారంలో రాయదుర్గం తహసీలుదారు బి. సుబ్రమణ్యం గారు బట్వాడా చేయుచు ప్రారంభోత్సవం వ్యవసాయదారుడు 63 అంత్యము లోపల సన్నకారు మైన పట్టాలను పండించుకుని రైతులకు కలిగింది.

గుజరాత్‌కు పెట్రో కెమికల్స్ పరిశ్రమ

అహమదాబాద్, అక్టోబర్ 21 పి టి ఐ.

కోయలీ దుమురుకుండి కర్మాగారంలో పాటు 75 కోట్ల రూపాయలవ్యయంతో పెట్రో కెమికల్స్ పరిశ్రమ కూడా గుజరాత్‌లోనే నెలకొల్పుతున్నట్టు కేంద్ర గనులు ఇంధనశాఖ కేంద్ర మంత్రి శ్రీ, ఎ.వి అలగేశన్ పేడిక్కడ వెల్లడించారు

వచ్చేనెల 3న రాష్ట్ర గ్రంథాలయ సంఘ సమావేశం

ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం సర్వసభ్య, పాలకవర్గ సమావేశం వచ్చేనెల 3వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు పరిషత్తులో (విజయవాడ) లో శ్రీ సర్వోత్తమ భవనమందు జరుగుతుందని కార్యదర్శి శ్రీ పాతూరి నాగభూషణం తెలి

రాష్ట్రంలో గ్రామగ్రామాన జాతీయసమైక్యతాదినోత్సవం

రాజమండ్రి

రాజమండ్రి పట్టణ ప్రజారక్షణసంఘ ఆధ్వర్యములో, నిన్న పాయంత్రము, పురపాలకసంఘ భవనంలో - పురపాలనాధ్యక్షులు శ్రీ నిడదవోలు వెంకటనరసింహం అధ్యక్షతను, జాతీయ సమైక్యతాదినోత్సవం సందర్భంలో పౌరసభ జరిగింది.

ప్రసంగాల అనంతరం జాతీయసమైక్యతను పటిష్ఠంగా కాపాడుతూ కుల మత వర్ణ రాజకీయపార్టీల విభేదాలతో నిమిత్తం లేకుండా దేశరక్షణకు ఎట్టి త్యాగానైనా చేయుటకుసిద్ధంయున్నామని ప్రకటించిన ప్రతిజ్ఞ పత్రమును సభాధ్యక్షులు చదువగా సభలోపున్న వారందరూ ఉచ్చరించి శపథము తీసుకున్నారు.

సభాధ్యక్షులు శ్రీ నిడదవోలు వెంకటనరసింహం గత సం. రం. అక్టోబరు 20వ తేదీని హఠాత్తుగా భారతభూభాగంలోకి చొరబడి ఎత్తున దాడిచేసికొన్నుంచ్చి చైనా దురాక్రమణ జరిపిన ఫలితంగా, దేశానికి ముంచుకొచ్చిన ప్రమాదం, దేశప్రజల ఏకోన్ముఖుల దేశరక్షణ కంకణబద్ధులనుచేసిందన్నారు. అందుచేత యీ సం. రం. అక్టోబరు 20వ జాతి సమైక్యతాదినంగా పరిగణించబడిందన్నారు.

శాసన సభ్యుడు శ్రీ పోతులనీలకంఠద్రరావు ప్రసంగిస్తూ-జాతిసైక్యత-దురాక్రమణ నెదుర్కొని తిరగగొట్టడంలో సమముఖంగా కలసికట్టుగా వ్యవహరించవలసిన అగత్యం యిపుడు స్పష్టంగా కన్పిస్తున్నాయన్నారు. దేశంయొక్క జాతియొక్క ఏకోన్ముఖతనూ-పటిష్టమైన కట్టుబాటును ప్రస్తుతిస్తూ శపథం తీసుకోవలసిన అవసర పరిస్థితి అని పేర్కొన్నారు. కుల-మత-వర్గ-పక్షవర్గ వివక్షతల విస్మరించి కృషి చేయవలసిన ఆవశ్యకతయనుని ఆక్రోశించారు.

ఆచార్య ఎన్. ఆర్. మళానీ (రాజ్యసభ సభ్యులు) తాము 1988లో గాంధీజీ హరిజన యాత్రలో పాల్గొంటూ తొలిపాదాలు ఆంధ్రకు వచ్చియున్నామన్నారు.

నవ భారతచరిత్రలోప్రస్థానాంతరములతో లిఖింపబడవలసిన తేదీలు రెండు అని స్వాతంత్ర్యం ప్రకటించిన ఆగస్టు 15 ప్రజాస్వామ్య ప్రకటన తేది జనవరి 26 కాగా యిప్పుడు అక్టోబర్ 20 కూడా వాటితో చెప్పవలసి వుంటు దన్నారు. 1962 అక్టోబర్ 20వ తలపని తలంపుగా జ్ఞప్తిగా దాడిచేసిపెట్టిన సవాలకోట దేశ ఆపకుక్కు-హిమాలయ పర్వత శ్రేణులలో మన దేశ రక్షణ వ్యవస్థకు కన్న ప్రమాదకర ప్రదేశాలున్నాయో మనకు కళ్ళుతెరపించి చూపింది. చైనా శ మన్నారు. చైనాకు కావలసింది, మనతో పోగాదు ఎవరితోనాయుద్ధంచేయుటకు ఎవరినీ అయించడం గాదని- అని యాంగ్కూ ఆఫీకాకూ. లాటిన్ అమెరికా దేశాలకూ హాయకత్వం కావాలని అట్టి హాయకత్వానికి ఎప్పటికైనా మన దేశం అడ్డురాగలదనే భ్రమతో మనను దెబ్బకొట్టడంమూలంగా మిగతా చిన్న దేశాలు అదరించి బెదరించి అట్టి హాయకత్వం స్వాహా చేసుకోవాలనీ యీ తలతిరుగుడు ఎత్తుందన్నారు. ఈర్ష్య-మాత్సర్య ఫలితమే యీ చైనా దాడి అని హెచ్చరించారు. తిరిగి దాణమై ఉత్తర పరిస్థితి విషయానికి జాగ్రత్తగా వున్న భారతజాతి మేల్కొన్నదనీ. 1962 అక్టోబర్, 20 మాదిరి పరిస్థితి తిరిగిది ఎప్పుడూ పునరావృత్తంగాకుండా పదిలపరచుకోవడమేగాక-పవిత్ర హిమాలయము లను సైనిక నిలయాలుగా కేంద్రీకరించి పరిరక్షణ చేయుటకు అవశ్యకం కల్గిస్తున్నారు. అక్కడుండే సైనిక యోధులకు కావలసిన ఆయుధాలనంపేకూడా జాతి అంతా వారి అండదండన్నదనే ధీకత బలంవారి కివ్వాలన్నారు. మనం వారికివాళ్ళుగావుంటే మన సైనికులూ పరిగిపందలుగానే వుంటారన్నారు. ఈ దుచేత ప్రజలు ధైర్యంతో అన్ని రంగాలలో ముందంజవేసి కృషిచేస్తూ నిచి భారతీయుడుగా మంచి అంధ్రుడుగా పురోగమించాలన్నారు.

శ్రీ క్రోవ్విడి లింగరాజు ప్రసంగిస్తూ 1930లో గాంధీజీ కలిగించిన ప్రజా చైతన్యమువంటి-ఉద్రేకవంతమైన చైతన్యము, చైనా మితదోపాంపల్ల వెల్లివిరిసిందనీ. ఆ ప్రజా చైతన్యమునూ ఉద్రేకమునూ సరియైన పథంలో జాతియావసరాలకు అనువుగా వినియోగించుకోవాలన్నారు.

సభా భవనంలో శ్రీ పురుషులు అసదికారులలో అన్ని రాజకీయ పక్షాల వారూ పాలొని శపథం తీసుకొన్నారు అట్లున్న వారిలో నగరపాలక ఉపాధ్యక్షులు శ్రీ జాలాకిదాస్, కమ్యూనిస్టు నాయకుడు శ్రీ కట్టూరిప్రభాకరచౌదరి ప్రభృతులున్నారు.

యెల్లారెడ్డి

ఉదయం 9 గంటలకు జిల్లా పరిషత్తు యెల్లారెడ్డి ఉన్నత పాఠశాల శ్రీ ఎమ్. విశ్వేశ్వరరావు అధ్యక్షతన జాతీయ సమైక్యతా దినోత్సవం జరుపబడినది. శ్రీ కేశవరెడ్డి సమితి ప్రెసిడెంట్ శ్రీ యస్. శ్యామ్‌లాల్ కపూర్ ఐ.డి.ఓ., శ్రీ రాంచంద్రారెడ్డి కాం గెస్ కార్యకర్తలు ప్రభుత్వ ఉద్యోగులు ఉపాధ్యాయులు, ముస్లిం వారు పాల్గొన్నారు అన్ని ప్రభుత్వ కార్యాలయాలలోను పాఠశాలలలోను జాతీయ సందేశము జరుపబడినది.

ఏలూరు

ఏలూరు పట్టణ కాంగ్రెసు కార్యాలయంలో శ్రీ మాలేకృష్ణారావు అధ్యక్షతన. కాంగ్రెసు కార్యకర్తలు జాతీయ సమైక్యతాదినం జరుపబడినది.

శ్రీ మాలేకృష్ణారావు మాట్లాడుతూ ఎన్నో త్యాగాలుచేసి సముపార్జించిన మన స్వాతంత్ర్యాన్ని నిలుపుకొనుటకై చైనా ముక్కుదులుమ తుదముట్టించి మన మనుగడ ప్రతిజ్ఞ తీసుకుంటామని నుడివిరి.

కార్యదర్శి శ్రీ కాడి గురుమూర్తి తీర్మానం చదివిన తరువాత కార్యకర్తలందరూ పక్షకంతో ప్రతిజ్ఞ పూనినారు.

ఏలూరు మునిసిపల్ హైయర్ సెకండరీ స్కూలులోను, శ్రీమతి తుదర సుబ్బమ్మదేవి మునిసిపల్ హైస్కూలులోను, గాంధీనగరం మునిసిపల్ మిడిల్ స్కూలులోను జాతి జాతి ప్రభాపోపాధ్యాయులు శ్రీ కాండూరి రంగారావారి, శ్రీ ఎ. శంకరరావు శ్రీ పి. శ్రీరామమూర్తి అధ్యక్షతను జాతీయసమైక్యతా దినం జరుపబడింది పిల్లలు, ఉపాధ్యాయులు సమైక్యతా ప్రతిజ్ఞ స్వీకరించారు

బాదేపల్లి

సాయంత్రము 5 గంటలకు మున్సిపల్ ఆవరణలో బ్లాక్ ప్రెసిడెంట్ లక్ష్మీపర్సింహారెడ్డి ఆధ్వర్యమున ప్రతిజ్ఞా సమావేశం జరిగింది.

మున్సిపల్ అధ్యక్షులు శ్రీవిశ్వనాథం కావనప్పుడు శ్రీ, కొత్తకేశవులు శ్రీ పర్సింహారెడ్డి ప్రతిజ్ఞా పత్రాన్ని సముఖులకు, ప్రజలకు చదివి వినిపించిన బ్లాక్ విడి ఓ. శ్రీ వెంకటరెడ్డి శ్రమువుల దురాక్రమణ గురించి వివరించారు.

భద్రాచలం

స్థానిక రెవెన్యూశాఖవారు, స్థానిక కాంగ్రెసు కార్యకర్తల ఆధ్వర్యాన జాతీయ సమైక్యత దినం జరుపబడెను.

చివరి రోజున స్థానిక ప్రభుత్వోన్నత పాఠశాలలో పాఠశాలలో జరుపబడెను, నిజకు జిల్లా సబ్‌కలెక్టర్ శ్రీ డి. గోవిందరాజులు వారుడు అధ్యక్షత వహించారు.

యీ వారంలో పేలాది మంది ప్రమాణ పత్రాలమీద సంతకాలుచేసారు యువజన కాంగ్రెసు కార్యకర్తలు సంతకాల సేకరణము నడిపేరు.

పహరంగసభ ప్రమాణ స్వీకారంతో ప్రారంభమయింది. శ్రీ గోవిందరాజులు వారుడు ప్రమాణ స్వీకారాన్ని జరిపారు అయిన తన అధ్యక్షోపన్యాసంలో జాతీయ సమైక్యతను పెంపొందించవలసిందిగా కోరారు. ప్రస్తుత పరిస్థితులలో దేశం యొక్క పిలుపు గురించి అంతా సిద్ధంగా ఉండాలని కోరారు.

జిల్లా రక్షణ కమిటీ సభ్యులు శ్రీ టి. జి. యస్. సుందరరావు మాట్లాడుతూ చైనా దాడి పరిస్థితులను విశదీకరించారు. చైనాకు పనిముపనుము కైనా ఎదుర్కొనడానికి దేశానికి అండదండగా యుండవలసిందిగా కోరారు

ఉదయం విద్యార్థి విద్యార్థినులు, అనేక చోట్ల పతాకోత్సవం అయిన తరువాత పురవీధుల వెంట ఊరేగింపుతో నడచారు. తరువాత పాయంత్రం చుట్టుప్రక్కల గ్రామాల నుండి వచ్చిన ప్రజలతో కలసి, యువజన కాంగ్రెసు ఆధ్వర్యాన పెద్ద ఎత్తున ఊరేగింపు జరిగింది. కొయ ప్రజానీకం కూడా ఊరేగింపులో పాల్గొన్నది.

శ్రీ రామా అసిస్టెంట్ సర్జన్ డ్రమెటిక్ అసోసియేషన్ వారు ఒక నాటికను ప్రదర్శించారు. ఇదివర్లను కూడా ఒక్క నాటికను వృత్యమును ప్రదర్శించారు.

బహిరంగసభలో యం. ఆర్. కె. చౌదరి పై. వి. శివశాస్త్రి వి. వెంకటేశ్వరరావులు మాట్లాడారు. అనేక జిల్లాల నుండి వక్తలు వచ్చారు, స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, సౌకర్యాలు కల్పించారు.

స్థానిక ఆర్. డి. ఓ, జి వెంకటరెడ్డి, ఈ ప్రాంతపు బ్లాకు డెవలప్ మెంటు ఆఫీసర్లంతా పాల్గొన్నారు,

శ్రీ వి. నారాయణ. ఎస్. ఇ. ఓ. వందనసమర్పణతో సభముగిసింది.

కామారెడ్డి

స్థానిక జిల్లాపరిషద్ హైస్కూల్లో 20వ తేదీ ఉదయం జాతీయ సమైక్యతా దినోత్సవ సందర్భంగా స్కూలు ఆవరణలో జాతీయ పతాకం ఆవిష్కరించబడింది సభకు ఆవిష్కరణోత్సవ సభకు శ్రీ దేమె రాజశేఖర్ రెడ్డి (సమితి అధ్యక్షులు) అధ్యక్షత వహించారు ఆర్. డి. ఓ. శ్రీ పి. వి. లక్ష్మణ్ రావు ఈరోజు ప్రాధాన్యతను, ఆవశ్యకతను గురించి సభికులకు తెలియజేసారు. తర్వాత వచ్చిన సభికులందరికీ జాతీయ సమైక్యతా శపథమును చేయించారు.

సాయంకాలం స్కూలు ఆవరణలో బహిరంగ సభ ఏర్పాటు చేయబడినది. దినికి శ్రీ లక్ష్మణ్ రావు (ఆర్ డి ఓ) అధ్యక్షత వహించారు ఈ సందర్భంలో శ్రీ కె. రంగారెడ్డి (నగరాధ్యక్షులు) శ్రీ నర్సింగరావు మున్సిఫ్ కిజిస్ట్రేటు శ్రీ దేమరాజ్ రెడ్డి, శ్రీ విఠల్ రెడ్డి (వకీలు) శ్రీ

చండీగఢ్‌లో ప్రధానికి పౌరుల ఘనస్వాగతం

చండీగఢ్, అక్టోబర్ 22 (పి టి ఐ.)

ప్రధాని నెహ్రూ నేడు పాయంకాలం బంగళా నుండి హెలికాప్టర్‌లో ఇక్కడికి తేరగానే చండీగఢ్ పౌరులు ఆయనకు ఘనస్వాగత మిచ్చారు.

ప్రధాని, ఇక్కడికి వచ్చిన వెంటనే కారులో రాజభవన్‌కువెళ్ళారు. ప్రధాని నెహ్రూ రాజభవన్‌కు వెళుతున్న సమయంలో దారిలో కారులు తిరిగివెచి ఉన్న పెద్దలు పిల్లలు, మహిళలు, హర్షధ్వానాలుచేశారు.

రేపు ఆయన పంజాబ్ విశ్వవిద్యాలయం గ్రంథాలయాన్ని ఆవిష్కరించి, పింజోర్ లోని హిందుస్థాన్ మెషిన్ టూల్స్ ఫ్యాక్టరీకి ప్రారంభోత్సవం చేశారు.

ముగ్గురు భారతీయ బధిర బాలురకు బహుమతులు

న్యూఢిల్లీ, అక్టోబర్ 22 (పి.టి.ఐ)

బధిరుల కామన్వెల్త్ సంఘంవారు లండన్‌లో ఏర్పాటుచేసిన బాలల చిత్రాల ప్రదర్శనంలో నల్గురు భారతీయ బాలలకు బహుమతులు లభించాయి.

బాలాయణరావు (వకీలు) శ్రీ కొండలరావు (ప్రధానోపాధ్యాయులు) శ్రీ పి కృష్ణారావు (చేనేత ప్రెయింగ్ స్కూలు-ప్రిన్సిపాలు) ఉపన్యసించారు. శ్రీ పాదత్ అలి గ్రామస్థాయి చైనా దురాక్రమణమునుగురించి, పాడిన గేయములను సభికులకు వినిపించారు. తర్వాత గత సంవత్సరపు పరిపాడు-యుద్ధంలో అమరులు గోల్పోయిన వీరుల ఆత్మశాంతికై ఒక నిముషం సభికులందరూ గౌరవమౌనధారణం లేచినిలబడి మౌనం వహించారు.

శ్రీ అస్లాన్ (బిడిట) గారి వందన సమర్పణతో సభ ముగిసింది.

ఈ సందర్భంలో ఫిలింషో గూడా ప్రదర్శించబడింది.

నిర్మల్

నిర్మల్ హైయ్యర్ సెకండరీస్కూల్ ఆవరణలో ఉదయం 9 గంటలకు శ్రీ సుదర్శనరావ్ దేశపాండె అధ్యక్షతన జాతీయ సమైక్యతా దినోత్సవము అత్యంత ఉత్సాహంతో జరుపబడినది పట్టణమందలి అధికార అనధికార ప్రముఖులు విద్యార్థులు అనేకులు సభలో పాల్గొన్నారు సమావేశమును నిర్మల్ పట్టణమునిసిపాలిటీవారు నిర్వహించారు జండావందనము తర్వాత జాతీయ సమైక్యతా దీక్షను ఉరూలో శ్రీ యం. వరసింహారావు తెలుగులో శ్రీ వరసింహారావు హైయ్యర్ సెకండరీస్కూల్ ఉపాధ్యాయులు చదివి అందరికీ ప్రమాణము చేయించిరి.

నందికొట్కూరు

జాతీయ సమైక్యతా, సైనికవిద్యార్థి దళాల వార్షికోత్సవమును పాటించి నందికొట్కూరు గాంధీ మెమోరియల్ మున్సిపల్ స్కూల్లో 50 యస్. సి. సి; 80 ఎ. సి. సి మరియు 50 స్కౌట్సు ఈ మూడు దళముల క్యాడెట్సు పావలే బారు ఐపిఓ అహమ్మద్, శ్రీ సుబి విమల (యస్. సి. సి కమాండరు), టి. వి. నాగిరెడ్డి (ఏ. సి. సి కమాండరు) పర్యవేక్షణలో ఉదయం 8-30 గంటలకు విన్యాసమును జరిపారు.

విన్యాసమునకు స్థానిక డి డి ఓ, శ్రీ రాంమోహనశాస్త్రి అధ్యక్షత వహించి ఈ దినోత్సవ ప్రాముఖ్యతను వివరించి దేశ ప్రతిజ్ఞను చదివి వినిపించిరి క్యాడెట్ [illegible] ప్రమాణపత్రములో సం[illegible] చారు.

[illegible] పాలేరు బ్లాకు [illegible] కెక్టర్ అనదులు [illegible] కరోత్సవానికి హారంభోత్సవం [illegible] ఈ సందర్భంలో జరిగిన బహిరంగ సభలో శ్రీ ఎలంపల్లి రాంచంద్రయ్య శ్రీ కిషోర్ శ్రీ భుజంగరెడ్డి శ్రీమతి పద్మావతి జాతీయ సమైక్యత ప్రాధాన్యం గురించి ప్రసంగించారు.

తరువాత కలెక్టరు మాట్లాడుతూ, ప్రస్తుత సమయంలో ప్రజలందరు ప్రభుత్వాన్ని బలపర్చాలనీ గ్రామీణ ప్రజల సేవా దళాలలో యువకులు చేరాలనీ ఉద్బోధించారు. బివియల్ నర్సింహారావు వందన సమర్పణలో సభ ముగిసింది.

గోకినేపల్లి

పాలేరుబ్లాకు గోకినేపల్లి గ్రామంలో పంచాయతీ ప్రెసిడెంటు మల్యాల పద్మయ్య అధ్యక్షతన జాతీయ సమైక్యతా దినోత్సవం జరిగింది. బ్లాకు ప్రెసిడెంటు, రావులపాటి సత్యనారాయణ ప్రారంభోత్సవం జరుపుతూ, జాతీయ సమైక్యత ఆవశ్యకతను వివరించారు. శ్రీయుతులు మల్యాల వెంకట్రామయ్య, రావులపాటి రీతారాంరావు, కంకిపాటి జగన్మోహన్ రావు నాగా వెంకటకోటయ్య, డాక్టర్ గోపాల్ రావు, వెటర్నరీ డాక్టర్ చారూ లక్ష్మయ్య, రావెళ్ళ వెంకట్రామయ్య, లింగయ్య ప్రభృతులు కూడా పసంగించారు.

రావెళ్ళ వెంకట్రామారావు కావ్యగానం చేశారు.

వాణిజ్య భూమి

బొంబాయి నూనె గింజల మార్కెట్‌లో మందకొడితనం

మద్రాస్ స్టాక్ ఎక్స్ఛేంజి

నేడు మద్రాస్ స్టాక్ ఎక్స్ఛేంజిలో వ్యాపారం ఊర్ధ్వగమనంగా సాగింది,

వాయిదా పేటలో ముగింపు ధరలు:- దక్కన్ సుగర్స్ 11-55, బూమ్ కెమిక్స్ 2-68, కొచ్చిన్ సులఫార్స్ 6-15 కర్నాటకిడెడ్ శాఖ 21-15, జాక్టర్ లాసిన్ వ్యాలీ 4-56, పెరియార్ సుల 3-55 లక్ష్మి 136-00 మదురా 88-33 సౌత్ ఇండియా విస్కోస్ 135-50, తిరుపాన్కూర్ రేయాన్స్ 27-25, అల్యూమినియమ్ ఇండస్ట్రీస్ 18-00 అశోక్ లిల్యాండ్స్ 7-50 వాల్టియాసిమెంట్స్ 12 70, ఇండియా సిమెంట్స్ 5-78 మెట్టూరు కెమికల్స్ 13-05

నగదు జాబితా:- గవర్నమెంట్ ఆఫ్ ఇండియా రుణాలు 4 1/2 శాతం (1985) 100-00 4 1/2 శాతం 1983) 100-00, గవర్నమెంట్ ఆఫ్ మద్రాసు రుణాలు 41/2 శాతం 1970) 98-60, 4 1/2 (1972) 98-55, 4 1/2 శాతం (1974 98-75.

బ్యాంకులు :- ఇండియన్ బ్యాంకు 155-00, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు 147-75, పంజాబ్ నేషనల్ బ్యాంకు 19-00

సుగర్స్:- ఆంధ్ర 17-36 శాపేర 110-50, ఇండి 87-60 కె. సి. పి 28-90, వైసూరు 46-75.

రబ్బరు:- కైలాస్ 6-25, మలంకరా 15-02 రాజగిరి 18-60, వైకుంఠం 29-45

టి:- దేవహాలా 24-60, హైలాండ్ బూరియా 12-15. హైల్యాండ్ 15-20 వాన్ మఖ్ 23-80, పార్క్ సైడ్ 26-75, పేర్ మేడ్ 20-90, యునైటెడ్ నీలగిరి 23-87.

టి. కాఫీ:- చెర్రాఫీక్ 4-58, కొటగిరి 5-40, హాట్‌పాట్ 2-58

కాఫీ:- కాఫీల్యాండ్స్ 14-87, రాజేంద్ర 11-30.

కెమికల్స్:- కెంగుకూరు పులెస్ 226-80, బకింగ్ హామ్స్ 268-00, కోయంబత్తూరు కాటన్ 165-00, కోయంబత్తూరు వయొనీస్ 258-50, ధనలక్ష్మి 209-00 మెట్టూరు 282-00, ప్రిమియర్ 281-00, రాజలక్ష్మి 92-00, వసంత 270-00, వెంకటేశ్వర 150-00.

సిమెంట్స్:-ఎరిస్సా 16-87.

కెమికల్స్:-ప్యాక్స్ 6-10, తిరువాన్కూరు కెమికల్స్ 16-90.

ట్రాన్స్‌పోర్ట్స్-స్టాండర్డ్ మోటార్స్ 11-15, ట్యూబ్ ఇన్వెస్ట్ మెంట్స్ 213-00.

ఇతరములు:-విస్సి 291-40, శాస్త్రా కెండమ్ 188-60, మద్రాస్ రబ్బరు 15-00, ప్యారిస్ కర్పెట్సరి 8-48 క్యాలిస్ ఇండియా 129-00, టెక్స్ టూల్స్ 155.00. గ్రాన్ సైడ్ బూయరిసి 33-87, వెస్టర్న్ ఇండియా ప్లయిపుడ్స్ 194-50.

బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజి

నేటి ముగింపుధరలు;- శాశా అర్థిపరి 147-00, ఇండియన్ ఐరన్ 24-64 లోంబేడ్ యిండిగ 64-09 సెంటల్ ఇండియా 122-50, సెంచరీ 619-00, ఇండియా యునైటెడ్ అరిసరి 22-80 ఇండియా యునైటెడ్ డిస్టిల్ 2-80 కోహినూర్ 329-50 స్టాండర్డు 860-00, స్వదేశీ 255.50, ఎస్.సి 157-50. టేలా పూర్స్ 217-00 లోంబేడ్యా(వాతది)64-80,బొంబాయి పెట్రోలు 8-04, ఇండియన్ కాపర్ 8,66, టేమన్ రేయాన్స్ 390-00, హింద్ మోటార్స్ 18-88, ప్రిమియర్ [illegible] మొబైల్స్ 110-00 ప్రిమియర్ 5,166-00, సెంచరీయా13-92

[illegible] కెమికల్స్ 17-64 [illegible] మోటర్స్ 290-00, వోల్టాస్ 267-50, ముకుంద ఐరన్ 18-76 అటాస్ 220-00. [illegible] 58-60, ఎరిస్సా సిమెంట్స్ 15-16 శివరాజ్ పూర్ 23-52, [illegible] 67-50. [illegible] 161-00 విమ్‌కో 258-00.

సెక్యూరిటీస్ ముగింపుధరలు:- 8 శాతం (1966) 65-60. మిగిలినవి బాటి ప్రారంభధరలతోనే ముగిసాయి.

కలకత్తాస్టాక్ ఎక్స్ఛేంజి

నేటి ముగింపుధరలు:-

కియరు సెక్యూరిటీలు:-

బిరా 32-50; డన్‌లప్ రబ్బరు 87-06 టేలరామ్ ఇండియన్ 26-62, ఇండియన్ అల్యూమినియమ్ 37-94,హింద్ మోటార్ [illegible] 3-69, [illegible] 18-19 [illegible] రబ్బరు 36- [illegible] 3-69, [illegible] 12 [illegible] 18-19 [illegible] రబ్బరు 15 [illegible] బాటా ఇండియన్ 18-75 [illegible] సెక్యూరిటీలు:- 3 శాతం రుణాలు (1966) 66-10, 4 శాతం రుణాలు (1969 99-50 4 శాతం పశ్చిమ బెంగాల్ 1968,98-75

కాటన్స్:- భారత్ కామర్స్ 24-25 బొంబాయి 25-25, కాన్పూర్ 7-56 దవ్ కార్ 29-75, ఎలిన్ 22-91,జయశ్రీ 16-60, మ్యాన్‌విక్టోరియా 2-50

బొగ్గు:- భారత్ 3-63 సిలెక్టెడ్ పత్ గ్రామ్ 116-00, బర్డ్‌వడ్ 165-00 కైస్ 9-19 డెల్టా 171-00,కపిలసరా 144-00 కెల్విన్ 197-00: మ్యాసిటల్ 14-81 కార్పొరేట్ 30-25 మాడియా 64-00 పెసెడెన్సీ 5-75 రిలైయన్స్ 9-81.

ఇంజనీరింగ్:-బిజానిమెటల్ 11-50 బిర్‌టానియా 10-44; భారత్ బాల్ బేరింగు 13-37; బెల్ పేట్ 85-12; బర్న్ 670.00; హింద్ పైప్ 10-25; హుగ్లీ డాకింగ్ 97-00; ఇండియన్ స్టీల్ వ్యాగన్ 85—75; ఇండియన్ స్టీల్ అండ్ వైర్ 85-25; జెస్సప్ 26-25; మెసిసరిమామ్య ఫ్యాక్టరీస్ 13-37; రేమన్ 5-12; వెల్ మన్ ఇన్ క్యాండిసెంట్ 6-31; బులియన్ వెండి రేటు 280-00

ఇతరములు:-ఆరన్ పురాణ 12 06 మెటల్ బాక్సు రేమన్ 8-84; ఆశోకా 7-06; కాల్సియా 12-19; పోస్ట్ వ్యాలీ 4-90; కలకత్తా కెమికల్ 20-00; కోకోరియా 6-12; కలకత్తా ఎలెక్ట్రిక్ 14-37; రుబి కెమికల్ 10-66; టిటన్ 128—00; అల్యూమినియమ్ కార్పొరేషన్ 16-62; అపోసియేటెడ్ బ్యాటరీ 26-00; బిజానియా బిస్కట్ 42-00; బి ఐ సి 8—81; డంకన్ 140-00. బిటిమ్ పెయింట్స్ 20-12 ఈస్టర్న్ ఇన్వెస్టుమెంట్స్ 121-00, ఎలెక్ట్రిక్ కన్స్ట్రక్షన్ 18-87. ఫ్రెంచి మోటార్ 35-37, ఇంగ్లీష్ ఎలెక్ట్రిక్ 14-50 గిల్లాండర్స్ 14-00, జెనరల్ కైస్ 9-85 హింద్ అల్యూమినియమ్ 18-62 గుడ్ ఇయర్ 38-50 ఇంపీరియల్ టొబాకో 10-31, ఇండియన్ ఆప్టికల్ 28-50, కె కె. సింధేటిక్ 11-75, జయశ్రీ టి ఇండియన్ 18-56, జార్డైన్ 80-00 ఇస్పాత్ హోలెస్ 15-75 మాక్ ఫర్ లేన్ 5-87 మార్టిన్ బర్న్ 27-81. మెటల్ బిస్కిట్ 4-69. మెటల్ బాక్స్ 53-50, నేషనల్ ఇన్సులేటెడ్ కేబుల్ 25-19 ఎస్. కె. డంకన్ 88-00. నేషనల్ రబ్బర్ 12-81, ఫిలిప్స్ కార్బన్ 17-25. ఫిలిప్స్ ఇండియా 30-50, యూనియన్ కార్బైడ్ 41-12 యూనివర్సల్ కేబుల్ 12 62, బలార్‌పూర్ 17-87 బెంగాల్ 28-62 సిమ్సన్ 12-94 శోభలాయి 7,69, టిటాగర్ పేపర్ 17-25, సాస్కోప్రొడక్ట్స్ 10-12 అప్పామిపా 2-50, ఇండియాస్టీమ్ పేపర్. 7-09.

మరికొన్ని:- టెక్సుమంద్ 8-81.

టీ:- బ్రూక్ బాండ్ 12-72 దేవాలా 20-25 గ్రాంట్ 6-15 గోహాపూర్ 15-75 హూలుంగూరి 200-00 హసిమరా 14-81 జయశ్రీ పర 20-31 కాణి దెర్రా 12-50. వార్టువెస్ట్ కలార్ 175-00.

రిసర్వేషనాలాలు:- మ్యాన్ విక్టోరియా 2-69 బిర్లా సెకండ్ 90-00. టెనియట్ 49.00. పార్ట్ గ్రూప్ స్టాక్ సెకండ్) 66-62, క్లైవ్ (7 శాతం) 67-00, కెమికల్ మెసిసరి (6 1/4 శాతం) 100-50 వాల్ ఫ్రాస్ 2-75. టిటాగర్ పేపర్ 3-15

కలకత్తా స్టాక్ ఎక్స్ఛేంజి, ఇతరమార్కెటుకు సెలవు

"దుర్గాపూజ" సందర్భంగా కలకత్తాలోని స్టాక్ మార్కెట్లు అన్నీ ఈనెల 24వ తేదీ లగాయతు 27వ తేదీవరకు తిరిగి నవంబరు 1వ తేది లగాయతు 3వ తేదీవరకు మూసివేయబడతాయి అని తెలకత్తాస్టాక్ ఎక్స్ఛేంజి మాతం అక్టోబర్ 2 95 తేది లగాయతు నవంబరు 3వ తేదివరకు మూసివేయబడుతుంది.

సూనెగింజలు

బొంబాయి

నేడు బొంబాయి సూనెగింజల మార్కెటు నిరుత్సాహంగాఉంది. ఒత్తిడి లేని కారణంగా ధరలు మందకోడిగా సాగాయి. వేరుసెనగలో 10 వేల బ్యాంకింగ్ వ్యాపారం సాగగా ఆముదాలలో వ్యాపారం స్వల్పంగా ఉంది వేరుసెనగ-జనవరి-ప్రారంభం. 218-25-ముగింపు 218-87 వేరుసెనగ తెలకపిండి జనవరి ముగింపు 387-25.

ఆముదాలు-మార్చి - ప్రారంభ 165-75 ముగింపు-165-50.

అవిసెలు-మార్చి ముగింపు 36-25

ప్రత్తి గింజలు-జనవరి-ముగింపు97-50

ప్రత్తి

బొంబాయి

నేడు బొంబాయి ప్రత్తి వాయిదా మార్కెట్‌లో ధరలు మందకోడిగా సాగాయి నిశ్చలంగా ప్రారంభ మవ ధరలు మద్దతు లేకపోవడంతో స్వల్పంగా తగ్గాయి 25 వేల బేళ్ళ వ్యాపారం జరిగింది.

ఐ.సి.సి. మొగలాయీ జరిల్లామార్కెట్ ధరలు:-

జోగిపేటను మున్సిపాలిటీగా గుర్తించాలని అభ్యర్థన

(ఆంధ్రభూమి విలేఖరి)

జోగిపేట, అక్టోబర్ 22

ఈ నెల 15వ తేదీన స్థానిక పురపాలక సంఘ సమావేశము శ్రీ కె లింగారెడ్డి అధ్యక్షతన జరిగింది యిందులో కౌరవ సభ్యులు శ్రీ బస్వమూడయ్య (మాజీ అధ్యక్షులు) ఆ శాఖ యి పన్నుల్లు అత్యధికంగా పుంజడ- వల్ల పేగాక వసూలులో ఎన్నో అవకతవకలు అక్రమములు జరుగుచున్నాయని విచారిశుద్ధ్యం విషయంలో శ్రద్ధ వహించక లేదని అధ్యక్షులన్నారు అగ్రాతరసభ్యులు క్రొత్తగులా చెలరేగినది తర్వాత జోగిపేట పురపాలకసంఘం అశ్రాయిద్వారా 60 వేలు, యింటి పన్నులమంది 21వేలు లైసన్సులు యితర పన్నులు మొత్తంలక్షలు జమ యిరుదువేలవరకు అదాయం పెరుగుటేగాక, జోగిపేట, అందోలు పోసానిపేట మూడానిపల్లి మొదలగు నొక్కటై లు లోకలి గ్రామాలు మమకలిపి వేయుటనే మున్సిపాలిటి విస్తృత మౌతున్నందున జోగిపేట మున్సిపాలిటిని "నిటిమున్సిపాలిటీగా" చేయవలెనని ప్రభుత్వంను అభ్యర్థించుచు ఏకగ్రీవంగా తీర్మానించారు మేజరు పంచాయితీలు క్రిందట్రీ వచ్చో అశ్రాయి రాజబడి నష్టమువుని, దొంగతనాలు మరికొట్టాడానికి రాత్రిలో పెట్టుచున్న లైటు 2 1/2 గంటల కలం పెచ్చిచుచు. పెద్దగా తగ్గరవున్న శాశ్వతస్థలంలు వహించుటకు తీర్మానించుచు ఇట్టెటుసిద్ధపరచుటకై పనికమిటీగా ఈక్రింది వారిని నియమించు తీర్మానించారు. శ్రీ కె లింగారెడ్డి అధ్యక్షులు శ్రీ బస్వమూడయ్య (మాజీ అధ్యక్షులు) శ్రీ మాడిక్యరెడ్డి (సభ్యులు) శ్రీ యం. కాశయ్య (సభ్యులు) సమావేశం ప్రశాంతంగా ముగిసినది.

పారంభం - 7 2-50 ముగింపు. 701-25.

రెడీపరలు నిశ్చలంగా ఉన్నాయి.

నగర మార్కెట్

కొత్తూరి సీతయ్య గుప్త

ఫోన్: 41255

100కిలో గ్రాముల తూకం

సోమవారం 21-10-68

పన్నియ్యంలు	64-00	76-00
డాడు బియ్యం	55-00	54-00
గొల్లెబియ్యం	—	—
అక్కుళ్ళు	56-00	62-00
1వ నెంబరు	55-00	60-00
ఢిల్లీ గోధుమలు	—	—
తెల్ల జొన్నలు	42-00	48-00
చట్టి జొన్నలు	80-00	87-00
పచ్చ	80-00	82-00
సమలు	140-00	162-00
పెద్ద కందులు	65-00	70-00
ఎర్ర కందులు	60-00	68-00
పెసలు కొ	45-00	52-00
మినుములు	57-00	60-00
పెసరగలు	50-00	51-50
ఉలవలు	27-00	30-00
తెల్లం	9-00	118-00
మిర్చి	180-00	260-00
చింతపండు	40-00	75-00
ఉల్లిగడ్డ	28-00	32-00
గోధుమలు	60-00	65-00
మక్కగోధుమలు	55-00	—
కుసుములు	46-00	49-00
నువ్వులు	85-00	105-00
యిలాతి పప్పులు	55-00	78-00
పెద యిలాతి	80-00	115-00
ఆముదాలు	57-00	59-00
పత్తిగింజలు	84-00	86-00
మాపె	18-00	
పెద కందిపప్పు	80-00	92-00

పార్టీనాయకుని ఎన్నిక విస్తృత ప్రాతిపదికపై జరగాలి

శాసనసభ్యులు, పి. సి. సి సంఘాల సభ్యులు కలిసి సంయుక్తంగాఎన్నుకోవాలని శ్రీగోపాలరెడ్డిసూచన

డెహరాడూన్. అక్టోబర్ 22

కామరాజ్ పథకాన్ని విజయవంతంగా అమలు చేయడానికి అవసరమైన వాతావరణాన్ని సృష్టించడం కోసం కాంగ్రెస్ వాదులు ఇతోధికకృషి చేయాలని కేంద్ర సమాచార బ్రాడ్ కాస్టింగ్ శాఖ మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి నిన్న ఇక్కడ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ ఉద్ఘాటించారు.

ప్రజాసేవకు మరింత వినియోగ రావడానికి ఈ దర్య ఉపయోగకారి పడే విధంగా కాంగ్రెస్ సంస్థను పటిష్ఠం చేయాలని కూడా ఆయన ఉద్ఘాటించారు.

బృహత్తర బాధ్యతాస్వీకరణకు తగినశక్తిని బలాన్ని సంపాదించుకోవ్వే విషయంలో గాంధిజీసత్యాగ్రహోద్యమాలు ఏ విధంగా ఉపకరించినవో కామరాజ్ పథకం కూడా అవిధంగా సంస్థ పరుజీవనానికి దోహదకారి కాగలదని శ్రీ గోపాలరెడ్డి అన్నారు.

కొందరు ఆంగ్లేయ పాలకులు పదవీపరిత్యాగం చేయడంవల్ల సంస్థకూ ప్రజలకూ మధ్య అఖాతం తొలగిపోగలదని, సంస్థ ప్రజలకు మరింత చేరువగా కాగలదని ఆయన అన్నారు.

ఆత్మపరిశీలనకు త్యాగానికి ఈ పథకం ఉద్దీపనం కలగచేసే దని ఆయన వక్కాణించారు.

కొన్ని రాష్ట్రాలలో వర్గవిభేదాలను గురించి ఆయన ప్రస్తావించి, లెజిస్లేచర్ పార్టీల నాయకులను ఎన్నుకునే విషయంలో ప్రస్తుతం అనుసరిస్తున్న పద్ధతికి స్వస్తి చెప్పాలని, అందుకు బదులుగా, శాసన సభ్యులు, పి. సి. సి. డి. సి. సి., నగరాల కాంగ్రెస్ కమిటీల సభ్యులు అందరూకలిసి సమావేశమై పార్టీ నాయకుని ఎన్నుకోవాలని శ్రీ గోపాలరెడ్డి సూచించారు.

పార్టీ నాయకత్వానికి పోటీచేసే విషయంలో ముందుగా అడుగులు పెట్టడం పనికాదనీ ఒకమాట పార్టీ నాయకుని ఎన్నిక జరిగినవిదవ, ఇక తగాదాలకు, వివాదాలకు తావు ఉండరాదని ఆయన అన్నారు.

పై విధంగా పార్టీ నాయకుడుగా ఎన్నుకోబడిన వ్యక్తి పి. సి. సి. అధ్యక్షుడుగా కూడా ఉండాలని, అవసరమైతే మామూలు నిత్యనైమిత్తిక కార్యకలాపాల నిర్వహణకై ఒక వర్కింగ్ ప్రెసిడెంటును నియమించుకోవచ్చునని శ్రీ గోపాలరెడ్డి అన్నారు.

బొంబాయినుండి వికలాంగ బాలల బృందం ఆగమనం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబర్ 22

సుమారు 20 మంది వికలాంగులైన బాలలు, బొంబాయి నుంచి యిక్కడికి వచ్చి విశ్రాంతి తీసుకుంటున్నారు.

ఈ బాలలు వారం రోజుల పాటు నగరంలో విశ్రాంతి తీసుకు టారు. బొంబాయి వికలాంగుల సంఘం యీ పర్యటన ఏర్పాటు చేసింది, భారత స్కౌట్స్ గరల్ గైడ్స్, స్థానికశాఖ అనేక యితర సంస్థలు వీరికి ఆతిథ్యం యిస్తున్నాయి. స్టేనీబాలికల బహుళార్థ సాధక ఉన్నత పాఠశాల హాస్టలులో వీరు నివసిస్తున్నారు, స్కూలు పిల్లి పాలు డాక్టర్ రత్నాసుదర్శనమ్ యీ బాలల సంక్షేమాన్ని చూస్తున్నారు.

సొసైటి అధ్యక్షులు శ్రీమతి ఫాతిమా ఇస్మాయిల్; కార్యదర్శి కుమారి తెహ్మీనాబర్మా సహాయ కార్యదర్శి కుమారి ఫజిల్, ముగ్గురు రేంజర్లు ఇద్దరు గైడర్లు యీ బృందంతోపాటు వస్తున్నారు.

నిర్మల్ పరిశ్రమలు కుటీర పరిశ్రమలు ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్, కిద్వాయికు టీరం, ఉస్మానియా యూనివర్సిటీ, మీర్ ఆలం చెరువు జూలాజికల్ గార్డెన్, సాలార్ జంగ్ మ్యూజియం, మొదలైన ప్రదేశాలను వారు దర్శిస్తారు హైదరాబాద్ రోటరీక్లబ్ యీ బాలలకు రవాణా సౌకర్యాలను కలుగజేస్తోంది.

ఈ బృందంవారు నేడు ఆ రామ్ ఘర్ ను దర్శించారు. శాసన సభ్యులు, అధ్యక్షురాలు శ్రీమతి రోజా మిస్త్రీ, శ్రీమతి ముసీర్ జహీర్ శ్రీమతి హామీద్ మంజూర్ అహమ్మద్, శ్రీ బాలాయణదాస్, డాక్టర్ యల్. దికీ కటారి బృందానికి స్వాగతం చెప్పారు.

ఆరామ్ఘర్ లోని వారుత యారు చేసిన చిన్న చిన్న బహుమతులను వారి బహూకరించారు.

ఈ బృందం వారి గౌరవార్థం, శుక్రవారంనాడు శ్రీమతి రాజకుమారి శ్రీ నగేశ్, విందు ఏర్పాటుచేశారు

కాంగ్రెస్ అధ్యక్షుని ఎన్నికకు కామరాజ్ పేరు ప్రతిపాదన

కలకత్తా అక్టోబర్ 22 (పి.టి ఐ)

భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికకు అఖిల భారత కాంగ్రెస్ కమిటీలోని పశ్చిమ బెంగాల్ ప్రతినిధులు కామరాజ్ పేరును సంయుక్తంగాన్న ప్రతిపాదించారు.

ఈ ఎన్నిక వచ్చే డిసెంబరు 9 వ తేదీన జరగనున్నది.

కృపలానికి స్వస్థత

విశ్రాంతికై త్వరలోనే లండన్లో పయనం

న్యూఢిల్లీ, అక్టోబర్ 22 (పి. టి ఐ)

ఆచార్య కృపలానిని విల్లింగ్టన్ ఆసుపత్రి నుండి నిన్న సాయంత్రం డిశ్చార్జి చేసారు. గుండెనొప్పివచ్చి ఆసుపత్రిలో ఆయన చికిత్సపొందిన విషయం ఎరకలకు విదితమే.

పూర్తిగా విశ్రాంతి తీసుకోవాలని డాక్టరు ఆయనకు సలహా ఇచ్చారు త్వరలోనే ఆయన లండన్లో వెళ్ళవచ్చని భావిస్తున్నారు.

నాసర్‌కు సుకర్నో సందేశం

కైరో, అక్టోబర్ 22 (పి టి ఐ)

బెల్గ్రేడ్ వద్దతి అలీనరాజ్యాల మహాసభ జరపాలన్న ప్రతిపాదనను సమర్థిస్తూ అదేసమయంలో బాండుంగ్ మహాసభ పదవ వార్షికోత్సవంలో కలిసి వచ్చే విధంగా రెండవ బాండుంగ్ మహాసభ ఏర్పాటుకు అంగీకరించాలని కోరుతూ ప్రెసిడెంట్ నాసర్‌కు ఇండోనీషియా అధ్యక్షుడు సుకర్నో ఒక సందేశం పంపారు.

ఆఫ్రికాకు కామన్వెల్తు దేశాల ఆర్థిక సహాయం

లండన్, అక్టోబర్ 22 (రాయిటర్)

ఆఫ్రికాకు కామన్వెల్త్ ప్రత్యేక సహాయపథకం క్రింద. 1961-62 వ సంవత్సరంలో కామన్వెల్తుదేశాలు పెట్టుబడి రుణాలు గాంటులు కిటుబడిరూపంలో మొత్తం 670 లక్షల స్టెర్లింగ్ సహాయం అందచేసినట్టు కడు ఇక్కడ ప్రకటించిన కామన్వెల్తు ఆర్థిక వ్యవహారాల సంఘం నివేదిక పేర్కొంటున్నది.

ఆఫ్రికాకు సంవత్సరం మొత్తంకంటె ఇది 150 లక్షల స్టర్లింగ్స్ ఎక్కువ.

నాగార్జున సాగర్ కాల్వల ద్వారా 1966 నాటికి 3 లక్షల ఎకరాల మేరకు నీటి సరఫరా

రాష్ట్రఇరిగేషన్ మంత్రి శ్రీ ఎ.సి.సుబ్బారెడ్డి ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 22

1966 సంవత్సరం నాటికి నాగార్జున సాగర్ ప్రాజెక్టు కాలవల క్రింద మూడు లక్షల ఎకరాలభూమికి నీరు లభించగలదని రాష్ట్ర ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖలమంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి నేడిక్కడ ప్రకటించారు.

నీటి నిలువలు ఏర్పాటుజరిగినవెంటనే నీటి తిరువ కింద పారుదలకి తగినట్టు ఆయకట్టు భూములను అభివృద్ధి చేసుకొనేందుకు వీలుగా లభించచేయడం జరుగుతుందని ఆయన అన్నారు.

అవసరమైనంతగా నిధులు కేటాయింపు జరగకపోవడంవల్ల ఈ బృహత్తర ప్రాజక్టు నిర్మాణాన్ని ముగించడంలో ఆలస్యం జరగవలసి వచ్చిందని విలేకరుల గోష్ఠిలో శ్రీమతి సుబ్బారెడ్డి అన్నారు ఈ ప్రాజక్టు తొలిదశ ఖర్చు తొలి అచ్చట 90 కోట్ల నుండి 136 కోట్ల రూపాయలకు పెరిగిందనీ, సిమెంటు; ఉక్కు ధరలు, కార్మికుల వేతనాలు పెరగడమే దానికి కారణమనీ మంత్రి వివరించారు నిర్మాణాన్ని త్వరితగతిలో పూర్తిచేయడానికి అవసరమైన నిర్వహణాయంత్రాంగాన్ని ఏర్పాటుచేసిన విమ్మట అవసరమైనంతగా నిధులు అభ్యంతరాక పోవడంవల్ల ఖర్చులు పెరిగి జాతికి నష్టం వాటిల్లుతున్నదని ఆయన అన్నారు.

కె.సి. కెనాల్, తుంగభద్ర ప్రాజెక్టు ఆయకట్టు రైతుల మహాసభ

వచ్చే డిసెంబర్ నెలలో కె సి కెనాల్ తుంగభద్ర ప్రాజెక్టు ఆయకట్టు రైతుల మహాసభ ఏర్పాటు జరుగనున్నదనీ, వారి నెదుర్కొంటున్న సమస్యల పరిష్కారాలను యోచించడం జరుగుతుందనీ ఆయన అన్నారు వరి పండించే కేలభూములకు ఇరిగేషన్ వల్ల నష్టమేమో అవే అపోహ కారణంగా మార్పుకు వారు నెమరవేసుకున్నారని ఆయన అన్నారు. వ్యక్తిగతంగా కొందరు రైతులు ప్రభుత్వవ్యవసాయ క్షేత్రాల్లో జరిపిన ప్రయోగాలలో మెరికరం వరి విత్తనాలను ఉపయోగించే పక్షంలో ఇరిగేషన్ సౌకర్యానికి పూర్తిగా విని యోగానికి వీలుంటుందని, ఎకరానికి 2500 రూపాయలకు తగ్గని ఫలసాయం లభించగలదని రుజువైనట్టు మంత్రి వివరించారు, ఈ మహాసభకు ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి శాఖలమంత్రి కె వెంకట్రామయ్య మంత్రి ఇంజనీర్లు, భూపాల నిపుణులు, రెవెన్యూఅధికారులు పాల్గొనడం కూడా జరుగుతుంది.

కె సి. కాలువ రైతుల మహాసభలో పాల్గొనే నిమిత్తం ఈ మాసాంతంలో వారు కర్నూలుకు వెళ్ళనున్నారని ఈ సంవత్సరం రెండవ పంటకు నీటి సరఫరా, కాలువపై బ్రిడ్జీల నిర్మాణం మొదలుగాగల సమస్యలను ఈ సహసభ చర్చించ గలదని భావించడం జరుగుతున్నదని ఆయన అన్నారు.

రెండవ పంటకు సరఫరా చేయడానికి కాలువలో నీరు లభ్యం కాదని తోగడ ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వు పేర్కొంటున్నది.

అయితే మొదటిపంట పూర్తిగా దెబ్బతిన్నవిషయం దృష్ట్యా రెండవపంటకు నీడుదల చేయడం సంభవమని మంత్రి అన్నారు.

మధ్య పెన్నా ప్రాజెక్టుక్రింద 85 వేల ఎకరాల భూమికి నీటిసరఫరా

మధ్య పెన్నా ప్రాజెక్టుక్రింద ఈ సంవత్సరం ఐదువేల ఎకరాలకు నీటి సౌకర్యం లభించవచ్చని, వచ్చేయేడు 85 వేల ఎకరాలభూమికి నీరులభ్యం కాగలదని ఆయన అన్నారు.

పాక్ సేనల కేంద్రీకరణ

(మిగతా 6 వ పేజీలో)

పొగుతున్నట్టు తెలుస్తున్నది. చాక్ నోట్ గ్రామ సమీపంలో కొన్ని వందల మంది సైనికులను పాకిస్తాన్ కేంద్రీకరించి ఉంటుందని అంచనా వేసారు.

ఈ పాంతంలో ఇండియా తన సేవలను కేంద్రీకరించక తేలేదని అభిజ్ఞ వర్గాల వారు అన్నారు.

ఇండియాకు వ్యతిరేకంగా అభూతకల్పనలుచేసి కొన్ని వార్తలు ప్రచారం చేయడం విద్వేష ప్రచారాన్ని కొనసాగించిన అనంతరం యుద్ధ విరమణ రేఖ దాటి పూంచ్ పాకిస్తాన్ తన సేనలను కేంద్రీకరిస్తున్నది

భారత వ్యతిరేక ప్రచారాన్ని తీవ్రతరం చేయడానికి కొందరాలంగా పాకిస్తాన్ అన్వేషిస్తూ ఒక దాని తర్వాత మరొక కట్టుకథను అల్లి పాకిస్తాన్ ప్రచారం చేస్తున్నది ఈ కట్టుకథల ద్వారా పాకిస్తాన్ తన చర్యలను కొంతవరకు సమర్థించుకోవాలని చూస్తున్నది.

భారత-పాకిస్తాన్ సమస్యలను శాంతియుత పద్ధతులద్వారా పరిష్కరించుకోవాలనే తమ అభిమతమని ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీని సమీపించడానికి ఒక పక్క పాక్ విదేశాంగ మంత్రి యత్నిస్తూ ఉండగా మరొవైపు కట్టుకథలు అల్లి ప్రభుత్వ అధీనంలోని ప్రతికలలో పాక్ ప్రభుత్వం ప్రచురించినది.

పాకిస్తాన్‌ను ఇండియా కలవరిచనున్నట్టుగా భారత దేశాన్ని పెనుభూతంగా చిత్రించి చూపడానికి ఈ ప్రచారాలు ఆశయమని పరిశీలకులు భావిస్తున్నారు.

అమెరికా యుద్ధతంత్ర కార్యాలయధ్యక్షుడు జనరల్ మాక్స్‌వెల్ టేలర్ రక్షణమంత్రి రాబర్ట్ మక్నమారా విదేశాంగ శాఖ సహాయమంత్రి జాన్ లు పాకిస్తాన్ సందర్శించనున్నందువల్ల తమ వాదన సరైనదేనని నిమ్మించడానికి వారు ఈ విధమైన ప్రచారం చేస్తున్నట్టు పరిశీలకులు అన్నారు. ఈ విధమైన ప్రచారం చేయడం పాకిస్తాన్‌కు కొత్త కాదనీ, కాశ్మీర్ సమస్యపై చర్చ జరపడానికి భద్రతామండలి సమావేశమైనప్పుడల్లా ఈ విధమైన ప్రచారము చేసినదని పరిశీలకులు పేర్కొన్నారు ఇటీవలి పోరా, హోరినన్ వంటి సమస్యలు పాకిస్తాన్ సందర్శించనున్న సమయాలలో కూడా పాకిస్తాన్ ఈ విధమైన కట్టుకథలనే ప్రచారం చేసేవది

తనిఖీ ఉత్తర్వుపై చర్చకు నవంబర్ 4న కార్పొరేషన్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 22

కార్పొరేషన్ కార్యాలయాలనూ, వస్తువులను, వాహన తనిఖీచేసి, ప్రభుత్వానికి నివేదించమని, మున్సిపల్ శాఖా డైరెక్టర్‌ను, ఆజ్ఞాపిస్తూ యిటీవల ప్రభుత్వం జారీచేసిన ఆర్డరుపై చర్చించటానికి, హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేకసమావేశం, నవంబరు 4వ తేదీన జరుగుతుంది.

17 మంది, కార్పొరేషన్ ప్రతిపక్ష సభ్యులు, యీ సమావేశం జరగాలని కోరారు ఈ విషయంపై చర్చజరపటానికి అత్యవసర సమావేశం జరగాలని కొందరు స్థాయీసంఘసభ్యులు కూడా కోరారు.

తనిఖీ ఆర్డరును నిలుపుచెయ్యాలంటూ స్థాయీ సంఘం కోరిన కోరికను ప్రభుత్వం యిదివరకే త్రోసిపుచ్చింది. ప్రభుత్వ దర్యప్తైన న్యాయ మూర్తుల అభిప్రాయాన్ని తీసుకుంటానని మున్సిపల్ పరిపాలనా మంత్రి, కమీషనర్‌కు, మేయర్‌కు హామీ నిచ్చారు.

తెలంగాణా ప్రాంతంలో నేడు కూడా భారీ వర్షాలుపడే సూచన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబర్ 22

ఆంధ్ర వగరాలలో పలా రాష్ట్రంలోని పెక్కు ప్రాంతాలలో నిన్న సాయంత్రం నుండి వర్షం కురుస్తున్నది. మధ్య మధ్య పెనుతుపాను వంటి గాలి వీస్తున్నది,

ఆంధ్రవగరాలలో నేటి సాయంత్రం వరకూ 11.5 మిల్లీమీటర్ల వర్షం పడింది వచ్చే 24 గంటలలోనూ పెనుగాలితో కూడిన వర్షాలు పడవచ్చు.

బెంగుళూరుకు మమూరు వందమైళ్ళ దూరంలోని టిక్క దుర్గ్ వద్ద వాయుపీడనం ఏర్పడివదనీ, వాయవ్య దిశలో వయనిస్తున్నదని స్థానిక వాతావరణ పరిశోధన కార్యాలయంవారు నేడు ప్రకటించారు. దీనివల్ల రాష్ట్రంలోని కోస్తాప్రాంతాలలో భారీ వర్షాలు పడవచ్చని ఈ కార్యాలయం పేర్కొన్నది రాయలసీమ తెలంగాణా ప్రాంతాలలో కూడా పలుచోట్ల వర్షాలు జాగ్రత్త పడవచ్చని కార్యాలయం వారు తమ ప్రకటనలో పేర్కొన్నారు

నేటి ఉదయం గం 8.30ల వరకూ విశాఖపట్టణంలో 18 సెంటిమీటర్లు, 20గోలులో 12 సెంటిమీటర్లు; గన్నవరం కాకినాడ, విజయవాడ, కళింగపట్నాలలో 8 సెంటిమీటర్లు, మచిలీపట్నంలో 7 సెంటిమీటర్లు; కడప, కర్నూలు పట్టణాలలో 5 సెంటిమీటర్లు. నెల్లూరులో 4 సెంటిమీటర్ల వర్షం పడింది.

అనిశ్చితమైన వాతావరణంవల్ల శంగరంలోని వ్యాపారసంస్థలూ, కార్యాలయాలలో పనికి కొద్దిగా శంగంపాటిల్లి నప్పటికీ మొత్తంమీద పరిస్థితిలో పెద్ద మార్పు లేదు.

తూర్పు కోస్తామండి వచ్చే రైళ్ళతో సహా అన్నప్రాంతాల రైళ్ళ సికింద్రాబాద్ స్టేషన్‌కు విరితళాలాన్నే వచ్చాయి. సమావ వర్షమ కూడా మామూలుగానే కొనసాగినది.

(1 వ పేజీ తరువాయి)

నందాకమిటీ నివేదిక

అధికారపక్షంగా ఉన్నందువల్ల ప్రభుత్వం పాల్పడిన పలితాలదృష్ట్యా పార్టీ [illegible] పనులు అంచనా వేసుకొని [illegible] దనిదాన్ని [illegible] ఇంకా [illegible] పాలని నిశ్చ [illegible] ము శాస్త్ర [illegible] రూపణలు [illegible] చోటుకల్ [illegible] లభించిన [illegible] మాత్రంగా అయినా [illegible] యం జాంగం లేదని [illegible] అభిప్రాయ పడుతున్నట్టు తెలుస్తున్నది. మద్యపాత్యం వరసగా దూషణలు కాంగ్రెసేతర పక్షాలు హీన పరచాయి. ప్రణాళిక బద్ధమైనఆర్థిక విధానాలను ప్రజలకువివరించి చెప్పకపోవడం కార్యకర్తలు లోపించడం కూడా కాంగ్రెస్ పరాజయాలకు కారణమనీ ఈ నివేదిక మంగా సమీక్షించడ జరగలేదని కూడా నివేదిక పేర్కొంటున్నది.

బంగారం కంటోలు నిబంధనలు నిర్వంధ పొదుపు పథకం వంటి ప్రభుత్వ విధానాల ప్రభావాన్ని కూడా ఈ కమిటి సమీక్షించినట్టు తెలుస్తున్నది

పార్టీని పటిష్టం చేయడానికి చర్యల సూచన

కాంగ్రెసును పటిష్టం చేయడానికి పెక్కు చర్యలను కమిటీ సూచించినది మళిక్షుతులైన పార్టీ కార్యకర్తలపేర్పాటు పార్టీలో క్రమశిక్షణను అమలుజరపడం మొదలుగాగల చర్యలను కమిటీ సూచించినది. క్రమశిక్షణ లోపించడం వల్ల చురుకుగానపనిచేసే పార్టీకార్యకర్తల ఉత్సాహం అడుగంటుతుందనీ, పార్టీ బలం సడలుతుందనీ కమిటీ అభిప్రాయ పడుతున్నది

పార్టీ అభ్యర్థుల నిర్ణయించేవద్దతి మార్చుచేయాలనికూడా కమిటీ సూచించింది. దానికి కూడా ఎన్నికలలో వారి విజయాలు ఆధారపడి ఉంటాయని కమిటీ అభిప్రాయం.

తప్పిపోయిన జాలరులు కరాచీ చేరిక

కరాచీ, అక్టోబర్ 22 (పి టి ఐ)

పడవలో చేపలు పట్టడానికి వెళ్ళి సముద్ర జాతావరణంబాగా లేకపోట్టు కొని పోయిన ఏడుగురు భారతీయ మత్స్యకారులు కరాచీలో క్షేమంగా ఉన్నారు. అమెరికా విద్యాసంస్థ వౌకయు, ఎస్. ఎస్.నావ కరాచీకి నైరుతి ప్రాంతంలో ఉండగా వారికి రక్షణనిచ్చినది.

ఈ పదిహేను రోజులు వీరు వర్షి చేపలు తింటూ ఉన్నారు. తమ సహచరుల మరో ఐదుగురి గతేమైనది వారికి తెలియదు

బ్రిటిష్ గయానా రాజ్యాంగచర్చలు పునః ప్రారంభం

లండన్, అక్టోబర్ 22

దక్షిణఅమెరికాలో బ్రిటన్ ఏకైకవలస దేశమైన బ్రిటిష్ గయానా స్వాతంత్ర్య చర్చలు గత నవంబర్‌లో వాయిదా పడ్డ తర్వాత నేడిక్కడ తిరిగి ప్రారంభమైనాయి.

ఐక్యరాజ్యసమితి దినోత్సవ సందర్భంగా రాష్ట్రపతి సందేశం

న్యూఢిల్లీ, అక్టోబర్ 22 (పి.టి ఐ)

రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ ఐక్యరాజ్య సమితి దినోత్సవానికి తొలి రోజున రేపు (23వ తేదీ) రాత్రి 8:30 గంటలకు జాతికి సందేశాన్నిస్తారు. ఈ సందేశాన్ని ఆకాశవాణి కేంద్రాలన్నీ ప్రసారం చేస్తాయి. రాష్ట్రపతి సందేశం హిందీ తర్జుమా కూడా ఆ సమయానికే ప్రసారం అవుతుంది.

సహజీవన సూత్రంపై కార్యాచరణకు సమితి నాయకత్వం

జనరల్ అసెంబ్లీలో యుగస్లావే అధ్యక్షుడు టిటో సూచన

ఐక్యరాజ్యసమితి అక్టోబర్ 22 (పి.టి ఐ.)

వివిధ రాజ్యాల మధ్య శాంతియుత సహజీవన విధానాన్ని ఐక్యరాజ్యసమితి విస్తృతంచేసి సూత్రీకరించాలని యుగోస్లావియా అధ్యక్షుడు టిటో నేడు సూచించారు.

ఈ నిర్వచన, సూత్రీకరణ కార్యక్రమం అగ్రస్థాయిలో జరగాలని జనరల్ అసెంబ్లీ సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన అన్నారు.

ఈ విధానాలను వాస్తవిక రూపం దరింప చేయడానికి ఐక్యరాజ్యసమితి పూనుకోవాలని ఆయన సూచించారు, సహజీవన విధానాన్ని అమలు పరచేట్టు చేసే బాధ్యతమనుకూడా సమితే చేపట్టాలని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమాన్ని ఐక్యరాజ్యసమితే చేపట్టడం వల్ల మానవజాతి అభీష్టమైన శాంతి సంస్థాపన తమ చేతులలోనే ఉన్నదని ఏ రాజ్యంలాగే ఏ కొన్ని రాజ్యాలు కాని అనలేవని ఆయన అన్నారు. దీనివల్ల యుద్ధప్రమాదం తొలగిపోవడమేగాక ఆర్థిక వనరుల భారీ పెతవం పోవడానికి కూడా ఇది దోహదకారి కాగలదని ఆయన అన్నారు.

ప్రపంచం రెండు వర్గాలుగా విభజితమైనవనే భావాన్ని అంగీకరించిన శక్తుల ఆశయమే అలీన విధానమని ఆయన అన్నారు. 1961 లో బెల్ గ్రేడ్‌లో జరిగిన అలీన రాజ్యాల మహాసభ ఈ విధానాన్ని ప్రకటించిన విషయం పాఠకులకు విదితమే ప్రపంచం రెండుగా చీలిపోయిందనే అభిప్రాయం స్థానే అంతర్జాతీయ సంబంధాలలో సమతుల్యమైన మానవ దృక్పథం నెలకొన్నదని టిటో అన్నారు.

మడుగులో గుర్తు తెలియని శవం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 22

గుర్తు తెలియని 60 పండ్ల వృద్ధుని శవ మొకటి ఆసఫ్‌నగర్ ప్రాంతంలోని ఒక మడుగులో తేలుతూ నేటి ఉదయం కనిపించినది.

ఆసిఫ్‌నగర్ పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ బి.వి.ఎన్ కుమార్ మడుగునుండి శవాన్ని తీయించి వంతాయతి ఆసుపత్రికి శవ పరీక్షకు పంపారు.

రాష్ట్రంలోని వెయ్యి గ్రామాలలో గృహనిర్మాణ పథకం అమలు

4వ ప్రణాళికలో 20 కోట్లు కేటాయించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 22

బాలుగవ పంచవర్ష ప్రణాళికాలంలో ఆంధ్రప్రదేశ్‌లోని మమూరు వెయ్యి గ్రామాలు "గృహనిర్మాణపథకం"లో చేర్చబడగలవని తెలుస్తున్నది.

ఈపథకంలో 96 వేల ఇండ్ల నిర్మాణానికి బాలుగవ పంచవర్ష ప్రణాళికాలంలో 20 కోట్లరూపాయలను కేటాయించవలసిందిగా ప్రభుత్వాన్నికోరారు.

ఈ పథకం ప్రచారం అంచనాలలో మూడింట రెండువంతులమేరకు ఒక్కొక్కరికి రుణాలు ఇస్తారు. అయితే ఏ ఒక వ్యక్తికి ఇచ్చేరుణం 2వేలరూపాయలకు మించదు 5శాతం వడ్డీగల ఈరుణాన్ని 20 సంవత్సరాల వాయిదాలలోవసూలు చేస్తారు.

ఈపథకం అమలు జరిపినప్పటి నుండి ఇంతవరకు 4766 రుణాలు ఇచ్చారు.

1963వ సంవత్సరంలో ఇప్పటి వరకు 862 రుణాలు మంజూరు చేశారు. ఈ సంవత్సరంలో నిర్మాణం పూర్తిఅయిన 429 ఇండ్లతో కలుపుకుని ఇంత వరకు నిర్మాణం పూర్తిఅయిన గృహాల సంఖ్య 1961.

కారు అమ్మకమునకు

ఆ యజమానే స్వయంగా నడిపిన ఎంబాసడరుకారు అమ్మకానికిగలదు. అక్టోబర్ 1960లో రిజిస్టరు చేయబడింది మంచి కండిషనులో నున్నది. 19 500 మైళ్ళు నడిచింది ధర రు 14 500/- వలయువారు మిస్. మహమూద్, "మహమూద్ హౌస్" యూసుఫ్‌గూడా, హైదరాబాద్-16, టెలిఫోన్ 33791.

(అ.క -1085)

మార్వాడీ మౌల్డింగ్ ఫ్యాక్టరీ

కాపర్ పాట్.
తంతి. UTENSIL
హైదరాబాద్-2
ఫోన్: 41556

పరిశ్రమల కోసం నాణ్యమైన ఇత్తడి. రాగి, లెడ్ షీట్లు. ఆర్.సి.సి. జాయింటుకోసం అన్ని సైజులలోను రాగి షీటు, అన్ని సైజులలోను అల్యూమినియం ఫ్లోరింగ్ స్ట్రిప్పులు తయారు చేయువారు.

వలయువారు మాతో సంప్రదించండి.

వరంగల్ నగర వాస్తవ్యులకు

బుష్ రేడియో

ఇప్పుడువాయిదాలపద్ధతి పైలభిస్తుంది



వలయువారు మాపనకు విచ్చేయండి

కాస్మిక్ రేడియో హౌస్

మెయిన్ రోడ్, హనుమకొండ

కొత్తగూడెం థర్మల్ కేంద్రాన్ని చేపట్టడంలో జాప్యంజరిగే సూచన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబర్ 22

ప్రపంచ బ్యాంకు సహాయంతో నిర్మించాలనుకున్న కొత్తగూడెం విద్యుచ్ఛక్తి పథకం, మూడవ ప్రణాళికాకాలంలో పూర్తిగా విరమించుకోక పోయినప్పటికీ ప్రణాళికలో విద్యుచ్ఛక్తి కేటాయింపు తగ్గించటంవల్ల కొంతవరకు ఆలస్యం కావచ్చు.

ఆంధ్రప్రదేశ్ లో విద్యుచ్ఛక్తికి 14 కోట్ల రూపాయలు ఎక్కువ ప్రణాళికలో కేటాయించడానికి కొత్తకాలం కిరట కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది

ఇటీవల అదిన సమావేశాన్ని బట్టి కేంద్ర తన అంగీకారాన్ని ఉపసంహరించుకుంది దీనివల్ల ప్రస్తుతం నిర్మాణానికి సిద్ధంగావున్న భారీ విద్యుచ్ఛక్తి పథకం ఒకదాని పని ప్రారంభ అవుతేయనంపిన అవకాశం ఏర్పడింది. అని, విద్యుచ్ఛక్తి నీటి పారుదల శాఖల మంత్రి శ్రీ ఏ మల్లారెడ్డి నేడు జరిగిన పత్రికా సమావేశంలో తెలియ జేశారు.

ఏ ప్రాజెక్టు పనిని ఆపుచేయాలి పని ప్రభుత్వం ఆలోచించాలి, కొత్తగూడెం పథకాలు పని ప్రాథమిక దశలోవుంది బట్టి దానిని నెమ్మదిగా కొనసాగించవలయిన యితర ప్రాజెక్టులను మూడవ ప్రణాళికాకాలంలో పూర్తి చేయవచ్చు మూడవ ప్రణాళికాకాలంలో ప్రారంభించిన పనులను మధ్యమైనంతవరకు యీ ప్రణాళికాకాలంలోనే పూర్తిచేయాలని, అన్నారు ప్రభుత్వం వాదిస్తోందని మంత్రి నగు డంపడ మూడు 66 మెగావాట్ల జనరేటర్ల నెలకొల్పుటానికి డాక్టర్ జయంత్ ధర్మరాజు దేవిన ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వం ఆమోదించినట్టయితే మూడవ ప్రణాళిక లక్ష్యమైన 500 మెగావాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి తేలికగా సాధ్యపడవని మంత్రి అభిప్రాయాన్ని వెలిబుచ్చారు ఈ ప్రతిపాదనల పాలెం పేరిట వంపబడిన కేంద్రం అభిప్రాయపడినదని మా దాదాలకోరకు ఎదురు చూస్తున్నామని మంత్రి అభిప్రాయపడ్డారు

ఈ ప్రాజెక్టుకు 18 కోట్ల రూపాయలు ఖర్చు పుతాయని అంచనా. 7 కోట్ల రూపాయల విదేశీమారకం అవసరమవుతుంది ఈ ప్రాజెక్టుకయ్యేఖర్చును జపాను సహాయంతో శ్రీ ధర్మతేజ భరిస్తారు, జనరేటర్లు ప్రారంభించిన ఒక సంవత్సరానికి ఈ ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వానికి అప్పజెప్పుతారు అన్నట్టుమంచి రాష్ట్ర ప్రభుత్వం వాయిదాల పద్ధతిని కంపెనికి చెల్లించటం ప్రారంభిస్తుంది.

దక్షిణ రాష్ట్రాలను ఉమ్మడి గ్రిడ్‌తో కలపడానికి కేంద్రంచేసిన ప్రతిపాదనను పరిశీలించడానికి, బెంగుళూరులో జరిగే దక్షిణరాష్ట్రాల సమావేశంలో హాజరవటానికి మంత్రి ఈనెల 25న బెంగుళూరుకు బయలుదేరి వెడతారు.

దక్షిణ రాష్ట్రాల ఉమ్మడి గ్రిడ్ పర్యవసిస్తే 800 మెగావాట్ల విద్యుచ్ఛక్తి వెటకిలా అదా అవుతుందనే కేంద్ర విద్యుచ్ఛక్తి శాఖవారి అభిప్రాయంపై వ్యాఖ్యానించమని కోరగా ఆపక్షపు యంలో ఆదుకోవటానికి ప్రతి రెండు జనరేటర్లకి ఒక జనరేటరు చొప్పున సిద్ధంగా వుంచవలసిన వనరం, యీ ఉమ్మడి గ్రిడ్ వల్ల తప్పుతుందని మంత్రి అన్నారు రాష్ట్రంలో అన్ని జనరేటర్లు పూర్తిగా యిప్పటికే పనిచేస్తున్నాయి కనుక దానివల్ల రాష్ట్రానికి అంత లాభం ఉండదు అత్యధికంగా వాడకం జరగని సమయాల్లో 10 మెగావాట్ల విద్యుచ్ఛక్తిని పరఫరా చేస్